## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136

RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:05 | సంచిక:21 | మంగళవారం సెప్టెంబర్ 01, | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00

# భగీరథ ప్రయత్నంతో కరవు సీమకు కృష్ణమ్మ

30 ఏళ్ల కల సాకారం

## వెలగొండ ప్రాజెక్టు తొలిదశ ప్రారంభించిన సీఎం



- 30 ఏళ్ల కల సాకారం..వెలిగొండ ప్రాజెక్టు తొలిదశ ప్రారంభించిన సీఎం
- నల్లమల కొండల్ని చీల్చుకుని నల్లమల సాగర్‌కు కృష్ణమ్మ పరుగు
- తొలిదశతో 1.19 లక్షల ఎకరాలకు సాగునీరు..4 లక్షల మందికి తాగునీరు
- జలహారతి అనంతరం కృష్ణా జలాలకు సీఎం సాష్టాంగ నమస్కారం
- 2028లో రెండోదశ పూర్తి...మార్కాపురంలోనూ కృష్ణా పుష్కరాలు



- మార్కాపురం దోర్నాల వద్ద బహిరంగ సభలో సీఎం చంద్రబాబు ప్రసంగం




**మార్కాపురం, ఆగస్టు 31**

మూడు దశాబ్దాలుగా ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల ప్రజలు ఎదురుచూస్తున్న వెలిగొండ ప్రాజెక్టు కల సాకారమైంది. పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జాతికి అంకితం చేశారు. దోర్నాల మండలం గంటవానిపల్లె వద్ద నల్లమల కొండల్లోని జంట సొరంగాల నుంచి వెలువడిన కృష్ణా జలాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, జల హారతి ఇచ్చి స్వాగతించారు. అనంతరం ప్రాజెక్టు తొలిదశ ప్రారంభోత్సవానికి సూచికగా ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. కరవునేలను తాకిన కృష్ణా జలాలకు ముఖ్యమంత్రి సాష్టాంగ నమస్కారం చేశారు. శ్రీశైలం జలాశయంలోని కొల్లం వాగు నుంచి గ్రావిటీ ద్వారా తరలించిన కృష్ణా జలాలు వెలిగొండ జంట సొరంగాల మీదుగా గంటవానిపల్లె అక్విడెక్టుకు చేరుకుని నల్లమల సాగర్ వైపు పరుగులు తీశాయి. నల్లమల కొండలను చీల్చుకుని కాలువల్లో ప్రవహించిన కృష్ణమ్మకు స్థానిక మహిళలు, ప్రజలు పుష్పాలతో ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం పవిత్ర జలాలను సీఎం చంద్రబాబు మంత్రులు, అధికారులు, ప్రజా ప్రతినిధులపై స్వయంగా చల్లారు. అక్విడెక్టు వద్ద రైతులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి స్విచ్ నొక్కి జలాలను దిగువకు వదిలారు.

**30 ఏళ్ల క్రితం భూమిపూజ..**

**నేడు ప్రారంభం**

వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభోత్సవం తన జీవితంలో భావోద్వేగ సందర్భమని చంద్రబాబు పేర్కొన్నారు. 1996 మార్చి 5న ముఖ్యమంత్రిగా తానే ఈ ప్రాజెక్టుకు భూమిపూజ చేశానని, సరిగ్గా 30 ఏళ్ల తర్వాత 2026 ఆగస్టు 31న ప్రాజెక్టు మొదటి దశను ప్రారంభిస్తున్నానని చెప్పారు. సీఎం మాట్లాడుతూ.. "ఆ రోజు చేసిన సంకల్పం.. ఈ రోజు నల్లమల సాగర్‌లో జలసిరిగా మారింది. ఇది భగీరథ ప్రయత్నం. కొండలు అడ్డు వచ్చినా తొలిచి ముందుకు వెళ్లాం. కరువు నేలకు కృష్ణమ్మను తీసుకొచ్చాం. శ్రీశైలం మల్లన్న సన్నిధి నుంచి బయలుదేరిన కృష్ణమ్మ.. మార్కాపురం చెన్న కేశవుడు కొలువైన నేలకు జలహారతి ఇస్తోంది. ప్రజలు ఇచ్చిన తీర్పుతోనే వెలిగొండ ప్రాజెక్టును ప్రారంభించుకుని జల సిరులతో ఈ ప్రాంత అభివృద్ధికి రెక్కలు తొడిగాం. వెలిగొండ బంగారు కొండ అవుతుంది. ఈ ప్రాంత ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతుంది. మాట ఇచ్చాం.. ప్రాజెక్టు పూర్తి చేసి కృష్ణమ్మను తరలించాం.

2లో

విజయ్.. ఐరాస చీఫ్ కూడా అవుతారేమో!..

## డీఎంకే ఎద్దేవా



తమిళనాడు సీఎం విజయ్‌ను 2029 ఎన్నికల్లో ప్రధాని అభ్యర్థి గా టీవీకే పార్టీ ప్రచారం చేస్తుండడం అక్కడి రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ ప్రచారాలపై ప్రతిపక్ష డీఎంకే పార్టీ విమర్శలు గుప్పిస్తుండగా.. మిత్రపక్షమైన కాంగ్రెస్ సైతం వ్యతిరేకిస్తోంది. అసలేమైందంటే?

2లో

# రాష్ట్రపతి వద్ద విధులు..

## 12 ఏళ్లకే రిటైర్మెంట్: ఎవరీ మేజర్ రిషభ్..?





2లో

- 4 పారా స్పెషల్ ఫోర్సెస్‌లో విధులు నిర్వర్తించారు.
- ప్రఖ్యాత 'బలిదాన్ బ్యాడ్జ్' అందుకున్నారు.
- 2021 రిపబ్లిక్ డే పరేడ్‌లో జాట్ రెజిమెంట్ దళానికి నాయకత్వం వహించారు.
- 2023లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఏడీసీగా ఎంపికయ్యారు.
- రాష్ట్రపతి వెంట అధికారిక కార్యక్రమాల్లో కనిపిస్తూ సోషల్ మీడియాలో వైరల్ అయ్యారు.
- నెటిజన్లు ఆయనకు 'నేషనల్ క్రష్' అనే ట్యాగ్ ఇచ్చారు.

## హుస్నాబాద్‌ను ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దుతాం:

- హుస్నాబాద్‌ను ఎడ్యుకేషన్ హబ్‌గా అభివృద్ధి చేస్తాం: మంత్రి పొన్నం.
- శాతవాహన ఇంజినీరింగ్ కళాశాలలో రూ.15 కోట్లతో హాస్టళ్లకు శంకుస్థాపన.
- ఏడాది క్రితం ప్రారంభమైన కళాశాలలో ప్రవేశాలు 175కు పెరిగాయి.
- విద్యార్థుల కోసం కొత్త కోర్సులు తీసుకొస్తామని వెల్లడి.




2లో




## వెలిగొండ ద్వారా కృష్ణా జలాల తరలింపు.

- రేవంత్ ప్రభుత్వం మౌనం వహిస్తోందని విమర్శ.
- తెలంగాణలో సాగునీటి కష్టాలు పెరుగుతున్నాయన్నారు.
- భీమా, కల్వకుర్తి తదితర ప్రాజెక్టులకు నీటి కొరత.
- ఏపీ నిబంధనలు ఉల్లంఘిస్తోందని ఆరోపణ.
- తెలంగాణ నీటి హక్కులను కాపాడాలని డిమాండ్.



2లో

# పరిశ్రమలన్నీ 33 శాతం పచ్చదనాన్ని పాటించాలి: డిప్యూటీ సీఎం పవన్

## పర్యావరణ నిబంధనలు కచ్చితంగా పాటించాలి.

- పరిశ్రమల్లో 33% పచ్చదనం తప్పనిసరి: పవన్ కల్యాణ్
- పచ్చదనం పెంపు సామాజిక బాధ్యతగా తీసుకోవాలి.
- రాష్ట్రంలో సుమారు 3,400 పరిశ్రమలు ఉన్నాయి.
- 26 పరిశ్రమల్లో 129 ఎకరాల్లో పచ్చదనం పెంపు.
- 33% పచ్చదనం అమలుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి.
- 2047 నాటికి 50% పచ్చదనం లక్ష్యంగా పనిచేయాలి.



2లో

# సంపాదకీయం

## ఆరుద్ర మహాసముద్రం

“క విత కోసమె నేను పుట్టాను, క్రాంతి కోసం కలం పట్టాను” అన్న ఆరుద్ర పుట్టింది 1925 ఆగస్టు 31. ప్రయోగ వాదిగా, అంత్య ప్రాసల ముద్ర ఆరుద్రగా పలు ప్రక్రియా వైవిధ్య సంభరితుడుగా, సినిమా కవిగా తెలుగు సాహిత్యంలో ఆరుద్ర ప్రత్యేక స్థానాన్ని పదిలపరచుకొన్నాడు.

“నీలాల నింగిలో ఎర్ర జెండా తోడ, విశ్వ వీణా రవపు విజయ గానమ్ముతో విజయ శంఖారావ విశ్వగీతమ్ముతో కొత్త మార్గాలపై, కొత్త మార్గాలకై కదలవే, కదలవే” అని బావుటా ఎగరేసి కవిత్వపు కాగడాను తన 17వ యేట 1942 లోనే పట్టి పురోగమించారు. ఆయన ఇంటరు మొదటి సంవత్సరం వరకే చదివారు. ఇంటరులో ఆయనకు ఇంగ్లీషు చెప్పిన గురువు రోణంకి అప్పలస్వామి. ఆరుద్ర తన ‘త్వమేవాహం’ కావ్యాన్ని వారికే అంకితమిచ్చారు. ఆరుద్ర 1948 జులై 10 తర్వాతే ‘త్వమేవాహా’న్ని మొదలుపెట్టినప్పటికీ ప్రథమ ముద్రణ వెలువడింది జులై 1949. ‘త్వమేవాహం’ అప్పట్లో సంచలనం. నిజాముకు వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ పోరాటం నేపథ్యంగా రాయబడిన కావ్యమది. భాషలో ఆరుద్ర ప్రయోగాలు పాఠకులను అదిరిపాటుకు గురి చేశాయి. “బ్రెయిన్‌లో బ్రెన్ గన్, రెయిన్‌లా ఆలోచనల ట్రెన్, స్పయినల్ కార్డులో స్పెయిన్, గ్లూమీ తిమిరాలు చెరిషించి, సైతాను మనల్ని పరిషించునపుడు, నిర్వేదనా పవనాలు వర్షించు, బ్రెయిన్‌లో స్టెన్ గన్లా చెట్లూ చిట్టెలుకలు, చెయిన్సులో మగవాళ్లు, చెరచబడ్డ ఆడవాళ్లు, స్నో తెలుపు, డ్యూతెలుపు” -- ఇలా బుల్లెట్లలా పదాలు దూసుకొచ్చేసరికి ఆ ఇంగ్లీషు మాటల దూకుడు, ఆ ప్రతీకలు ఆనాటి పాఠకులకు కొరుకుడుపడక వింతగా చూశారు. ఆరుద్ర హృదయాంతర్గత వేదనను, మెదడులోని అలజడిని దాశరథి వివరించిన తరువాత కొంతమందికి అర్థమైంది. దాశరథి ‘అగ్నిధార’, సోమసుందర్ ‘వజ్రాయుధం’ రెండూ తెలంగాణా పోరాట నేపథ్యంలో 1949 లోనే వెలువడ్డాయి. “మేధాశోధన నాళికలో కాలాన్ని పోసి, మండుతున్న గుండెల మీద మరగబెడతాను. మానవాళికి పనికి వచ్చే ఫలితాల కోసం పాటుపడతాను, పాటకడతాను, కాలాన్ని పట్టి తెచ్చి రాటకేసి కట్టేస్తాను. కాలాన్ని మీకు బానిసగా చేస్తాను. కళ్లల్లో జ్యోతులు వెలిగిస్తాను. భూతల స్వర్గానికి తలుపులు తీస్తా”నని తన ఆకాంక్షను కావ్యారంభంలోనే చెప్పారు. కావ్యంలో ప్రతీకల ప్రయోగం అద్భుతం. కాలానికి సంకేతం గడియారం. గడియారం మన సంఘం. ఇసుక గడియారం, నీటి గడియారాలు పాత కాలపు సంఘాలు. గంటలు శ్రీమంతులు. నిముషాలు మధ్యతరగతి వాళ్లు. సెకండ్లు శ్రామికులు. చిన్నముల్లు శ్రీమంతుల మనస్తత్వానికి సూచి. పెద్దముల్లు మిడిల్ క్లాసు వాళ్ల భావాలకు బరామీటరు. సెకండ్ల ముల్లు శ్రామిక జనుల ఫిలాసఫీకి కొలబద్ద. స్టాప్ వాచి విప్లవాన్ని టైం చేసే సాధనం. పెండ్యులం నిలకడలేని ఊగిసలాట మనస్తత్వానికి ప్రతీక. ‘కీ’ విప్లవానికి ప్రోద్బలకారణం. కాలాన్ని ప్రవాహంగా కూడా భావించారు ఆరుద్ర. మృత్యువుతో పోరాడే తెలంగాణా పౌరుల చైతన్యంతో కవి ‘త్వమేవాహ’మన్నాడీ కావ్యంలో. అంటే నువ్వేనేనని అభేదాన్ని చెప్పాడు. “ఈమె అయస్కాంతకాంత” అనే ఖండికలో పన్నెండు పాదాలు పన్నెండు అంకెలకు గుర్తు.

## పరిశ్రమలన్నీ 33 శాతం పచ్చదనాన్ని పాటించాలి: డిప్యూటీ సీఎం పవన్

మొదటి పేజీ తరువాయి

అమరావతి: రాష్ట్ర ఆర్థిక పురోగతికి పారిశ్రామిక అభివృద్ధి ఎంత ముఖ్యమో, పర్యావరణ పరిరక్షణ కూడా అంతే ముఖ్యమని డిప్యూటీ సీఎం, అటవీ, పర్యావరణశాఖల మంత్రి పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. రాష్ట్రంలోని పరిశ్రమలన్నీ పర్యావరణ నిబంధనలను తప్పక పాటించాలని స్పష్టం చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన పోస్టు చేశారు. కాలుష్య నియంత్రణ మండలి మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతి పరిశ్రమ తన ప్రాంగణంలో కనీసం 33 శాతం పచ్చదనాన్ని అభివృద్ధి చేసి, సంరక్షించే బాధ్యతను చేపట్టాలని పిలుపునిచ్చారు. ప్రతి పారిశ్రామికవేత్త దీనిని ఒక సామాజిక బాధ్యతగా స్వీకరించి ముందుకు తీసుకెళ్లాలన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని రకాల పరిశ్రమలు 33 శాతం పచ్చదనం నిబంధనను కచ్చితంగా అమలు చేసేలా కాలుష్య నియంత్రణ మండలి, ఏపీ-గ్రీన్ సంస్థలు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. 2026 గణాంకాల ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా పోర్టులు, సిమెంట్, మైనింగ్, ఎనర్జీ, ఆహార శుద్ధి, ప్లాస్టిక్, పేపర్, వస్త్రాలు తదితర రంగాలకు చెందిన సుమారు 3,400 పరిశ్రమలు, కంపెనీలు వేలాది ఎకరాల విస్తీర్ణంలో తమ కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయని చెప్పారు. ఇప్పటికే కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో 14 రోజుల ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, తొలి విడతగా పైలట్ ప్రాజెక్టు కింద రాష్ట్రవ్యాప్తంగా 26 పరిశ్రమల్లో 129 ఎకరాల విస్తీర్ణంలో పచ్చదనం పెంపొందించే కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలిపారు. ఇదే స్ఫూర్తితో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని పరిశ్రమలు 33 శాతం పచ్చదనం లక్ష్య సాధనలో భాగస్వాములు కావాలని కోరారు. 2047 నాటికి రాష్ట్ర భూభాగంలో 50 శాతం పచ్చదనాన్ని సాధించాలన్న మహత్తర సంకల్పంలో పారిశ్రామిక వర్గాలు చురుకుగా భాగస్వాములు కావాలని డిప్యూటీ సీఎం పిలుపునిచ్చారు.

## ఊకే శిరీష చిత్రపటానికి ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఘన నివాళి

జనసముద్రం న్యూస్ ఆగస్టు 31
బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.



అశ్వారావుపేట నియోజకవర్గం, ములకలపల్లి మండలం, చౌటిగూడెం గ్రామానికి చెందిన ఊకే శిరీష హైదరాబాద్‌లోని తుక్కుగూడలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన విషయం తెలుసుకున్న భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు గారు చౌటిగూడెం గ్రామానికి చేరుకుని శిరీష చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం శిరీష కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు గారు, కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, వారు ధైర్యంగా ఉండాలని సూచించారు. కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు.

శిరీష మృతి పట్ల ఎమ్మెల్యే తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భగీరథ ప్రయత్నంతో కరవు సీమకు కృష్ణమ్మ







మొదటి పేజీ తరువాయి

ఇక సంపద సృష్టిస్తాం. మార్కాపురం గడ్డకు, కరువుతో పోరాడిన రైతన్నలకు, ఫ్లోరైడ్ బాధలు భరించిన కుటుంబాలకు, నీటి కోసం ఎదురు చూసి అలసిపోయిన తరాలకు కృష్ణా జలాలతో కొత్త ఊపిరి ఇస్తున్నాం.”అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

**నిర్వాసితుల త్యాగాలకు పాదాభివందనం**

వెలిగొండ ప్రాజెక్టు కోసం భూములు, ఇళ్లు, గ్రామాలను త్యాగం చేసిన 11 గ్రామాల ప్రజలకు పాదాభివందనం చేస్తున్నానని సీఎం అన్నారు. రైతుల త్యాగం లక్షల మంది జీవితాల్లో వెలుగులు నింపుతోందన్నారు. “ప్రాజెక్టు వల్ల లబ్ధి పొందేవారు ఎంత సంతోషంగా ఉంటారో.. నిర్వాసితులు కూడా అంతే సంతోషంగా ఉండాలి. కేవలం 48 రోజుల్లో 6,206 నిర్వాసిత కుటుంబాలకు రూ.768 కోట్ల పరిహారం అందించాం. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ నిర్వాసితుల బాధలు, అవసరాలను గుర్తించి అదనంగా మరో రూ.169 కోట్లు చెల్లిస్తున్నాం. కటాఫ్ తేదీని పెంచి 18 ఏళ్లు నిండిన యువతకు ఒక్కొక్కరికి రూ.2 లక్షల చొప్పున అందించాం. రూ.10,200 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన వెలిగొండ ప్రాజెక్టులో ఇప్పటివరకు రూ.7,983 కోట్లు ఖర్చు చేసి మొదటి దశను పూర్తి చేశాం. 18.8 కిలోమీటర్ల మేర జంట సొరంగాలు, 21.8 కిలోమీటర్ల ఫీడర్ కాలువల పనులు పూర్తి అయ్యాయి. తొలిదశలో భాగంగా నల్లమల సాగర్‌కు 10.70 టీఎంసీల నీటిని తరలిస్తాం. 1.19 లక్షల ఎకరాలకు సాగునీరు, 4 లక్షల మందికి తాగునీరు అందుతుంది. వెలిగొండ పూర్తయితే ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల్లోని 30 మండలాల్లో 4.47 లక్షల ఎకరాలకు సాగునీరు, 23 లక్షల మందికి తాగునీరు అందుతుంది. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 3.36 లక్షల ఎకరాలు, నెల్లూరు జిల్లాలో 84 వేల ఎకరాలు, కడప జిల్లాలో 27 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. తీగలేరు కాలువ కింద 62 వేల ఎకరాలు, గొట్టిపడియ కాలువ కింద 9,500 ఎకరాలు, తూర్పు ప్రధాన కాల్వ కింద 3.70 లక్షల ఎకరాల ఆయకట్టు సుస్థిరం అవుతుంది. కృష్ణమ్మ రాకతో పశ్చిమ ప్రకాశంలో ఫ్లోరైడ్ అనే పదం గత చరిత్రగా మిగిలిపోతుంది. వెలిగొండ అంటే ఫ్లోరైడ్ కష్టాలకు ముగింపు. కరువు నేలపై కృష్ణమ్మ రాసిన కొత్త చరిత్ర.” అని ముఖ్యమంత్రి అభివర్ణించారు.

**వెలిగొండకు 2019లో గ్రహణం.. 2024లో విముక్తి**

“2019లో గొడ్డలి పార్టీ అధికారంలోకి రావడంతో వెలిగొండ ప్రాజెక్టుకు గ్రహణం పట్టింది. విలువైన నిర్మాణ కాలాన్ని వృథా చేశారు. నిర్వాసితుల కోసం జీవో ఇచ్చి అరకొరగా చెల్లింపులు చేశారు. ఎన్నికలకు నెల రోజుల ముందు ప్రాజెక్టును పూర్తి చేశామని చెప్పడం, రూ.4 వేల కోట్ల పనులు పెండింగ్‌లో ఉండగానే జాతికి అంకితం చేశామని ప్రకటించడం ప్రజలను మోసం చేయడమే. ఫేక్ డ్రామాలు, సినిమా సెట్టింగులతో ప్రజల్ని, రైతుల్ని మోసం చేసిన వ్యక్తుల్ని ఏం చేయాలి. రెండు సొరంగాలు మొత్తం తిరిగానని చెప్పుకుంటున్న వ్యక్తులు ఈ ప్రాజెక్టు నుంచి నీళ్లు ఎందుకు ఇవ్వలేదు. పనులు చేసేశామని చెప్పి బుకాయించటం తప్పు. ఫేక్ మాటలు చెప్పే వ్యక్తుల్ని, మోసం చేసిన వారి గురించి ఈ ప్రాంత ప్రజలు నిలదీయాలి. గొడ్డలి పార్టీ హయాంలో సొరంగాల్లో టీబీఎం యంత్రం ఇరుక్కు పోవడంతో పనులు పూర్తికాలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే సమస్యలను పరిష్కరించి పనులు పూర్తి చేసి ఇప్పుడు కృష్ణా జలాలను అందించింది. చరిత్రను ఎవరూ తిరగ రాయలేరు. ఫేక్ ప్రచారాన్ని సమర్థంగా తిప్పికొడతాం. చెడును ఖండించాలి. మంచి చేసిన ప్రభుత్వానికి అండగా ఉండాలి.”అని సీఎం వ్యాఖ్యానించారు.

**మార్కాపురంలోనూ 2028 కృష్ణా పుష్కరాలు**

వెలిగొండ ప్రాజెక్టు మొత్తం పూర్తికావడానికి మరో రూ.1,900 కోట్ల పనులు చేయాల్సి ఉందని చంద్రబాబు తెలిపారు. వెలిగొండ ఫేజ్-2ను కూడా 2028 నాటికి పూర్తి చేసే బాధ్యతను కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని ప్రకటించారు. మార్కాపురం జిల్లాను ఏర్పాటు చేశామని, రాయలసీమ హార్టీకల్చర్ హబ్‌లో మార్కాపురాన్ని భాగం చేశామని చెప్పారు. రాష్ట్రంలోని ప్రతి ప్రాంతాన్ని సమానంగా అభివృద్ధి చేయడమే ఎన్డీఏ విధానమని, రాయలసీమ, ఉత్తరాంధ్ర, కోస్తా ప్రాంతాల్లో సమగ్ర అభివృద్ధి సాధిస్తామని స్పష్టం చేశారు. దేశం ఎదుర్కొంటున్న నీటి సమస్యలకు నదుల అనుసంధానమే పరిష్కారమని చంద్రబాబు అన్నారు. పోలవరం రాష్ట్రానికి జీవనాడి అని, 2027 మార్చి నాటికి పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని చెప్పారు. పోలవరం ఎడమ కాలువ ద్వారా గోదావరి జలాలను అనకాపల్లికి తరలిస్తున్నామని, తదుపరి వంశధార వరకూ తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. దక్షిణ భారతదేశంలో గోదావరి-కావేరి అనుసంధానం జరగాలని, మహానది-గంగానదులను అనుసంధానిస్తే దేశం సుభిక్షంగా మారుతుందని ఆకాంక్షించారు. వచ్చే మూడేళ్లలో 36 ప్రాజెక్టులను పూర్తి చేసేలా ఇరిగేషన్ క్యాలెండర్ రూపొందించామని చెప్పారు. ప్రతి వర్షపు నీటి చుక్కను పొదుపు చేసి భూగర్భజలంగా మార్చుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. 2028లో జరిగే కృష్ణా పుష్కరాలను మార్కాపురంలోనూ వైభవంగా నిర్వహించుకుందామని చంద్రబాబు అన్నారు. గోదావరి జలాలు నల్లమల సాగర్ వరకూ రావాలని, అందుకోసం ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తోందని తెలిపారు. ఓట్లు ఆశించి కాదు.. మార్పు ఆశించి పనిచేస్తున్నామని.. ఎన్నికల కోసం కాదు.. ప్రజల జీవితాలను మార్చేందుకు, భవిష్యత్ తరాల అభివృద్ధి కోసం పనిచేస్తున్నామని సీఎం స్పష్టం చేశారు.

**సంప్రదాయ పంచెకట్టుతో ఉల్లాసంగా..**

తెలుగు సంప్రదాయ పంచె కట్టుతో వెలిగొండ సొరంగాల ద్వారా వచ్చిన కృష్ణా జలాలకు జల హారతి ఇచ్చారు. కృష్ణా జలాలు పసుపు కుంకుమలు చల్లి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పవిత్ర జలాలను మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులపై చల్లి సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఫీడర్ కాలువ వద్ద కృష్ణమ్మ ప్రవాహానికి ముఖ్యమంత్రి సాష్టాంగ నమస్కారం చేశారు. సంప్రదాయ నృత్యాలతో కృష్ణా జలాలకు గిరిజన మహిళలు సంప్రదాయ నృత్యాలతో స్వాగతం పలికారు. బహిరంగ సభా వేదికపై ఏర్పాటు చేసిన ర్యాంపుపై కండువా తిప్పుతూ రైతులకూ, ప్రజలకూ ముఖ్యమంత్రి అభివాదం చేశారు. దివంగత పూలసుబ్బయ్య కుటుంబ సభ్యుల్ని ఆత్మీయంగా పలకరించి సన్మానించారు. ఈ ప్రాజెక్టును వేగంగా పూర్తి చేసేందుకు పనిచేసిన అధికారులు, ఉద్యోగాలు, జల వనరుల శాఖ మంత్రి రామానాయుడును సీఎం ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, పి. నారాయణ, కందుల దుర్గేష్, కొలుసు పార్థసారథి, అనగాని సత్యప్రసాద్, గుమ్మిడి సంధ్యారాణి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి సహా ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాలకు చెందిన ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

## హుస్నాబాద్‌ను ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దుతాం:

మొదటి పేజీ తరువాయి

హుస్నాబాద్ : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గాన్ని ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దన్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. హుస్నాబాద్ సమీపం ఉమాపూర్‌లోని శాతవాహన ఇంజినీరింగ్ కళాశాలకు సంబంధించి సుమారు రూ. 15 కోట్లతో నిర్మించనున్న వసతి గృహ భవనాలకు సోమవారం మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడాది క్రితం ప్రారంభించిన ఈ కళాశాలలో ప్రవేశాల సంఖ్య 175కు పెరిగిందని తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా కొత్త కోర్సులను తీసుకొస్తానన్నారు. వచ్చే విద్యా సంవత్సరంలో కళాశాల హాస్టల్ భవనాల నిర్మాణాలను పూర్తి చేస్తామన్నారు.

హుస్నాబాద్లో ఇంజినీరింగ్ కళాశాల మండలంలో ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ భవనం నిర్మాణం జరుగుతోందని తెలిపారు. చిగురుమామిడి మండలంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్, సైదాపూర్ మండలంలో అదనంగా మరో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రారంభించనున్నట్లు మంత్రి పొన్నం చెప్పారు. భీమదేవరపల్లి మండలంలో నవోదయ పాఠశాల ఎల్కతుర్తి మండలంలో ట్రిపుల్ ఐటీ బ్రాంచ్ రాబోతున్నాయన్నారు. హుస్నాబాద్‌లో కబడ్డీ అకాడమీ, మరో స్టేడియాన్ని ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ ప్రాంతానికి చెందిన విద్యార్థులు ఇక్కడే చదువుకోవాలని, రేపటి భవిష్యత్తులో మంచి ప్లేస్మెంట్స్ సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఉమేష్ కుమార్, రిజిస్ట్రార్ సతీష్ కుమార్, ప్రిన్సిపల్ తిరుపతి రెడ్డి, పుర అధ్యక్షురాలు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వెలిగొండ ద్వారా కృష్ణా జలాల తరలింపు.

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: నీటి కేటాయింపులు లేకున్నా.. వరద జలాలు రాకున్నా.. వెలిగొండ ప్రాజెక్టు ద్వారా ఏపీ ప్రభుత్వం బేసిన్ దాటి కృష్ణా జలాలను యథేచ్ఛగా తరలిస్తుంటే సీఎం రేవంత్‌రెడ్డి చోద్యం చూస్తుండటం తెలంగాణకు తీరని ద్రోహమని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు మండిపడ్డారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు చేశారు. “ఒకవైపు ఎల్‌నినో ప్రభావంతో తెలంగాణలో సాగునీటి కష్టాలు తీవ్రమవుతుంటే.. మరోవైపు ఏపీ ప్రభుత్వం తెలంగాణ నీటి హక్కులపై దండెత్తి కృష్ణా జలాలను అడ్డగోలుగా తరలిస్తోంది. కృష్ణా బేసిన్‌లో భాగమైన భీమా, కల్వకుర్తి, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ ప్రాజెక్టులకు నీళ్లు లేక ఆయకట్టలు ఎండిపోతుంటే.. మరోవైపు బేసిన్‌తో సంబంధం లేని ప్రాంతాలకు ఏపీ నిబంధనలు ఉల్లంఘిస్తూ, యథేచ్ఛగా నీటిని తరలిస్తోంది.

మాల్యాల, ముచ్చుమర్రి, పోతిరెడ్డిపాడు, నాగార్జున సాగర్ కుడి కాల్వ.. ఇప్పుడు వెలిగొండ! తెలంగాణ వాటా నీటిని ఏపీ తరలిస్తున్నా రేవంత్ర భుత్వం ఎందుకు నోరు మెదపడం లేదు? రంగారెడ్డి, పాలమూరు, నల్లగొండ సహా తెలంగాణ రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న తీరని ద్రోహం ఇది. తెలంగాణకు దక్కాల్సిన కృష్ణా నీళ్లను మన పొలాలకు మళ్లించాల్సిన సీఎం రేవంత్.. ఏపీకి పరోక్షంగా ఎందుకు సహకరిస్తున్నారు? ప్రాజెక్టుల నిర్వహణ, నీటి వినియోగాన్ని పర్యవేక్షించాల్సిన కేఆర్ఎంబీ సైతం పట్టనట్లు వ్యవహరించడం దుర్మార్గం. తెలంగాణ ప్రయోజనాలను కాపాడాల్సిన సంస్థే ప్రేక్షకపాత్ర పోషిస్తే.. రాష్ట్ర నీటి హక్కులను ఎవరు కాపాడాలి? కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వెంటనే స్పందించాలి. కేఆర్ఎంబీపై ఒత్తిడి తెచ్చి, తెలంగాణలోని కృష్ణా బేసిన్ ప్రాజెక్టులను నింపి, ఆయకట్టుకు నీటి సరఫరా జరిగేలా చూడాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నాం” అని హరీశ్ రావు అన్నారు.

## విజయ్.. ఐరాస చీఫ్ కూడా అవుతారేమో!..

మొదటి పేజీ తరువాయి

టీవీకే సీనియర్ నేత, రెవెన్యూశాఖ మంత్రి కె.ఎ.సెంగోట్టైయన్ ఇటీవల తిరుప్పూర్‌లో జరిగిన సభలో మాట్లాడుతూ తాను ఎంజీఆర్, జయలలితతో కలిసి పనిచేశానని, విజయ్ వారికి మించిన శక్తిగా ఉన్నారంటూ కొనియాడారు. ఆయన తమిళనాడుకే పరిమితం కారని, దేశాన్ని సైతం పాలిస్తారని వ్యాఖ్యానించారు. ఇటీవల టీవీకే (ఀఎఖ) చేసిన ఓ సర్వేలోనూ మోదీ, రాహుల్ గాంధీ తర్వాత ప్రధాని అయ్యే అవకాశం విజయ్‌కు ఉందని తేలింది. దీంతో టీవీకే నేతలు విజయ్‌ను భావి ప్రధానిగా అభివర్ణిస్తున్నారు. దీనిపై డీఎంకే (ఊవీఖ) కార్యదర్శి భారతి స్పందిస్తూ.. ఊహించుకోవడానికి హద్దుల్లేవు గనక వారు ఏమైనా అనుకుంటారంటూ విమర్శలు గుప్పించారు. విజయ్‌ను ఐరాస అధిపతిని చేస్తామని కూడా అంటారేమో అని ఎద్దేవా చేశారు.

**పార్టీని విమర్శించండి.. దేశాన్ని నిందించకండి**

టీవీకే ప్రచారాన్ని కాంగ్రెస్ సైతం తప్పుబట్టింది. 2029 ఎన్నికల్లో తమ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రధాని అభ్యర్థిగా నిలబడతారని.. టీవీకే ఆయనకు మద్దతు ఇవ్వకపోతే తమిళనాడు మంత్రివర్గం నుంచి వైదొలుగుతామని సీనియర్ నేత మాణికం ఠాగూర్ హెచ్చరించారు. ప్రతి సర్వే ప్రజాభిప్రాయాలను ప్రతిబింబించదని పేర్కొన్నారు. 2029 సార్వత్రిక ఎన్నికల విషయంలో తమ పార్టీకి స్పష్టమైన ప్రణాళిక ఉందన్నారు. విజయ్‌కు మిత్రపక్షంగా ఉన్న ఎండీఎంకే (వీఊవీఖ) సైతం ఈ వార్తలను వ్యతిరేకించింది. ఇండియా కూటమి తరఫున ప్రధాన మంత్రి అభ్యర్థిగా రాహుల్ గాంధీ మాత్రమే ఉంటారని తెలిపింది. ప్రధాని కావాలని విజయ్ ఆశిస్తారని కూడా తాము అనుకోవట్లేదని పేర్కొంది. ఇటువంటి తప్పుడు ప్రచారాలు చేయొద్దని టీవీకే నేతలకు సూచించింది.

## రాష్ట్రపతి వద్ద విధులు..

మొదటి పేజీ తరువాయి

రాష్ట్రపతి ‘ఎయిడ్-డి-క్యాంప్’ (ఊాఊజ) మేజర్ రిషభ్ సింగ్ సాంబ్యాల్ అంటే వెంటనే అందరూ గుర్తించకపోవచ్చు. కానీ ద్రౌపదీ ముర్ము (ఊతీశీబజూఖఎఊ వీబతీఎబ) అధికారిక కార్యక్రమాలు, పర్యటనల్లో ఆమె పక్కన కనిపించే ఆర్మీ అధికారి అనగానే వెంటనే గుర్తుపడతారు. సోషల్ మీడియాలో ఆయనకు ఉన్న క్రేజ్ అలాంటిది. తాజాగా ఆయన ముందస్తు పదవీ విరమణ చేయడం చర్చనీయాంశమైంది. 12 ఏళ్లపాటు సైన్యంలో పని చేసిన రిషభ్ .. వ్యక్తిగత కారణాలతో ఆర్మీని వీడినట్లు పేర్కొన్నారు.

**ఎన్‌డీఏ నుంచి రాష్ట్రపతి భవన్‌కు..**

32ఏళ్ల రిషభ్ 2014లో నేషనల్ డిఫెన్స్ అకాడమీ (చీణూ)లో చేరారు. మిలిటరీ స్టడీస్, డిఫెన్స్ మేనేజ్‌మెంట్ అభ్యసించారు. ‘4 పారా స్పెషల్ ఫోర్సెస్’లో పనిచేశారు. ఇందులో ప్రఖ్యాత ‘బలిదాన్ బ్యాడ్జ్’ను పొందారు. 2021 గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో కెప్టెన్‌గా ‘జాట్ రెజిమెంట్’ దళానికి నాయకత్వం వహించారు. ఆ ఏడాది జాట్ రెజిమెంట్ ఉత్తమ మార్చింగ్ కంటింజెంట్ ట్రోఫీని గెలుచుకోవడంతో రిషభ్ సింగ్ పేరు మార్మోగింది. అనంతరం 2023లో ఆయన రాష్ట్రపతి ఏడీసీగా ఎంపికయ్యారు. అప్పటి నుంచి ఆయన కెరీర్ కీలక మలుపు తిరిగింది.

**అయోధ్య మందిరానికి రూ.4 కోట్ల చెక్కు.. ఖాతాలో రూ.3**

రాష్ట్రపతి అధికారిక కార్యక్రమాల్లో తరచూ కన్పించడం, ప్రొటోకాల్‌ను అనుగుణంగా భద్రతా విధులను సమర్థంగా నిర్వర్తించడంతో ఆ మధ్య సామాజిక మాధ్యమాల్లో రిషభ్ వైరల్‌గా మారారు. నెటిజన్లు ఆయనకు ‘నేషనల్ క్రష్’ అనే ట్యాగ్‌ను కూడా ఇచ్చారు. ఇప్పుడు ఉన్నట్టుండి ఆయన పదవి నుంచి వైదొలగడం నెట్టింట చర్చకు దారితీసింది. రిషభ్ రిటైర్మెంట్‌పై రక్షణ మంత్రిత్వ శాఖ నుంచి వివరణ రాలేదు. అయితే, వ్యక్తిగత, కుటుంబపరమైన బాధ్యతల కారణంగా ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

# కె. సి. ఆర్.. లేకుంటే నూకపెల్లి డబుల్ బెడ్ రూం కాలిని లేదు...

- పెట్రోల్ బంక్ స్థలం కోసం ఎం ఎల్ ఎ సమయం కేటాయించాలి...
- కలెక్టర్ గారు పెట్రోల్ బంక్ స్థలం స్వాధీనం చేసుకోవాలి...
- రెవెన్యూ శాఖ స్థలం ఎలాంటి పారదర్శకత లేకుండా పెట్రోల్ బంక్ కు ఎలా కేటాయించారు..
- పోలీస్ వారి బదిలీ లు మాత్రమే కాదు వారి సంక్షేమం కూడ ఎం ఎల్ ఎ చూడాలి...
- ప్రస్తుత కాంగ్రెస్ పచ్చ కాంగ్రెస్.... మాలాంటి అచ్చ కాంగ్రెస్ వాదులు ఉండలేరు...
- మాజీ మంత్రి జీవన్ రెడ్డి...

**జన సముద్రం జగిత్యాల జిల్లా: ఆగస్టు 31**

జగిత్యాల పట్టణంలోని స్థానిక బి ఆర్ ఎస్ జిల్లా కార్యాలయంలో బి ఆర్ ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశం



ఏర్పాటు చేశారు....ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....స్థానిక ఏం.ఎల్.ఎ..సంజయ్ కుమార్ అవకాదవధి...ప్రభుత్వ ఆస్తులు ఆక్రమణకు గుర్రవుతున్నాయి...అంటేఎం ఎల్ ఎ నన్ను విమర్శిస్తూ...జీవన్ రెడ్డి 6 నెలల క్రితం వరకు కాంగ్రెస్ లో వున్నారు.. అవకాశవాది అంటూ మాట్లాడారు..నేను ఇందిర గాంధీ నీ విమర్శించలేదు...ప్రస్తుత కాంగ్రెస్ పచ్చా కాంగ్రెస్... మాలాంటి అచ్చ కాంగ్రెస్ వాదులు ఉండలేరు...సంజయ్ అందరూ నీల వుండరు... ఏరు దాటిన తర్వాత తేప్ప తగిలేసినట్టుగా ఉంది మీరు..నూకపెల్లి డబుల్ బెడ్ రూం కు స్థలం సేకరించింది నేను అయితే దాని కర్త, కర్మ అంత కె. సి. ఆర్..అందుకే దానికి కె. సి. ఆర్.. కాలిని అని పేరు పెడితే ఇప్పుడు ఇందిరమ్మ కాలిని అని పెట్టడం సరికాదు..బి ఆర్ ఎస్ అధికారం కోల్పోయిన 6నెలల కాలంలో నువ్వు రేవంత్ సంక్కా ఎక్కువ...ప్రజలు నీకు ఏమని గెలిపిస్తే నువ్వు ఏం చేశావు...నేను కాంగ్రెస్ అధికారం లో లేని సమయం లో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం పని చేశా..నా హయాంలో జాయింట్, పోలాస వ్యవసాయ కాలశాల, మహిళ పీజీ.కళాశాల ఏర్పాటు చేశా...నేను 6నెలల కాలంలో ఏం చేశా అంటే ఎలా...పార్లమెంటు ఎన్నికల వరకు అభివృద్ధి పనులు ఎక్కడ జరిగాయి..ఆ తర్వాత నువ్వు కళ్లలో కట్టే అడ్డం పెట్టవు....5 కోట్ల రూపాయలు పోలాస, రామోజీపేట, బీర్పల్ లలో3 కోట్లు జగనత్పూర్ - బోరనపెల్లి 18 కోట్ల మంజూరు చేయించావు...2024జూన్ లో రోడ్డు వెడల్పు కోసం 100కోట్లు అవసరం పడతాయి..అని ముఖ్యమంత్రి కి తెలియజేసిన...పెట్రోల్ బంక్ విషయంలో ఎం ఎల్ ఎ కు కూడా కాపీ పంపించ...ఈ విషయం జిల్లా పాలనాధికారికి కి తెలిసి 10 నెలలు అవుతున్న ఆయన నుండి ఎలాంటి స్పందన లేదు...ఇవ్వని ఎం ఎల్ ఎ కు కనబడటం లేదా....మున్సిపల్ ఆస్తి స్వాధీనం చేసుకొనే ప్రయత్నం ఎం ఎల్ ఎ ఎందుకు చేయడం లేదు...పెట్రోల్ బంక్ స్థలం 100 కోట్ల ఆస్తి..ప్రభుత్వ ఆస్తులు కాపాడటం అభివృద్ధి లో భాగం కదా...చివరకు డివిజన్ కోర్టు తీర్పు మున్సిపల్ కమిషనర్ కు స్వాధీన్పర్చుకోవాలని ఆదేశాలు జారీ చేసింది...దానిపై ఎం ఎల్ ఎ... ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు.. నీకు భాగస్వామ్యం ఉందా..?కలెక్టర్ కూడా దీనిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు..రెవెన్యూ శాఖ స్థలం లో పెట్రోల్ బంక్ కోసం ఎలాంటి టెండర్ పిలవకుండా కలెక్టర్ ఎలా 65ఫిట్ల స్థలం కేవలం 72000 కు లీజు ఇచ్చారు..ఈ విలేకరుల సమావేశంలో దావా వసంత, కళ్లపెల్లి దుర్గయ్య, జున్ను రాజంధర్, గాజుల రాజంధర్,వెంకటేశ్వరరావు, దేవేందర్ నాయక్, అవారి శివకేసరి బాబు., శీలం ప్రవీణ్ తదితరులు

# ఆత్మకూరు నూతన డీఎస్పీగా టీ. వెంకటేశ్వర్లు బాధ్యతల స్వీకరణ

- శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత.. అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు

**ఆత్మకూరు, ఆగష్టు 31 ( సదా మీ కోసం )**

ఆత్మకూరు సబ్ డివిజన్ నూతన డీఎస్పీగా టీ. వెంకటేశ్వర్లు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ సబ్ డివిజన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పేకాట, జూదం, బెట్టింగ్, కోడిపందాలు, మట్కా తదితర అసాంఘిక, చట్టవిరుద్ధ కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి చర్యలు చేపడతామని తెలిపారు. మహిళలు, చిన్నారుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని, వారిపై దాడులు, వేధింపులు,



ఇతర అఘాయిత్యాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అవసరమైన సందర్భాల్లో చట్ట నిబంధనల ప్రకారం హిస్టరీ, సెక్సువల్ అఫెండర్ షీట్లు తెరవడం వంటి చర్యలు చేపడతామని తెలిపారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, వినతులపై సత్వరమే స్పందించి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. పోలీస్ స్టేషన్లకు వచ్చే ప్రతి ఫిర్యాదును బాధ్యతగా స్వీకరించి, సమస్య స్వభావాన్ని బట్టి వెంటనే విచారణ చేపడతామని తెలిపారు. ప్రజలు ఎలాంటి భయం లేకుండా తమ సమస్యలను పోలీసుల దృష్టికి తీసుకురావచ్చని అన్నారు. పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. సైబర్ మోసాలు, ఆన్‌లైన్ ఆర్థిక నేరాలు, అనుమానాస్పద లింకులు, ఓటీపీలు, వ్యక్తిగత సమాచార భద్రతపై ప్రజలకు అవగాహన కల్పిస్తామని చెప్పారు. సబ్ డివిజన్ పరిధిలోని ప్రాంతాలను స్వయంగా సందర్శించి స్థానిక సమస్యలను గుర్తించి, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజల సహకారంతో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రత్యేకంగా ఆత్మకూరు పట్టణంలో తరచూ ఏర్పడుతున్న ట్రాఫిక్ సమస్యపై దృష్టి సారించి, పోలీసు, మున్సిపల్, రెవెన్యూ తదితర శాఖల సమన్వయంతో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేందుకు చర్యలు చేపడతామని డీఎస్పీ వెంకటేశ్వర్లు తెలిపారు. శాంతిభద్రతలు, నేర నియంత్రణ, మహిళలు--చిన్నారుల భద్రత, ప్రజా ఫిర్యాదుల సత్వర పరిష్కారం, సైబర్ నేరాల నివారణ, ట్రాఫిక్ నియంత్రణకు పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఇందుకు ప్రజలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, మీడియా సహకరించాలని కోరారు.

# సెప్టెంబర్ 9న చలో వరంగల్ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జాతీయ మహాసభను విజయవంతం చేద్దాం

**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఆగస్టు 31**

అసమానతలు లేని సమాజాన్ని నేర్పిద్దాం ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా నాయకులు ఖానాపురం లక్ష్మణ్ మాదిగఎల్లారెడ్డిపేట మండలం కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నూతనమండల అధ్యక్షులు కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగిందిఈ సమావేశానికి నూతన మండల అధ్యక్షులు మునిగే ఎల్లం మాదిగఅధ్యక్ష తన జరిగిన సమావేశానికి లక్ష్మణ్ మాదిగమాట్లాడుతూ పద్మశ్రీ మందా కృష్ణ మాదిగ గారి పిలుపుమేరకు సెప్టెంబర్ 9న వరంగల్లో జరగబోయే జాతీయ ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి నూతన మండల కమిటీ సదస్సును జయప్రదం చేయాలని



పిలుపునివ్వడం జరిగింది అసమానతలు లేని సమాజా నిర్మాణకై ముందుకు నడవాలని అన్నారు సామాజిక ఆర్థిక అసమానతల పై భవిష్యత్తు ఉద్యమం జరుగుతుంది అని సమాజంలో అందరినీ కలిపి ఉద్యమాలకు సిద్ధం చేయాలని జాతి అభివృద్ధి కోసం జరిగే పోరాటానికి అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారువరంగల్ సభకు వచ్చే ప్రతి మాదిగ బిడ్డ నల్ల ప్యాంటు తెల్ల షర్టు తప్పకుండా ధరించాలని తెలియజేస్తున్నాంఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి మహాజన సోషలిస్ట్ పార్టీమండల అధ్యక్షులు అందే సామ్యూల్ మాదిగ ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులుబక్కి నరసయ్య మాదిగమరాఠీ మైసయ్య మాదిగఎం ఎస్ పి అధికార ప్రతినిధి గొట్టిముక్కల భాస్కర్ మాదిగకార్యదర్శులుమునిగే నరసింహులు మాదిగ తాటి పెల్లి నరసయ్య మాదిగ ప్రవీణ్ మాదిగ. మునిగే దేవయ్య మాదిగతదితరులు పాల్గొన్నారుమునిగే ఎల్లం మాదిగఎమ్మార్పీఎస్ అధ్యక్షులు అందే సామ్యూల్ మాదిగ ఎం ఎస్ పి అధ్యక్షులు

# పోలీసు అధికారులను కలిసిన శేషం సుదర్శన్

**ఆత్మకూరు, ఆగష్టు 31**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు శేషం సుదర్శన్ ఆత్మకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ గంగాధర్ ను వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. మొదటగా స్వాతంత్ర దినోత్సవం రోజున సిఐ గంగాధర్ రాష్ట్ర పురపాలక శాఖ మంత్రివర్యులు



పొంగూరు నారాయణ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, ఎస్పీ అజిత వేజెండ్ల సమక్షంలో ఉత్తమ సేవ పురస్కారం అందుకున్నందుకు గాను వారికి శుభాకాంక్షలు తెలిపారు. తదుపరి పలు సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ప్రధమంగా సర్కిల్ పరిధిలోని ప్రతి నెల చివరి వారంలో ఎమ్మార్వో అధ్యక్షతన గ్రామాల్లో జరిగే పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమానికి ఎస్సైలు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సిఐని కోరారు. అలాగే సర్కిల్ పరిధిలో పెండింగ్లో ఉన్న పోలీస్ కేసుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వాటిని పరిష్కరించాలని కోరారు. అలాగే గ్రామాల్లో పల్లెనిద్ర కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు పోలీసులకు మధ్య ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని మరింత బలపరచారని కోరారు. సర్కిల్ పరిధిలోని స్కూల్లో కాలేజీలలో విద్యార్థులకు అవేర్నెస్ ప్రోగ్రామ్స్ నిర్వహించడం ద్వారా విద్యార్థులు జీవితంలో మరింత ఉన్నత స్థాయికి ఎదగడానికి అవకాశం ఉందని శేషం సుదర్శన్ సీఐకి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఎస్సై జంపానీ కుమార్, పోలీస్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు పట్టణ ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ నూతన మేనేజర్ గా నియమితులైన అరవ.రాజ

**ఆత్మకూరు, ఆగష్టు 31**



తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రా లలో వివిధ శాఖలలో పని చేస్తూ చిత్తూరు జిల్లా పుంగనూరు నుండి ఆత్మకూరు పట్టణ ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ నూతన మేనేజర్ గా అరవ.రాజ విధులలో చేరారు.బ్యాంక్ ఖాతాదారుల వివరాలను బ్యాంకులోని లోన్లు మరియు ఇతర కార్యక్రమాలకు సంబంధించి పూర్తి వివరాలను సంబంధిత సిబ్బందితో అడిగి తెలుసుకొని వారికి అనుగుణంగా ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ విధులు నిర్వహిస్తానని ప్రభుత్వ సూచించిన విధంగా ప్రభుత్వ పథకాలను తమ బ్యాంకు నుండి అందించడంలోనూ బ్యాంక్ కొత్త ఖాతాలను పెంచి బ్యాంకు ప్రయోజనాల గురించి ప్రజలకు వివరిస్తూ తమ బ్యాంకు నుండి ఖాతాదారులకు మరింతగా సేవలు చేస్తుందని ప్రజలు తమ బ్యాంకు సేవలను ఉపయోగించుకోవాలని కోరారు.

# శ్రీ వరసిద్ధి వినాయక స్వామికి ఘనంగా పంచామృతాభిషేకం

**మనుబోలు ఆగస్టు 31**



మనుబోలు బీసీ కాలనీలో వెలసి ఉన్న శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానంలో సంకటహర చతుర్థి సందర్భంగా సోమవారం స్వామివారికి పంచామృతాలతో ఘనంగా అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా యారాశి రవికుమార్--శివలక్ష్మి దంపతులు వ్యవహరించారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసులు స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేక కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. తమ మొక్కులు చెల్లించుకుని స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం భక్తులందరికీ ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలు అందజేశారు. సంకటహర చతుర్థి సందర్భంగా ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

# కొమ్మలపూడి క్రాస్‌రోడ్ వద్ద ఆటో బోల్తా.. రిపోర్టర్ రమేష్ మృతి





**సిమెంట్, కమ్మీను ఇంటికి తీసుకెళ్తుండగా అదుపుతప్పిన ఆటో**

**మనుబోలు ఆగస్టు 31**

మనుబోలు మండలం కొమ్మలపూడి క్రాస్‌రోడ్ వద్ద జాతీయ రహదారిపై సోమవారం ఆటో అదుపుతప్పి బోల్తా పడిన ఘటనలో మనుబోలు యాక్ట్ రిపోర్టర్ రమేష్ తీవ్రంగా గాయపడి, చికిత్స పొందుతూ ఆసుపత్రిలో మృతి చెందారు. రమేష్ ఆటోలో సిమెంట్, కమ్మీను వెంకటాచల మండలం రామదాసు కండ్రిగలోని తన ఇంటికి తీసుకువెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. జాతీయ రహదారిపై వెళ్తున్న సమయంలో ఆటో అదుపుతప్పి ఒక్కసారిగా బోల్తా పడింది. దీంతో ఆటో నడుపుతున్న రమేష్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన హైవే మొబైల్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ మస్తాన్, మహేష్ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. జాతీయ రహదారిపై ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టారు. అనంతరం గాయపడిన రమేష్‌కు ప్రాథమిక చికిత్స అందించి, హైవే అంబులెన్స్‌లో నెల్లూరులోని ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ రమేష్ మృతి చెందారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులు, ఎల్‌ఓసీల పంపిణీ .

**జన సముద్రం ప్రతినిది పి శ్రీనివిస్.**

ఎమ్మెల్యే శ్రీ కసిరెడ్డి నారాయణ రెడ్డి. సోమవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో వివిధ మండలాలకు చెందిన ముఖ్య నాయకుల సమక్షంలో లబ్ధిదారులకు సీఎం సహాయనిధి (జవీ=ఖీ) చెక్కులు మరియు ఎల్‌ఓసీ పత్రాలను అందజేశారు.



అనంతరం తలకొండపల్లి మండలం జూలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని చుక్కగుట్ట తండా నుంచి జూలపల్లి వరకు ఒక కిలోమీటర్ మేర రూ.1.10 కోట్ల వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డుకు ఎమ్మెల్యే గారు శంకుస్థాపన చేశారు.

తదుపరి జూలపల్లి నుంచి చంద్రధన వరకు మూడు కిలోమీటర్ల మేర రూ.2.40 కోట్ల వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డుకు కూడా శంకుస్థాపన చేశారు.

అలాగే జూలపల్లి గ్రామపంచాయతీ పరిధిలో 15 ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు సంబంధించిన ప్రక్రియలో భాగంగా, తొలిదశలో 5 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే. శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిస్తోందని, ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు, పక్కా గృహాలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి. తెలిపారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# అందరూ దైవభక్తితో మెలగాలి.

**జన సముద్రం ప్రతినిది శ్రీనివాస్.**

అమనగల్ మండలంలోని రాంనూతల పెద్ద తండా లో ఏర్పాటుచేసిన తుల్జా భవాని విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి. ముఖ్యులు గా విచ్చేసిన. ప్రముఖ సంఘ సేవకుడు ఆర్యవైశ్య రాష్ట్ర నాయకులు రామ్. అమ్మవారి ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొంటూ.. అందులో భాగంగానే.. ఆలయ నిర్వాహకుల కోరిక మేరకు. గుడి గోపురం పై ఉండే కలశము శిఖరాన్ని రామ్ చేతులమీదుగా ప్రతిష్టింప చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీను. మాజీ ఎంపిటిసి పంతు. రామ్ మిత్రమండలి సభ్యులు భాస్కర్. సోమ్లా నాయక్. రవి నాయక్ రమేష్ నాయక్. ఆలయ కమిటీ సభ్యులు మరియు తాండవాసులు భక్తులు పెద్ద ఏత్తున పాల్గొన్నారు



# ఫ్యూచర్ సిటీలో కలిపే వరకు పోరాటం ఉద్యతం చేస్తాం

- ఫ్యూచర్ సిటీలో కలపకుండా అడ్డు పడుతున్న వారిని ప్రజలే అడ్డుకుంటారు
- ఫ్యూచర్ సిటీలో కలపడంపై పెరుగుతున్న మద్దతు
- మహేశ్వరం మండలాన్ని ఫ్యూచర్ సిటీలో పూర్తిగా విలీనం చేయాలి
- 2 రోజుల పాటు రిలే నిరాహార దీక్షలు ప్రారంభం
- ఫ్యూచర్ సిటీ జేఏసీ అధ్యక్షుడు వి. రఘుపతి
- గౌరవ అధ్యక్షుడు కర్నాటి మనోహర్

**మహేశ్వరం, ఆగస్టు 31:జన సముద్రం న్యూస్**





భారత్ ఫ్యూచర్ సిటీలో మహేశ్వరం మండలాన్ని పూర్తిగా విలీనం చేయాలని డిమాండ్ చేస్తూ మహేశ్వరం ఫ్యూచర్ సిటీ జేఏసీ ఆధ్వర్యంలో రెండు రోజుల రిలే నిరాహార దీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన దీక్షా శిబిరంలో జేఏసీ నాయకులు దీక్షకు కూర్చున్నారు. మహేశ్వరం మండలాన్ని ఫ్యూచర్ సిటీలో విలీనం చేయాలని కోరుతూ గత ఏడాది కాలంగా జేఏసీ ఆధ్వర్యంలో వివిధ రూపాల్లో ఆందోళనలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే ధర్నాలు, రాస్తారోకోలు, బైక్ ర్యాలీలు, సభలు, సమావేశాలు నిర్వహించడంతో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. అయినప్పటికీ ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ రాకపోవడంతో ఆందోళనను మరింత ఉధృతం చేస్తూ రిలే నిరాహార దీక్షలకు శ్రీకారం చుట్టారు. ఈ దీక్షలకు కుల, మత, పార్టీలకు అతీతంగా వివిధ వర్గాల నుంచి మద్దతు లభించింది. ఫ్యూచర్ సిటీ జేఏసీ అధ్యక్షుడు వి. రఘుపతి, గౌరవ అధ్యక్షుడు కర్నాటి మనోహర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు కదారి జంగయ్య యాదవ్, పోతల దర్శన్ యాదవ్, సీపీఐ రాష్ట్ర నాయకులు దత్తు నాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వి. మల్లేష్ యాదవ్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు పాండు నాయక్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఎర్ర గణేష్, మన్సాన్‌పల్లి గ్రామ ఉపసర్పంచ్ వి. నరసింహ యాదవ్, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు ఈశ్వర్ నాయక్, బీజేపీ నాయకులు అల్లంపల్లి మల్లేష్, రమేష్, పి. సాంబయ్య యాదవ్, ఐ. నరసింహ గౌడ్, సర్దార్‌నగర్‌కు చెందిన బీజేపీ నాయకులు స్వామి గౌడ్, అశోక్ గౌడ్ తదితరులు పాల్గొని సంఘీభావం తెలిపారు.

## డిమాండ్ నెరవేరే వరకు పోరాటం

ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ వి. రఘుపతి మాట్లాడుతూ.. ఫ్యూచర్ సిటీకి మహేశ్వరం మండలం అత్యంత సమీపంలో ఉన్నప్పటికీ దాన్ని విలీనం చేయకపోవడం వల్ల ఈ ప్రాంత రైతులు, యువత భవిష్యత్తులో తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందన్నారు. ఫ్యూచర్ సిటీ అభివృద్ధిలో మహేశ్వరాన్ని విస్మరించడం సరికాదని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మహేశ్వరం మండలాన్ని ఫ్యూచర్ సిటీలో విలీనం చేస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే మండలంలోని వివిధ గ్రామ పంచాయతీలు సమావేశాలు నిర్వహించి మహేశ్వరం మండలాన్ని ఫ్యూచర్ సిటీలో విలీనం చేయాలనే తీర్మానాలు చేసి, వాటిని జేఏసీ కమిటీ సభ్యులతో పాటు ప్రభుత్వ అధికారులకు అందజేయాలని కోరారు. తీర్మానాలు ఇవ్వని పక్షంలో స్వచ్ఛందంగా మహేశ్వరం బంద్‌కు పిలుపునిస్తామని హెచ్చరించారు. తమ డిమాండ్ నెరవేరే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

## నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేసిన చిలకమర్రి నర్సింహ

అనంతరం సోమవారం సాయంత్రం మాజీ ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ చిలకమర్రి నర్సింహ దీక్షా శిబిరానికి చేరుకుని జేఏసీ కమిటీ సభ్యులకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. ఈ సందర్భంగా ఆయన జేఏసీ నాయకుల పోరాటానికి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ ఇంద్రకంటి నరసింహ గౌడ్, ఇంద్రకంటి వెంకటేష్ గౌడ్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు చిట్టి మల్లేష్, మండల యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చిట్టి గణేష్, తడకల శీను, జి. శీను తదితరులు దీక్షలో పాల్గొని సంఘీభావం తెలిపారు.

# శిరీష పార్థివదేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యేలు తాటి మరియు మెచ్చా





**జన సముద్రం న్యూస్ ఆగస్టు 31 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.**

ములకలపల్లి మండలం చౌటుగూడెం గ్రామానికి చెందిన ఊకె శిరీష హైదరాబాద్‌లోని ప్రేమ్ కేర్ ప్రైవేట్ ఆసుపత్రిలో నర్సుగా పనిచేస్తూ మానభంగానికి గురై, తీవ్ర గాయాలతో మృతి చెందారు. శిరీష పార్థివదేహాన్ని అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యేలు, తాటి. వెంకటేశ్వర్లు
మెచ్చా నాగేశ్వర రావులు సందర్శించి శిరీష పార్థివ దేహానికి
పూలమాలవేసి ఘననివాళులు సమర్పించారు.
ఈ సందర్భంగా శిరీష కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. శిరీషపై మానభంగానికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న సన్నద్ ఉల్లా ఖాన్‌పై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని మాజీ శాసనసభ్యులుతాటి. వెంకటేశ్వర్లు, మెచ్చా. నాగేశ్వరరావు లు డిమాండ్ చేశారు. రాష్ట్రబిజెపి నేత కుంజ ధర్మా సైతం శిరీష మృతదేహం వద్దకు వెళ్లి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.
శిరీష ను హత్య గావించడంపట్ల తీవ్రంగా ఖండించిన బిఆర్ఎస్, బిజెపి నేతలు అత్యంత దారుణమైన ఈ సం ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి నిజానిజాలను వెలుగులోకి తీసుకురావాలని, నిందితుడిపై కఠిన చర్యలు తీసుకుని బాధిత కుటుంబానికి పూర్తి న్యాయం చేయాలని
బాధిత కుటుంబా నికి ప్రభుత్వం పెద్ద మొత్తంలో ఆర్థిక సహాయం చేయాలని వారి కుటుంబంలోని వారికి ప్రభుత్వ ఉద్యోగం కేటాయించాలని రెండు పార్టీల నేతలు ప్రభుత్వాన్ని కోరారు.
ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పైడి. వెంకటేశ్వరరావు, బిఆర్ఎస్, బి జె పి పార్టీల నేతలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాన్ని ఎండగట్టే విధంగా ప్రణాళికలు సిద్ధం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి సెప్టెంబర్ 1**



కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో సోమవారం నాడు మీడియా సమావేశం నిర్వహించారు.. ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి దగ్గరగా మూడు సంవత్సరాలు కాలం గడుస్తున్న ప్రజలకు ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా నెరవేరలేదని.. ఈ సందర్భంగా 2వ తేదీ నుంచి ఇంటింటికీ బిఆర్ఎస్ పార్టీ నాయకులు తిరుగుతూ కాంగ్రెస్ బాకీ కార్డు పంపాలని.. అధికారం వస్తే వంద రోజుల్లో ఇస్తామన్న హామీలు వెయ్యి రోజులైనా కూడా తీర్చలేదని ఈ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాన్ని ఎండగట్టే విధంగా ప్రణాళికలు సిద్ధం చేశామని.. ఈ సందర్భంగా తెలిపారు.. కళ్యాణ్ లక్ష్మీ షాదీ ముబారక్ తోడు తులం బంగారం ఇస్తామని, 4000 పింఛన్ ,దళిత బంధు పథకం డబుల్ బెడ్ రూమ్ ఇలా 420 హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక పాలనతో ముందుకు వెళుతుందని ఇక బిఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని ప్రజాక్షేత్రంలో తేల్చుకునే సమయం ఆసన్నమైందని సందర్భంగా ఆయన తెలిపారు.. గత బిఆర్ఎస్ కాలంలో కేసీఆర్ నాయకత్వంలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలతో తెలంగాణ రాష్ట్రాన్ని దేశాన్ని కే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దితే ఇప్పుడు రాష్ట్రాన్ని అధపా తాళానికి తీసుకెళ్లిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని ఎద్దేవా చేశారు.. ఇప్పటికే ప్రజలు విసిగి పోయారని కెసిఆర్ మళ్ళీ తిరిగి రావాలని కోరుకుంటున్నారని కాంగ్రెస్ ప్రభుత్వాలు హామీలు నెరవేర్చే వరకు ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.. కనీసం ఎమ్మెల్యేలకు కూడా గౌరవం ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం వారి హిస్టారీ తన ప్రవర్తిస్తుందని. ఇకనైనా ప్రజా వ్యతిరేక నిర్ణయాలు మాని ప్రజలకు ఉపయోగపడే నిర్ణయాలు తీసుకోవాలని లేని ఎడల ప్రజలే బుద్ధి చెప్పే గుణపాఠం దగ్గర్లోనే ఉందని అన్నారు.

# విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పెంపొందించాలి,

- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 31, 2026:**





ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పెంపొందించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాశాఖ అధికారి పి.చందయ్య తో కలిసి కాంప్లెక్స్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారులు, సి. ఆర్.పి. లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రభుత్వం విద్యపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని, తల్లితండ్రులు వారి పిల్లలను ప్రభుత్వ విద్యాసంస్థలపై నమ్మకంతో ప్రభుత్వ పాఠశాలలలో చేరుస్తున్నారని తెలిపారు. జిల్లాలో సెంట్రలైజ్డ్ కిచెన్ ఏర్పాటు ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రతి రోజు అల్పాహారం అందించడంతో ప్రభుత్వ పాఠశాలలలో హాజరు శాతం తప్పకుండా పెరుగుతుందని తెలిపారు. పిల్లలు అభ్యాసన సామర్థ్యం పెంచే బాధ్యత విద్యాధికారులు, ఉపాధ్యాయులదే అని, త్వరలో జిల్లాలో విద్యార్థుల హాజరు, నేర్చుకునే సామర్థ్యం తదితర అంశాలతో యాప్ ఏర్పాటు చేసి వారాంతపు నివేదికలు సేకరించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు మల్టీ గ్రేడ్/ మల్టీ లెవెల్ టీచింగ్ అమలు చేయాలని,మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తరచూ పాఠశాలను సందర్శించి విద్యార్థుల పోటీతత్వం ఆధారంగా, తరగతుల విభజన, సీటింగ్ పొజిషన్ సక్రమంగా చేయాలని తెలిపారు. పాఠశాల సందర్శన సమయంలో విద్యార్థులతో మాట్లాడాలని, సంబంధిత ఉపాధ్యాయులతో మాట్లాడి విద్యార్థులలో అభ్యాసన సామర్థ్యాలు పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో అన్ని రకాల మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని, సరైన టీచింగ్- లర్నింగ్ మెటీరియల్ ద్వారా ఎఫ్.ఎల్.ఎన్. శాతాన్ని పెంపొందించాలని తెలిపారు. విద్యార్థులను నిశితంగా పరిశీలించడం, ఉపాధ్యాయులతో విద్యార్థులు సామర్థ్యాల గురించి సమీక్షించడం, తరగతుల ప్రణాళిక పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. సంబంధిత కాంప్లెక్స్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారులు టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ పై అవగాహన కలిగి ఉండాలని, పాఠశాలలను తరచూ సందర్శించాలని తెలిపారు. మౌలిక వసతుల కల్పనలో ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లయితే వెంటనే తెలియజేయాలని, అవసరం మేరకు వసతులు కల్పించడం జరుగుతుందని, విద్యార్థుల పఠన శక్తిని వృద్ధి చేసి నేర్చుకునే సామర్థ్యం పెంపొందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సప్తగిరి కాలనీ శ్రీ మహాకాళేశ్వర ఆలయంలో వైభవంగా శివలింగ పూజ

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ ఆగస్టు 31**



నేరేడ్‌మెట్ డివిజన్ పరిధిలోని సప్తగిరి కాలనీలో వేంచేసి ఉన్న శ్రీ మహాకాళేశ్వర స్వామివారి ఆలయంలో శివలింగ పూజా కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆలయానికి విచ్చేసిన మైనంపల్లి హనుమంతరావుకు ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పండితులు వేదాశీర్వచనం అందించి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా మైనంపల్లి హనుమంతరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, బి-బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, నాయకులు బీ.కే. శ్రీనివాస్, ప్రసాద్, రాఘవన్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఆలయ కమిటీ చైర్మన్ నయనపల్లి కనకయ్యతో పాటు కమిటీ సభ్యులు పుట్ట శ్రీనివాస్, కైతి నర్సింగ్, గంగాధర్, గుంటి కృష్ణ, కలకుంట్ల రాములు, పాము వీరేష్, రమణమోని కొండయ్య, కలకుంట్ల శ్రీనాథ్, కలకుంట్ల నవీన్, చింతల శ్రీకాంత్, మహేష్, రాయుడు, ఇందిర ప్రియదర్శిని, ప్రభా, యాదగిరి మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# గ్రామ స్థాయిలోనే విలేజ్ రెవిన్యూ వ్యవస్థ ఏర్పాటు చేయాలి..

**కీసర డివిజన్ 1,మేడ్చల్ జిల్లా, జనసముద్రం న్యూస్. ఎస్. బాలకృష్ణ రెడ్డీ :**



ఒంటరి మహిళలు, వృద్ధుల పింఛన్ దారులు అన్ని ఇన్ని కావు గ్రామ స్థాయిలోనే విలేజ్ రెవిన్యూ వ్యవస్థ ఏర్పాటు చేయాలి, పింఛన్ దరఖాస్తు ఇంకో నెల పెంచాలి

--- సామాజిక కార్యకర్త తుడుం శ్రీనివాస్ విజ్ఞప్తి

కీసర: ప్రభుత్వం అందించే చేయూత పింఛన్ పథకం కింద ఒంటరి మహిళలు, వృద్ధాప్య పింఛన్ దారులు దరఖాస్తు చేసుకోవడానికి కావాల్సిన కులం-- ఆదాయం సర్టిఫికెట్లు, ఇతర ధృవీకరణ పత్రాల కోసం అధికారుల చుట్టూ తిరుగుతున్నారని, ఈ ఇబ్బందులను తొలగించేందుకు గ్రామ స్థాయిలోనే విలేజ్ రెవిన్యూ ఆఫీసర్ (విఆర్ఓ) వ్యవస్థను బలోపేతం చేయాలని సామాజిక కార్యకర్త తుడుం శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు. కీసర సర్కిల్--1 డివిజన్ పరిధిలోని అన్ని గ్రామాల్లో పింఛన్ అర్హులను గుర్తించేందుకు ప్రత్యేక యంత్రాంగం ఏర్పాటు చేసి, గ్రామాల వద్దనే పత్రాలు సిద్ధం చేయించే విధంగా ప్రభుత్వం స్పెషల్ జీవో తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రస్తుత సమస్యలు ఇవేఒంటరి మహిళలు, వృద్ధులు ఏ ఆఫీసుకు వెళ్లాలి, ఏ పత్రాలు అవసరం అనేది అర్థం కాక అధికార కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. వృద్ధాప్యం, ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారు పలుమార్లు ప్రయాస పడి సర్టిఫికెట్లు తీసుకోవాల్సి వస్తోంది. పింఛన్ దరఖాస్తు ప్రక్రియలో అనవసరమైన ఆలస్యం, ఒత్తిడి ఎదుర్కొంటున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి,

**మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 31, 2026:



ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశం మందిరంలో అధికారులతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. జిల్లాలోని లక్షెట్టిపేట పట్టణానికి చెందిన మోటూరి శ్రీనివాస్ లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలోని 4వ వార్డులో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాన్ని నిలుపుదల చేసి తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. దండేపల్లి మండలం మేదరిపేట గ్రామానికి చెందిన సిద్ది మల్లేష్ తమకు చెందిన భూమి ఇతరుల పేరిట అక్రమంగా పట్టా మార్పు జరిగిందని, ఇట్టి పట్టా రద్దు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మంచిర్యాల పట్టణంలోని గర్మిళ్ళకు చెందిన ఆవుల వెంకటేశం తనకు గ్రామ శివారులో ఉన్న భూమికి పట్టాదారు పాసు పుస్తకం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. తాండూర్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన చీకటి కిషోర్ కుమార్ గౌడ్ తమ గ్రామపంచాయతీలో మురుగు కాలువపై నిర్మించిన అక్రమ నిర్మాణాన్ని తొలగించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) వి. రాములు, మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా అధికారులతో సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు..

**జనసముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్.**



ఆమనగల్ పట్టణంలో మాల కుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం బోనాల పండుగను ఘనంగా జరుపుకున్నారు. బోనాల పండుగ సందర్భంగా స్థానిక పోచమ్మ దేవాలయాన్ని శోభాయమానంగా అలంకరించారు. ఆలయంలో పూజారి నాగభూషణం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు తమ ఇళ్ల నుంచి బోనాలను ఎత్తుకొని ఊరేగింపు పోచమ్మ ఆలయానికి చేరుకొని బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు పూజలలో మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు కౌన్సిలర్ రమేష్ మాజీ కౌన్సిలర్ చెన్నకేశవులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాలే మల్లయ్య నాయకులు దేవేందర్ చంద్రయ్య మల్లేష్ సతీష్ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు. సాయంత్రం మహిళలు తమ ఇళ్ల నుంచి బోనాలను ఎత్తుకొని ఊరేగింపు పోచమ్మ ఆలయానికి చేరుకొని బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

# 1,000 రోజులు గడిచినా కాంగ్రెస్ హామీల అమలు ఏది?

**•ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైంది: సబితా ఇంద్రారెడ్డి**

రంగారెడ్డి జిల్లా ప్రతినిది శ్రీకాంత్ గుప్తా (ఆగస్ట్ 31)

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 1,000 రోజులు పూర్తవుతున్నప్పటికీ, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల్లో అనేకం పూర్తిస్థాయిలో అమలు కాలేదని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి విమర్శించారు.

మహేశ్వరం నియోజకవర్గంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ప్రజలకు పలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటి అమలుపై స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. హామీలను అమలు చేయకుండా వివిధ కార్యక్రమాలు, సభలు, సమావేశాలతో కాలయాపన చేస్తోందని ఆమె ఆరోపించారు.

ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందని సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ముఖ్యంగా రైతులకు ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వం స్పష్టమైన వివరాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు.



రైతు సంక్షేమం, బీమా తదితర అంశాల్లో ఇచ్చిన హామీలను ప్రభుత్వం సమీక్షించి, అర్హులైన రైతులకు ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే కార్మికులు, పేదలు, మహిళలు, నిరుద్యోగులు, గ్రామీణ ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలపై కూడా ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని అన్నారు.

గతంలో ప్రజల అవసరాలను గుర్తించి అర్హులైన లబ్ధిదారుల వివరాలను సేకరించి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా కృషి చేశామని సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం కూడా ప్రజల సమస్యల పరిష్కారానికి మరింత చురుకుగా పనిచేయాలని సూచించారు.

"ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వం ప్రజలకు పూర్తి వివరాలు వెల్లడించాలి. ఎన్ని హామీలు అమలు



చేశారు? ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయి? అనే అంశాలను స్పష్టంగా ప్రజల ముందుంచాలి" అని సబితా ఇంద్రారెడ్డి డిమాండ్ చేశారు.

కేవలం సభలు, సమావేశాలు నిర్వహించడం కాకుండా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చూపాలని ఆమె అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు ప్రజల తరఫున ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో మహేశ్వరం నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సదరం క్యాంపుకు అర్హులైన దివ్యాంగులను గుర్తించాలి : ఎంపీడీఓ. సంకీర్త్ .

జన సముద్రం న్యూస్ , పినపాక నియోజకవర్గం ప్రతినిధి, ఆగస్టు 31.



పినపాక మండలంలోని గ్రామ సర్పంచ్‌లు సెప్టెంబర్ నెల సదరం క్యాంపులకు అర్హులైన దివ్యాంగులను వెంటనే గుర్తించి, నమోదు చేయించాలని ఎంపీడీవో సంకీర్త్ సూచించారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ సర్పంచులు బాధ్యతగా గ్రామాల్లో డప్పు, మైక్ ప్రకటనలు, వాట్సాప్ గ్రూపుల ద్వారా విస్తృత ప్రచారం చేయాలని తెలిపారు. అర్హులైన దివ్యాంగులు అవసరమైన పత్రాలతో హాజరయ్యేలా చూడాలని, ఆశా, అంగన్‌వాడీ, పంచాయతీ కార్యదర్శులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఒక్క అర్హుడు కూడా మిగలకుండా చర్యలు తీసుకుని, నమోదు వివరాలను వెంటనే మండల కార్యాలయానికి తెలియజేయాలని ఆదేశించారు.

## రైస్ మిల్లు కాలుష్యాన్ని అరికట్టండి : భూపాలపట్నం గ్రామస్తులు.

జన సముద్రం న్యూస్,పినపాక నియోజకవర్గం ప్రతినిధి, ఆగస్టు 31 .



పినపాక మండలం భూపాలపట్నం గ్రామంలోని నివాస ప్రాంతాల మధ్య ఉన్న రైస్ మిల్లుల నుంచి వెలువడుతున్న ధూళి, దుమ్ముతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కాలుష్యాన్ని అరికట్టేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో ఎంపీడీఓ సంకీర్త్‌కు గ్రామస్తులు, సర్పంచ్ తొలేం స్వప్న, ఉపసర్పంచ్ నిట్టా శిరీషతో కలిసి వినతిపత్రం అందజేశారు. మిల్లును పరిశీలించి, కాలుష్య నియంత్రణ చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో రాజమల్ల అరవింద్, సల్ల అనిల్, రాజమల్ల వాసు, సల్ల మోహన్, పిట్టా రవి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ వైర్లతో రైతులు అప్రమత్తంగా ఉండాలి: ఏఈ వేణుగోపాల్ .

జన సముద్రం న్యూస్ , పినపాక నియోజకవర్గం ప్రతినిధి, ఆగస్టు 31.



రైతులు వ్యవసాయ మోటార్లకు సంబంధించిన విద్యుత్ వైర్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని పినపాక మండల విద్యుత్ శాఖ ఏఈ వేణుగోపాల్ సూచించారు. సోమవారం పినపాక మండలం ఈ బయ్యారం విద్యుత్ ఉపకేంద్రంలో మాట్లాడుతూ పొలాల్లో వ్యవసాయ మోటార్లకు విద్యుత్ సరఫరా చేసే వైర్లను పొలాల గట్లపై వేలాడదీయడం, నిర్లక్ష్యంగా పడవేయడం చేయవద్దని తెలిపారు. వ్యవసాయ పనులు చేసే సమయంలో విద్యుత్ వైర్లను తాకకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వైర్లలో ఏమైనా లోపాలు, తెగిపోయిన తీగలు కనిపిస్తే వాటిని తాకకుండా వెంటనే విద్యుత్ శాఖ సిబ్బందికి సమాచారం అందించాలని తెలిపారు. విద్యుత్ పరికరాల విషయంలో నిర్లక్ష్యం చేయకుండా భద్రతా చర్యలు పాటించాలని రైతులకు సూచించారు. అలాగే కొంతమంది అక్రమంగా విద్యుత్ వినియోగిస్తున్నారని తమ దృష్టికి వచ్చిందని తెలియజేశారు. అక్రమంగా విద్యుత్ వాడడం నేరమని వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అర్హత గల రైతులు నూతన కనెక్షన్ కోసం దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## చింతపల్లి మండలంలో అంగన్వాడీ పోస్టులకు ఇంటర్వ్యూలు

**•సెప్టెంబర్ 3న అర్హులైన అభ్యర్థులకు ఇంటర్వ్యూ నిర్వహణ**

చింతపల్లి, ఆగస్టు 31 (జనసముద్రం న్యూస్ ప్రతినిధి):



చింతపల్లి మండలంలోని వివిధ అంగన్వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న 10 అంగన్వాడీ టీచర్ మరియు 7 అంగన్వాడీ హెల్పర్ పోస్టుల భర్తీకి అర్హత సాధించిన అభ్యర్థులకు సెప్టెంబర్ 3న ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు సీడీపీఓ సక్కుబాయి తెలిపారు.దేవరకొండ ఎంపీడీవో కార్యాలయంలో ఉదయం 9 గంటలకు ఇంటర్వ్యూలు ప్రారంభమవుతాయని, అర్హులైన అభ్యర్థులకు ఇప్పటికే కాల్ లెటర్లు అందజేసినట్లు వెల్లడించారు. అభ్యర్థులు కాల్ లెటర్‌లో పేర్కొన్న సూచనలను పరిశీలించి, అవసరమైన అన్ని ఒరిజినల్ ధ్రువపత్రాలతో నిర్ణీత సమయానికి హాజరుకావాలని సూచించారు.టీచర్ పోస్టులు నసర్లపల్లి--2, బాలాజీ తండా, కిష్టరాంపల్లి--1, వర్కాల--1, ఎం. మల్లేపల్లి (సాయిరెడ్డిగూడెం),కురంపల్లి--1, కురంపల్లి--2, పి.కె. మల్లేపల్లి అంగన్వాడీ కేంద్రాల్లో ఉండగా, హెల్పర్ పోస్టులు గాసిరాం తండా, దేన్య తండా, రెడ్డి నాయక్ తండా, బాలాజీ తండా, దేవుల తండా, ఎర్రమట్టి తండా, ప్రశాంతిపురి తండా కేంద్రాల్లో భర్తీ చేయనున్నట్లు సక్కుబాయి తెలిపారు.

## అసిస్టెంట్ కుక్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం.

జన సముద్రం న్యూస్, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, ఆగస్టు 31.




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలంలోని కస్తూర్బా బాలిక విద్యాలయంలో అసిస్టెంట్ కుక్ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తహసీల్దార్ శ్రీనివాసరెడ్డి, ఎంపీడీవో సంకీర్త్, ఎంఈఓ కే. నాగయ్య తెలిపారు. సోమవారం పినపాక మండల పరిషత్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. 10వ తరగతి ఉత్తీర్ణులైన స్థానిక మహిళలు సెప్టెంబర్ 1 నుంచి 5వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు దరఖాస్తు చేసుకోవాలని ఈ పోస్టుకు ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని , గెజిటెడ్ అధికారి చే ధ్రువీకరించబడిన అర్హత నకళ్ళతో పాటు బయోడేటా ఫామ్ ను పినపాక (ఐలాపురం) లోని కస్తూర్బా పాఠశాలలో అందజేయాలని తెలిపారు. ఎంపిక ప్రక్రియ నిబంధనల ప్రకారం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

## దోషులకు కఠినమైన శిక్షలు విధించాలి : గొగ్గల రామకృష్ణ.



జన సముద్రం న్యూస్ ,పినపాక నియోజకవర్గం ప్రతినిధి, ఆగస్టు 31.

శిరీష మృతికి సంబంధించి ఆరోపణలు ఎదుర్కొంటున్న సానద్ ఉల్లా ఖాన్‌పై నిష్పక్షపాతంగా సమగ్ర దర్యాప్తు చేపట్టాలని సంఘం జిల్లా అధ్యక్షులు గొగ్గల రామకృష్ణ , ప్రధాన కార్యదర్శి కొమరం శ్రీను డిమాండ్ చేశారు. పినపాక మండల కేంద్రంలో మాట్లాడుతూ ములకలపల్లి మండలం ,చవిటిగూడెం గ్రామానికి చెందిన నర్సు ఊకె శిరీష మృతి ఘటనపై జాతీయ ఆదివాసీ గిరిజన అభ్యుదయ సంఘం తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది నేరం రుజువైతే చట్ట ప్రకారం కఠిన శిక్ష విధించాలని కోరారు.మహిళలు రాత్రి వేళల్లో విధులు నిర్వహించే నర్సులకు పూర్తి భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. శిరీష కుటుంబానికి తక్షణ న్యాయం, తగిన పరిహారం, రక్షణ కల్పించాలని, న్యాయం జరిగే వరకు ప్రజాస్వామ్య పద్ధతిలో న్యాయపోరాటం కొనసాగిస్తామని తెలిపారు.

## ఎమ్మార్పీఎస్ వెల్దండ మండల అధ్యక్షులుగా మంగళగిరి శ్రీను



వెల్దండ,సెప్టెంబర్,01(జనసముద్రం న్యూస్)

వెల్దండ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులుగా మంగళగిరి శ్రీను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు అన్ని గ్రామాలలో ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి గ్రామాలలో గ్రామ కమిటీల నిర్మాణం కోసం జరుగుతున్న కార్య చరణలో భాగంగా వెల్దండ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుని ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆడెపు నాగార్జున మాదిగ మద్దిలేటి మాదిగ హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 30 ఏళ్ల పోరాటం చేసి ఎస్సీ వర్గీకరణ కోసం సాధించిన ఫలాలు మాదిగలు వినియోగించుకోవాలని అన్నారు కుల వివక్షత అస మానతలు తొలగిపోవాలంటే పోరాటాలతోనే సాధ్యమని అందుకు ఉద్యమానికి మాదిగలు సిద్ధంగా ఉండాలని తెలియజేశారు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మంగళగిరి శ్రీను ఉపాధ్యక్షులు బూత్కూరి పరమేష్ కోశాధికారి దుబ్బ రామార్జున్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు రాజు మాదిగ కురుమిద్ద యాదగిరి గెల్వాయ్య మాదిగ పెద్దయ్య గంగ పోగు నరసింహ మంగళగిరి సత్యం గంగ పోగు సాయిబాబు ఈదులపల్లి అనిల్ కుమార్ జోగు రవికుమార్ ఈదులపల్లి జగన్

## శ్రీ శివపరాశక్తి పీఠంలో స్వామి, అమ్మ వారలకు విశేషపూజలు





జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఆగష్టు 31

పవిత్ర సోమవారం సందర్భంగా ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ గ్రామంలోని శివా పరాశక్తి పీఠంలో స్వామి అమ్మవార్లకు అత్యంత భక్తిశ్రద్ధలతో, విశేషపూజలు కన్నులపండుగగా జరిగాయి.

శివ పరాశక్తి పీఠాధిపతులు మనోహర్ గురుస్వామి ?ఉదయం స్వామివారికి పంచామృతాం, గంధం భస్మంతో మహాభిషేక కార్యక్రమం వైభవంగా నిర్వహించారు, అభిషేకానంతరం స్వామివారికి సమర్పించిన సప్త హారతుల ఏడు హారతులు దృశ్యం భక్తులందరికీ నయనానందకరాన్ని కలిగించింది. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం అందరిలోనూ అపారమైన భక్తిభావాన్ని పెంపొందించింది.పూజా కార్యక్రమాల అనంతరం విచ్చేసిన భక్తజనులందరికీ అన్నప్రసాద వితరణ చేశారు

## సిరిసిల్ల జిల్లాలో మోగిన రైలు కూత బస్వాపూర్ వరకు విజయవంతంగా ట్రయల్ రన్

జన సముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ ప్రతినిధి ఆగస్టు 31

కొత్తపల్లి మనోహరాబాద్ నూతన రైల్వే లైన్ నిర్మాణ పనుల్లో భాగంగాజిల్లా సరిహద్దులోని



తంగళ్ళపల్లి మండలం బస్వాపూర్ రైల్వే స్టేషన్ వరకు నిర్వహించిన రైల్వే ట్రయల్ రన్ విజయవంతమైందితొలిసారిగా జిల్లా సరిహద్దు ప్రాంతంలోకి రైలు వచ్చి కూత పెట్టడంతో స్థానిక ప్రజలు రైతులు ఆనందంలో మునిగిపోయారు సిద్దిపేట మార్గం నుంచి బస్వాపూర్ స్టేషన్ వరకు రైల్వే అధికారులు ఇంజిన్‌ను నడిపి పట్టాలు సిగ్నలింగ్ వ్యవస్థ పనితీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారుదశాబ్దాలుగా రైలు సౌకర్యం కోసం నిరీక్షిస్తున్న గిరిజన గ్రామీణ ప్రాంత ప్రజలు రైలు రాకను చూసి హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు ఈ మార్గం పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే సిరిసిల్లలోని చేనేత జౌళి ఉత్పత్తుల రవాణాకు కొత్త ఊపిరి అందడమే కాకుండా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులకు రవాణా కష్టాలు తప్పనున్నాయి త్వరలోనే సిరిసిల్ల పట్టణ శివారు వరకు పనులు పూర్తి చేసి ప్రయాణికుల రైళ్లను అందుబాటులోకి తెస్తామని అధికారులు తెలిపారు.

# విద్యకు ప్రాధాన్యతనిస్తూ విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు కృషి,

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 31, 2026:**
ప్రభుత్వం విద్యకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు చర్యలు తీసుకుంటుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో ఏర్పాటుచేసిన సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ ను డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్, మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, సింగరేణి సంస్థ అధికారులు బుద్ధ ప్రకాష్, రాధాకృష్ణ, హరే కృష్ణ మూమెంట్ చారిటబుల్ ఫౌండేషన్ ప్రతినిధులు సత్య చంద్ర దాస్, కాంతయ్యదాస్, వ్యవసాయ కమిటీ చైర్మన్ భానేష్, కార్పొరేటర్లు చిలువేరు జ్యోతి, శేరు శ్రీలక్ష్మి లతో కలిసి ప్రారంభించి విద్యార్థులతో కలిసి అల్పాహారం చేశారు. అనంతరం పద్మనాయక ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు కల్పిస్తూ నాణ్యమైన విద్య అందించే దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో బ్రేక్ ఫాస్ట్ పథకం ప్రవేశపెట్టి, విద్యార్థులకు అల్పాహారం అందించి ఏకాగ్రతతో విద్యను అభ్యసించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ప్రభుత్వం ఉపాధ్యాయులను నియమించి నాణ్యమైన విద్యా బోధన అందిస్తుందని, ప్రీ ప్రైమరీ పాఠశాల నుండి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందించడం జరుగుతుందని తెలిపారు. సామాజిక బాధ్యతలో భాగంగా సింగరేణి సంస్థ 8 కోట్ల రూపాయల సి.ఎం.ఆర్. నిధులను అందించడం అభినందనీయమని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో ఈ విద్యా సంవత్సరం 7 శాతం విద్యార్థుల నమోదు పెరిగిందని, ప్రైవేట్ పాఠశాలల నుండి దాదాపు 4 వేల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలలో చేరారని, వచ్చే విద్యా సంవత్సరంలో మరింత పెంపొందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

మంచిర్యాల శాసనసభ్యులు ప్రేమ్ సాగర్ రావు, మాట్లాడుతూ కొడంగల్, మధిర, మంథని తరువాత మంచిర్యాలలో సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. హరే కృష్ణ మూమెంట్ చారిటబుల్ ఫౌండేషన్ కిచెన్ నిర్వహణ బాధ్యతలు చేపట్టి జగిత్యాల, మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాల్లోని 17 మండలాల పరిధిలో 691 ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న 42 వేల 450 మంది విద్యార్థులకు, 13 ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో చదువుతున్న 6 వేల 654 మంది విద్యార్థులకు ప్రతిరోజూ నాణ్యమైన, పరిశుభ్రమైన, పోషక విలువలతో కూడిన అల్పాహారం అందించడం జరుగుతుందని తెలిపారు. హరే కృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ అమలు భాగస్వామిగా వ్యవహరిస్తుండగా, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ నిధుల ద్వారా కిచెన్ నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం కేటాయించిన సుమారు 12 వేల చదరపు అడుగుల షెడ్‌లో ఈ సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్‌ను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించడం జరిగిందని, ఆహార నాణ్యత, పరిశుభ్రత, భద్రతా ప్రమాణాలను అత్యున్నత స్థాయిలో నిర్వహించేందుకు ఫుడ్ ల్యాబ్, మిల్క్ ప్రాసెసింగ్ యూనిట్, ఆర్.ఓ. వాటర్ ప్లాంట్, బాయిలర్ ప్లాంట్, సెంట్రల్ గ్యాస్ బ్యాంక్, ఆటోమేటిక్ వెజిటబుల్ వాషింగ్ అండ్ కటింగ్ యూనిట్ వంటి ప్రత్యేక సదుపాయాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మంచిర్యాల జిల్లాలోని మంచిర్యాల, బెల్లంపల్లి, జన్నారం, మందమర్రి, లక్సెట్టిపేట, దండేపల్లి, కాసిపేట, నెన్నెల, హాజీపూర్, నాస్పూర్, భీమారం మండలాలు, జగిత్యాల జిల్లాలోని వెల్గటూరు, ఎండపల్లి మండలాలు, పెద్దపల్లి జిల్లాలోని రామగుండం, పెద్దపల్లి, అంతర్గాం, పాలకుర్తి మండలాలలోని ప్రభుత్వ పాఠశాలలకు, జూనియర్ కళాశాలకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. విద్యార్థులు ఉదయం పూట ఆకలితో పాఠశాలలు, జూనియర్ కళాశాలలకు వెళ్లకుండా ఆరోగ్యకరమైన, పోషకాహారంతో కూడిన అల్పాహారం తీసుకుని ఉత్సాహంగా విద్యను అభ్యసించేలా చేయడం స్కూల్ బ్రేక్‌ఫాస్ట్ ప్రోగ్రాం ప్రధాన లక్ష్యమని తెలిపారు.




విద్యార్థుల నమోదులో మంచిర్యాల రాష్ట్రంలో 3వ స్థానంలో నిలిచిందని ప్రథమ స్థానంలో నిలిచే విధంగా కృషి చేస్తామని తెలిపారు. లక్సెట్టిపేట మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలు రాష్ట్రంలోని అత్యున్నతంగా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. విద్యారంగ అభివృద్ధిపై దాదాపు 27 వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం ఖర్చు చేస్తుందని, ఈ చర్యలతో ప్రభుత్వ విద్యా సంస్థలపై ప్రజలకు నమ్మకం పెరుగుతుందని తెలిపారు. ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని, ఇందులో భాగంగా జిల్లా కేంద్రంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం చేపట్టడం జరిగిందని, జిల్లా కేంద్రంలో కార్పొరేట్ స్థాయిలో ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి అధికార యంత్రాంగం సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

హరే కృష్ణ మూమెంట్ చారిటబుల్ ఫౌండేషన్ ప్రతినిధి మాట్లాడుతూ సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ ద్వారా ఈ ప్రాంతంలో దాదాపు 50 వేల మంది విద్యార్థులకు ప్రతి ఉదయం సకాలంలో వేడిగా అల్పాహారం అందించేందుకు అక్షయపాత్ర ఫౌండేషన్ తో కలిసి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కిచెన్‌లో ఏర్పాటు చేసిన ఆటోమేటెడ్ స్టీమర్లతో



గంటకు 5 వేల 400 ఇడ్లీలు, ఆటోమేటిక్ దోశ మెషీన్‌తో గంటకు 2 వేల దోశలు, ఆటోమేటిక్ పూరీ మెషీన్‌తో గంటకు 3 వేల పూరీలు, సాంబార్, కూరల తయారీ యూనిట్ల ద్వారా 2 గంటలలో 5 వేల మంది విద్యార్థులకు సరిపడా ఆహారం, రైస్ కుకింగ్ పరికరాల ద్వారా కేవలం 15 నిమిషాలలో 1 వేయి మందికి సరిపడా అన్నం తయారు చేసే సామర్థ్యం ఉందని తెలిపారు. అత్యున్నత నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ ప్రతిరోజూ వేలాది మంది విద్యార్థులకు అల్పాహారం అందించడం ద్వారా విద్యార్థుల ఆరోగ్యం, పోషకాహారం, ఏకాగ్రత, విద్యాభ్యాసంపై సానుకూల ప్రభావం చూపుతుందని తెలిపారు. రాష్ట్రంలో దాదాపుగా 4 లక్షల మంది విద్యార్థులకు అందించడం జరుగుతుందని, ఇందులో సుమారు 20 శాతం సింగరేణి సంస్థ నిధులతో సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవలు అందించేందుకు ఫౌండేషన్ సిద్ధంగా ఉంటుందని తెలిపారు.

మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్య, వైద్య రంగాలపై ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసి విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందిస్తుందని తెలిపారు.

అనంతరం మంచిర్యాల పట్టణంలోని గోదావరి తీరంలో పుష్కర ఘాట్ ఏర్పాటుకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గోదావరి పుష్కరాలు -2027లో భాగంగా జిల్లాలోని మంచిర్యాల పట్టణంలో పుష్కర ఘాట్, గూడెం శ్రీసత్యనారాయణ స్వామి ఆలయ అభివృద్ధి, రహదారుల విస్తరణ పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. టైర్ 2 లో లక్సెట్టిపేటలో పుష్కర ఘాట్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించడం జరిగిందని, ఏర్పాట్లకు అవసరమైన నిధులు సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని పుష్కర ఘాట్ల వద్ద సుమారు 6 లక్షల మంది భక్తులకు అవసరమైన ఏర్పాట్లు సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు.. పుష్కర ఘాట్ల ఏర్పాటుకు గాను ప్రభుత్వం 1 వేయి కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని, ప్రజలకు అవసరమైన ఏర్పాట్లకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

మంచిర్యాల శాసనసభ్యులు మాట్లాడుతూ ఈరోజు మంచిర్యాల జిల్లాలో చారిత్రాత్మకమైన ఘట్టాలు చోటు చేసుకున్నాయని, ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థులకు ప్రతిరోజు అల్పాహారం అందించేందుకు సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ ప్రారంభించడం జరిగిందని, గోదావరి పుష్కరాలకు వచ్చే భక్తులకు శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు చేసేందుకు భూమి పూజ చేయడం జరిగిందని తెలిపారు. మంచిర్యాలలో రాష్ట్రంలో ప్రథమంగా శంకుస్థాపన చేయడం జరిగిందని, ఏర్పాట్లకు గాను 12 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, జిల్లాలోని మిగతా ఘాట్లకు 16 కోట్ల 70 లక్షల రూపాయలు, గూడెంలో పుష్కర ఘాట్ ఏర్పాటుకు 9 కోట్ల 50 లక్షల రూపాయలు, 58 కోట్ల రూపాయలతో గూడెంలోని శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయం, మంచిర్యాలలోని శ్రీ విశ్వనాథ ఆలయం అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పనులలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ త్వరగా పూర్తిచేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పుష్కర స్నానానికి వచ్చే భక్తులకు మూత్రశాలలు, బట్టలు మార్చుకునే గదులు శాశ్వత ప్రాతిపదికన ఏర్పాటు చేయడం జరుగుతుందని, దాదాపు 20 లక్షల నుండి 25 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. పోలీస్, మున్సిపాలిటీ, వైద్య ఆరోగ్య శాఖల అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తమకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, హరే కృష్ణ మూమెంట్ చారిటబుల్ ఫౌండేషన్, అక్షయపాత్ర ఫౌండేషన్ ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తమిళనాడులో గుండెపోటుతో మృతి చెందిన మల్కాజిగిరి వాసి

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ ఆగస్టు 31**
తమిళనాడులోని వేలాంకన్నీ చర్చి సమీపంలో గుండెపోటుతో మల్కాజిగిరి కాకతీయనగర్‌కు చెందిన నెల్సన్ పాల్ మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు వెంటనే స్పందించారు.




తమిళనాడు ప్రభుత్వ కలెక్టర్‌తో మాట్లాడి నెల్సన్ పాల్ పార్థివదేహాన్ని స్వస్థలానికి తరలించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయించారు. తన సొంత ఖర్చులతో అంబులెన్స్‌ను ఏర్పాటు చేసి, మృతదేహాన్ని కాకతీయనగర్‌లోని ఆయన స్వగృహానికి తరలించేలా చర్యలు తీసుకున్నారు. ఆపత్కాలంలో బాధిత కుటుంబానికి అండగా నిలిచి, మానవతా దృక్పథంతో సహాయం అందించిన మైనంపల్లి హనుమంతరావు సేవలను స్థానికులు అభినందించారు.

## అమడగూరు దళితవాడలో

### మహిళలకు అవగాహన సమావేశం

**జనసముద్రం న్యూస్ అమడగూరు 31/08/2026**
అమడగూరు మండల కేంద్రదళితవాడ మాదిగ పల్లె ఆమడగూరు గ్రామంలో మహిళలకు అవగాహన సమావేశం
అమడగూరు మండలం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ గోపాలకృష్ణ ఆధ్వర్యంలో మహిళాల కు అవగాహన సమావేశం నిర్వహించారు

**ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ**
శ్రీ సత్య సాయి జిల్లా పోలీస్ జిల్లా అధికారులు ఎస్పీ ఆదేశాల మేరకు ఎస్పీ దళితవాడ కాలనీలో మహిళాలకు అవగాహన సమావేశం ఏర్పాటు చేయాలని ఆదేశాలతో దళిత



మహిళల అవగాహన సమావేశం నిర్వహించాము డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలతో అడుగుజాడల్లో నడవాలిమహిళలు పై ఎవరైనా కులం పేరుతో దూషించినకించపరిచిన కులం పేరుతో దూషిస్తే పోలీస్ స్టేషన్ ఆచరిస్తే విచారించి చెత్తపురమైన చర్యలు తీసుకుంటాము ఫోక్స్ చట్టం గృహహింస డ్రగ్స్ వాహనాలు నడిపే సమయంలో ఎలిమెంట్లు ధరించాలి చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వరాదు అంటరానితనము జీవించే హక్కు సమానత్వం హక్కు వాక్ స్వతంత్రము హక్కు ప్రభుత్వము ద్వారా సమక్షం పథకాలు మహిళల గ్రూపులు పొదుపులు సక్రంగా బ్యాంకుల్లో లావాదేవులు జరుపుకోవాలని సబ్సిడీలు ప్రభుత్వం ద్వారా ఉన్నతి పథకం మహిళాల సంఘాల ద్వారా మీకు రావాల్సిన రాయచూరులో బ్యాంకులలో అప్పులు పొదుపు సక్రంగా నిర్వహించుకోవాలి సక్రమంగా కట్టే మహిళలకు బ్యాంకుల ద్వారా లక్షలాది రూపాయలు ప్రభుత్వము డబ్బులు మంజూరు చేస్తుంది ప్రభుత్వము లావదేవులు బాగా జరుపుకొని ప్రభుత్వ సమక్షం పథకాలు రుణాలు తీసుకోవాలని పలు సూచనలు సలహాలు ఎస్ఐ సూచించారు ఈ కార్యక్రమంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండల ప్రధాన కార్యదర్శి వాణిల దొడ్డప్ప ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు పి రవిచంద్ర తుమ్మల ఆదినారాయణపోలీస్ కానిస్టేబుల్ రమేషు హోంగార్డ్ గంగాధర ఆశ వర్కర్ అలివేలమ్మదళిత మహిళలుగ్రామస్తులు తదితరు పాల్గొన్నారు

## నిరుపేద కుటుంబానికి అయ్యప్ప ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి ఖానాపూర్ నియోజకవర్గం**



**ఇంచార్జ్ కండ్లే శ్రవణ్ కుమార్**
ఆగస్టు 31 మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలోని చింతగూడ గ్రామానికి చెందిన బిస్కుల మానస నిరుపేద కుటుంబానికి అయ్యప్ప ఫౌండేషన్ ఆధ్వర్యంలో0 మానస పెళ్లికి 3500 గల డ్రెస్సింగ్ టేబుల్ అయ్యప్ప పౌండేషన్ వ్యవస్థాపకుడు ఉప్పు సురేష్ ఆ కుటుంబానికినా అందజేశారు ఈ యొక్క కార్యక్రమంలో గల్ఫ్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు ఆరే యుగంధర్ శ్రీ లక్ష్మీదేవి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ బీర్పూర్ మల్లేష్ సుతారి వినయ్ కుమార్ నరేష్ గౌడ్ ఉప్పు అనిల్ మరియు తదితరులు పాల్గొన్నారు

## సెప్టెంబర్ 1వ తేదీన మంచిర్యాల జిల్లాకు ఎలక్ట్రోరల్ రోల్ అబ్జర్వర్,

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 31, 2026:**
ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 1వ తేదీన జిల్లాకు ఎలక్ట్రోరల్ రోల్ అబ్జర్వర్, రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి డా. యోగితా రానా రానున్నారని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో సెప్టెంబర్ 1వ తేదీ ఉదయం 10:30 గంటలకు ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఈ.ఆర్.ఓ.లు, ఎ.ఈ.ఆర్.ఓ./తహసిల్దార్లతో సమావేశం నిర్వహిస్తారని తెలిపారు. ఓటరు జాబితా



ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో స్వీకరించిన ఫిర్యాదులు, అభ్యంతరాలు, 1 నుండి 8 నమూనాలలో నియోజకవర్గం/ మండలాలకు చెందిన 9, 10, 11, 11ఎ ఫారములు, పూర్తి వివరాలతో సకాలంలో హాజరు కావాలని తెలిపారు.

## ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి విచ్చేయుచున్న అతిరథ మహారథులకు సాదర స్వాగతం : నవులూరి





**నవులూరి శివారెడ్డి,**
**అమరావతి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి.**

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, రెంటచింతల మండలం, ఆగష్టు 31;**
రెంటచింతల మండలం లోని రెంటాల గ్రామంలో ఏర్పాటు చేసిన టీడీపీ పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహావిష్కరణ కార్యక్రమానికి నేడు విచ్చేయుచున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్ కి, నర్సరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు కి, మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కి అమరావతి పార్టీ ఏపీ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి నవులూరి శివారెడ్డి సాదర స్వాగతం పలికారు.

# వేమిరెడ్డిపై ఒక్క రూపాయి ఆరోపణ నిరూపించినా సిద్ధమే

- సీటు పోగానే పారిపోయాడు.. ఇప్పుడు
- రూప్ కుమార్ యాదవ్ ఓపెన్ ఛాలెంజ్
- అనిల్ కుమార్ యాదవ్‌కు వైఎస్ఆర్‌సీపీలోనే అడ్రస్ లేదు
- వేమిరెడ్డి స్థాయి ఎక్కడ? అనిల్ స్థాయి ఎక్కడ? నెల్లూరు రాజకీయాల్లో రూప్ కుమార్ సంచలన వ్యాఖ్యలు
- అయ్యప్ప స్వామే అనిల్‌కు బుద్ధి చెప్పాడు: మాజీ మంత్రిపై రూప్ కుమార్ యాదవ్ తీవ్ర విమర్శలు




**నెల్లూరు, ఆగస్టు 31, జనసముద్రం జిల్లా ప్రతినిధి**

నమ్మిన నాయకులను, కార్యకర్తలను గాలికి వదిలేసి, రెండేళ్ల నాలుగు నెలలుగా రాష్ట్రంలో లేకుండా పార్టీని పట్టించుకోకుండా కాలం గడిపిన మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిపై ఆరోపణలు చేయడం విడ్డూరమని నెల్లూరు డిప్యూటీ మేయర్‌రూప్‌కుమార్‌యాదవ్‌తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అధికారంలో ఉన్నప్పుడు సంపాదించిన కోట్లాది రూపాయల ఆస్తులతో ఇతర రాష్ట్రాల్లో కాపురం పెట్టారని, చిన్నప్పుడు చదువుకున్న ఆల్చిగాడు కథలా అనిల్ అప్పుడప్పుడు వచ్చిపోతున్నారని ఎద్దేవా చేశారు. కేవలం క్వార్ట్జ్, తెల్లరాయి, వేమిరెడ్డి గురించి మాట్లాడటం తప్ప అనిల్ ఏమీ చేయడం లేదని, నియోజకవర్గం లేకుండా పోయి రాత్రులు నిద్రలేక పిచ్చిపట్టి ప్రెస్ మీట్లు పెడుతున్నారనిధ్వజమెత్తారు.

వైఎస్సార్‌సీపీ కార్యక్రమాలకు, జిల్లాల్లో దేనికీ పిలవకపోవడం, వైఎస్సార్ జయంతి/వర్ధంతికి కూడా ఆహ్వానం లేకపోవడమే అనిల్ దౌర్భాగ్యమని, ప్రజల్లో నాయకుడిగా గుర్తుండాలనే ఆరాటంతోనే వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని విమర్శించారు.

నెల్లూరు జిల్లాలోనే కాక రాష్ట్ర రాజకీయాల్లో వేమిరెడ్డి స్థాయి ఎక్కడ, అనిల్ స్థాయి ఎక్కడ అని ప్రశ్నించిన రూప్ కుమార్, రాజకీయాల్లోకి రాకముందు నుంచే వేమిరెడ్డి సొంత డబ్బుతో ధార్మిక, సంక్షేమ సేవలు చేశారని, అధికారంతో కోట్లు సంపాదించి సీటు పోగానే రాష్ట్రం వదిలి వెళ్లిన అనిల్ స్థాయి ఏంటో ప్రజలందరికీ తెలుసన్నారు.

2 ఫేజ్‌లలో 1,000 కోట్లతో పెట్టాలనుకున్న క్వార్ట్జ్ ఫ్యాక్టరీ వ్యాపారం నుంచి అనవసర ఆరోపణల దృష్ట్యా ఏడాది క్రితమే వేమిరెడ్డి తప్పుకున్నారని స్పష్టం చేశారు. అయ్యప్ప మాల వేసుకుని అవినీతి చేయలేదు, అయ్యప్పే చూసుకుంటాడు అని అనిల్ చెప్పాడని, ఆ అయ్యప్ప స్వామే అనిల్‌ను చూసుకున్నాడని ఎద్దేవా చేశారు. మాట ఇస్తే నిలబడే వ్యక్తి వేమిరెడ్డి అని, సైదాపురం క్వార్ట్జ్ మైన్ ఓనర్లు వచ్చి వేమిరెడ్డి 8,000 నుండి 10,000 అడిగారని అనిల్ చెప్పడం పచ్చి అబద్ధమని.. వేమిరెడ్డి 8 కట్టమన్నారని ఒక్క మైన్ ఓనర్ చేత చెప్పించినా దేనికైనా సిద్ధమేనని ఓపెన్ ఛాలెంజ్ చేశారు.

రాజకీయ పుట్టుక నుంచి అనిల్ చరిత్ర మొత్తం తనకు తెలుసని, మాట్లాడితే సంస్కారం అడ్డొస్తోందని హెచ్చరించారు. జగన్ మోహన్ రెడ్డి దగ్గరకు వెళ్లి వెంకటగిరి, రాపూరు నియోజకవర్గాలు అడిగినా పంపించేశారని, దీంతో అనిల్ అల్లాడిపోతున్నారని వ్యాఖ్యానించారు. పోటీ చేస్తానో లేదో, రాజకీయంలో లేకపోయినా పర్వాలేదని అనిల్ నోటితోనే స్వయంగా చెప్పుకున్నాడని, గతంలో అహంకారంతో మాట్లాడి కేర్ ఆఫ్ అడ్రస్ లేకుండా పోయిన అనిల్‌కు వేమిరెడ్డి పేరు ఉచ్ఛరించే అర్హత కూడా లేదన్నారు. కలవడానికి అనిల్ అసలు అధికారంలో ఉన్నాడా, ప్రతిపక్ష నాయకుడా లేక మాజీ ఎమ్మెల్యేనా అని సైదాపురం మైన్ ఓనర్ల వ్యాఖ్యలపై ప్రశ్నించిన రూప్ కుమార్..వేమిరెడ్డిపై మాట్లాడి పెద్ద హీరో అయిపోతానని భ్రమపడుతున్న అనిల్ ఇప్పటికే జీరో అయిపోయాడని, అతని భవిష్యత్తు ఏంటో కాలమే నిర్ణయిస్తుందని భగవంతుడు అన్నీ చూస్తున్నాడని స్పష్టం చేశారు.

# అర్హులందరికీ అవకాశం కల్పించాలి చేయూత పెన్షన్ గడువు పొడిగించాలి

## BJYM నాంపల్లి మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్

**జన సముద్రం న్యూస్ నాంపల్లి నల్లగొండ ఆగస్టు 31**



నాంపల్లి: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్త చేయూత పెన్షన్ల కోసం దరఖాస్తులను స్వీకరిస్తున్న నేపథ్యంలో ఆగస్టు 31తో ముగియనున్న దరఖాస్తుల గడువును పొడిగించాలని బీజెవైయం నాంపల్లి మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గ్రామీణ ప్రాంతాల్లో అర్హులైన వితంతువులు ఒంటరి మహిళలు దివ్యాంగులు గీత కార్మికులు చేనేత కార్మికులు తదితరులు వివిధ కారణాల వల్ల ఇప్పటికీ దరఖాస్తు చేసుకోలేకపోతున్నారని ఆయన తెలిపారు. అనేక గ్రామాల్లో దరఖాస్తు ప్రక్రియపై పూర్తిస్థాయి అవగాహన లేకపోవడం అవసరమైన ధృవపత్రాలు అందుబాటులో లేకపోవడం ఆన్‌లైన్ దరఖాస్తుల్లో సాంకేతిక సమస్యలు తలెత్తడం వంటి కారణాలతో అర్హులైన పలువురు దరఖాస్తు చేసుకోలేకపోయారని పేర్కొన్నారు.కేవలం గడువు ముగిసిందనే కారణంతో ఒక్క అర్హుడు కూడా సామాజిక భద్రతా పథకానికి దూరం కాకూడదని ప్రభుత్వం మానవతా దృక్పథంతో స్పందించాలని సతీష్ కోరాడు అర్హులందరికీ మరో అవకాశం కల్పించేలా చేయూత పెన్షన్ దరఖాస్తుల గడువును పొడిగించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా గ్రామస్థాయిలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకునేలా అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.ఒక్క అర్హుడు కూడా పెన్షన్‌కు దూరం కాకూడదు గడువు పొడిగించాలి అని నాంపల్లి సతీష్ స్పష్టం చేశారు.

# శ్రీ పోలేరమ్మకు బోనమెత్తిన వడియరాజులు..!

## కుంకుమ బండికి జూలకంటి ప్రత్యేక పూజలు





**జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,ఆగస్టు 31**

పట్టణంలోని 22వ వార్డు నందు వడియరాజు సామాజీకవర్గం వారు ప్రతీ ఏటా అనవాయితీగా నిర్వహించే బోనాలు, కుంకుమబండి మహోత్సవం ఆదివారం రాత్రి పొద్దుపోయే వరకు అంగరంగ వైభవంగా జరిపించారు. ఈ ఉత్సవాల్లో ముఖ్య అతిధిగా మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ముందుగా వార్డులోకి విచ్చేసిన ఎమ్మెల్యేను మహిళలు హారతులు పట్టిగా.., స్థానికులు ఘనంగా స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు కొమెర దుర్గారావు, కంభంపాటి అనిల్, క్రాంతి కుమార్, లాల్, బత్తుల దుర్గారావు, బత్తుల పిచ్చయ్య, మల్లికార్జునరావు, వెంకటేశ్వర్లు, నర్సింహారావు, మంజుల సునీత, కొమెర లక్ష్మీ తదితరుల పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర విజన్2047 దిశగా మాచర్ల ఆర్థిక ప్రగతి ప్రణాళికలు





**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, ఆగష్టు 31:**

స్వర్ణాంధ్ర విజన్2047 లక్ష్యాల సాధన దిశగా మాచర్ల నియోజకవర్గ ఆర్థిక ప్రగతి ప్రణాళికల రూపకల్పనపై ప్రత్యేక సదస్సు నిర్వహించారు. ప్రణాళికా శాఖ ఆధ్వర్యంలో ' పెహలే ఇండియా ఫౌండేషన్' సహకారంతో మాచర్ల మున్సిపల్ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి అధికారులకు ఆర్థిక వృద్ధి ప్రణాళికలు, స్థూల ఉత్పత్తి గణాంకాలపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సిఎస్‌ఓ గబ్రూ నాయక్, మాచర్ల మున్సిపల్ కమిషనర్ వేణుబాబు, యంగ్ ప్రొఫెషనల్ సాంబశివరావుతో పాటు వివిధ మండలాల ఎంపీడీవోలు, వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్థక, విద్య, వైద్య, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, హౌసింగ్, ఐసీడీఎస్ తదితర శాఖల అధికారులు, కాన్‌స్టిట్యుయెన్సీ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ (సివిఏపియు) బృందం సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ స్థూల ఉత్పత్తి (జిసిడిపి/జిఎమ్ డిపి), స్థూల విలువ జోడింపు (జీవిఏ), జిల్లా ప్రగతి అంచనాలు (జీడిడిపి) వంటి కీలక ఆర్థిక గణాంకాల ప్రాముఖ్యతపై అధికారులకు అవగాహన కల్పించారు. నియోజకవర్గంలోని సహజ వనరులు, పర్యాటక ప్రాంతాలు, వ్యవసాయం, చిన్నతరహా పరిశ్రమలు, సేవా రంగాల్లో ఉన్న అవకాశాలను గుర్తించి వాటిని సద్వినియోగం చేసుకునేలా సమగ్ర ప్రణాళిక రూపొందించాలని సూచించారు. స్థానికంగా ఉపాధి అవకాశాలను పెంచడం, మౌలిక వసతులను అభివృద్ధి చేయడం, వివిధ రంగాల్లో పెట్టుబడులను ప్రోత్సహించడం ద్వారా మాచర్ల నియోజకవర్గ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర విజన్2047 లక్ష్యాలకు అనుగుణంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాలని సూచించారు.

# నెల్లూరు మైనింగ్‌పై చైనా 'డౌ' పెత్తనం

- ఎంపీ వీపీఆర్ కనుసన్నల్లోనే దోపిడీ
- మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ ఫైర్
- నెల్లూరు జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన పార్టీ పీఏసీ మెంబర్, మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్
- చైనా జాతీయుడితో కలిసి వీపీఆర్ మైనింగ్ సిండికేట్..
- సిండికేట్ దౌర్జన్యంతో రూ.200 కోట్లకు పైగా అక్రమ వసూళ్లు
- మూతపడిన 49 క్వార్ట్జ్ మైన్లు
- రోడ్డున పడ్డ వేలాది కార్మికులు
- దేవాదాయ శాఖ భూముల్లోనూ ఆగని అక్రమ తవ్వకాలు
- ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సమాధానం చెప్పాలి
- నా ఆరోపణలు అబద్ధమైతే సీబీఐ విచారణకు సిద్ధమా?
- మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ డిమాండ్

**నెల్లూరు,ఆగస్టు 31, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

ఆంధ్రప్రదేశ్ మైనింగ్ వ్యవస్థను 'డౌ' అనే ఒక చైనా జాతీయుడు శాసిస్తున్నాడని, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి (వీపీఆర్) అండదండలతోనే ఈ ముఠా దందా నడుస్తోందని వైఎస్సార్సీపీ పీఏసీ మెంబర్, మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ సంచలన ఆరోపణలు చేశారు. నెల్లూరులో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ 'మల్టీ ఎలిమెంట్' కంపెనీకి చెందిన 'డౌ' అనే చైనీయుడు స్థానిక మైనింగ్ సిండికేట్‌ను గుప్పిట్లో పెట్టుకుని దౌర్జన్యాలకు పాల్పడుతున్నాడని మండిపడ్డారు. తమ కంపెనీకే క్వార్ట్జ్ మెటీరియల్ ఇవ్వాలని, లేకపోతే అధికారుల ద్వారా మైన్లు బ్లాక్ చేయిస్తానని లోకల్ మైన్ ఓనర్లను తీవ్రంగా బ్లాక్‌మెయిల్ చేస్తున్నాడని ఆరోపించారు. వీపీఆర్ అండ చూసుకునే ఆ చైనీయుడు ఇంతలా రెచ్చిపోతున్నాడని, అసలు 'డౌ'తో స్థానిక నాయకుడు వీపీఆర్‌కు ఉన్న సంబంధం ఏమిటో ఎంపీ తక్షణమే రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలని అనిల్ కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. ఒక చైనా వ్యక్తి ఇక్కడికొచ్చి మన వ్యవస్థను శాసించడం కచ్చితంగా దేశద్రోహమేనని, ఇది మన దేశ భద్రతకు కూడా ముప్పని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మైనింగ్ రంగంలో దారుణమైన దోపిడీ




జరుగుతోందని అనిల్ కుమార్ యాదవ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

కూటమి నేతల అండతో నడుస్తున్న సిండికేట్ ఆగడాలను ఆధారాలతో సహా బయటపెట్టారు. సంపద సృష్టిస్తానని చెప్పిన చంద్రబాబు, వాస్తవానికి ఉన్న సంపదను ఆవిరి చేసే కార్యక్రమానికి తెరలేపారని విమర్శించారు.

గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో క్వార్ట్జ్ మైనింగ్ ద్వారా ఖజానాకు రూ.55 కోట్లు ఆదాయం వస్తే, నేడు అది కేవలం రూ.11 కోట్లకు పడిపోయిందని గణాంకాలను ప్రదర్శించారు. దీనికి ప్రధాన కారణం మల్టీ ఎలిమెంట్ కంపెనీకి చెందిన డౌ అనే చైనా జాతీయుడు లోకల్ మైనింగ్ వ్యవస్థను శాసించడమేనని ఆరోపించారు. స్థానిక నేత వీపీఆర్ అండదండలతోనే ఈ చైనా వ్యక్తి సిండికేట్ నడుపుతూ, లీగల్ మైన్ ఓనర్ల నుంచి టన్నుకు 8 వేల నుంచి 15 వేల రూపాయల వరకు కప్పం వసూలు చేస్తున్నాడని మండిపడ్డారు. ఫినీ క్వార్ట్జ్ పేరుతో నడుస్తున్న ఈ సిండికేట్ గత రెండేళ్ల వ్యవధిలోనే సుమారు 200 కోట్ల రూపాయలకు పైగా అక్రమ వసూళ్లకు పాల్పడిందని వివరించారు. వీరి దౌర్జన్యాలకు తలొగ్గని కారణంగా జిల్లాలోని 147 లీజుల్లో 49 మైన్లను ఉద్దేశపూర్వకంగా మూసివేయించారని, దీంతో ఒక్కో మండలంలో సుమారు 3 వేల మంది కార్మికులు రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. దేవాదాయ శాఖ మంత్రి కనుసన్నల్లోనే 2000 సంవత్సరాల పురాతనమైన సిద్ధుల కోన ఆస్తులను సైతం వదలకుండా అక్రమంగా ఫెల్స్‌పార్ మైనింగ్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దమ్ముంటే ఈ వ్యవహారంపై సీబీఐ విచారణ జరిపించాలని సవాల్ విసిరిన అనిల్ కుమార్ యాదవ్, చైనా జాతీయుడి ఆగడాలపై కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖకు ఫిర్యాదు చేస్తానని స్పష్టం చేశారు.

**ఆయన ఇంకా ఏం మాట్లాడారంటే..**

**వెన్నుపోటు కూటమి పాలనలో సంపద ఆవిరి:**

ఈ కూటమి ప్రభుత్వంలో మైన్ ఓనర్లు పడుతున్న ఇబ్బందులు, దారుణాలను ఆధారాలతో బయటపెట్టడానికే నేను మళ్లీ మీ ముందుకు వచ్చాను. మేము చాలా సత్యహరిశ్చంద్రులం, అవినీతి రహిత పరిపాలన చేస్తున్నాం అని ఈ కూటమి ప్రభుత్వం చెబుతోంది. సంపద సృష్టిస్తానని చెప్పిన చంద్రబాబు, వాస్తవానికి తన సిండికేట్ ద్వారా ఉన్న సంపదను ఆవిరి చేసే కార్యక్రమం చేస్తున్నారు. జగన్ గారి ప్రభుత్వంలో క్వార్ట్జ్ ద్వారా ప్రభుత్వానికి రూ. 55 కోట్ల ఆదాయం వస్తే, ఈ కూటమి ప్రభుత్వంలో అది కేవలం రూ. 11.99 కోట్లకు పడిపోయింది. ఇది నా దగ్గర ఉన్న ఆర్టీఐ ఆధారాలతో చెబుతున్న వాస్తవం.

**డౌ బ్లాక్ మెయిల్.. రూ. 200 కోట్ల దోపిడీ:**

చైనాకు డిమాండ్ తగ్గి క్వార్ట్జ్ ఎగుమతులు ఆగిపోలేదు. కేవలం సిండికేట్ దురాశ వల్లే ఆదాయం తగ్గింది. అన్నీ లీగల్‌గా ఉన్న మైన్ ఓనర్ల దగ్గరికి వెళ్లి టన్నుకు రూ. 8,000 నుంచి రూ. 15,000 వరకు సిండికేట్ దౌర్జన్యంగా వసూలు చేస్తోంది. గత రెండేళ్ల వ్యవధిలోనే మైన్ ఓనర్లను పిండి, ఈ సిండికేట్ దాదాపు రూ. 200 కోట్లకు పైగా అక్రమంగా వసూలు చేసిన మాట వాస్తవం కాదా అని నేను సూటిగా అడుగుతున్నా. రాష్ట్రవ్యాప్తంగా 147 క్వార్ట్జ్ లీజులు ఉంటే, అందులో కేవలం 98 మాత్రమే ఓపెన్ చేశారు. మిగతా 49 మైన్లను వీరికి కప్పం కట్టలేదన్న ఒకే ఒక్క కారణంతో ఉద్దేశపూర్వకంగా మూసేశారు. కార్మికుల పొట్టకొట్టారు.. దేవుడి మాన్యాలను వదల్లేదు అని తెలిపారు.

**దమ్ముంటే సీబీఐ విచారణకు ఆదేశించండి:**

నేను చెబుతున్నది తప్పైతే దమ్ముంటే సీబీఐ విచారణ వేయండి. ఈ చైనా వాడి ఆగడాలపై కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖకు కచ్చితంగా ఫిర్యాదు చేస్తాను. దౌర్జన్యాలు ఆపకపోతే నా దగ్గర ఉన్న వాట్సాప్ చాట్‌లు, చైనా ట్రిప్ ఫోటోలు, వాయిస్ రికార్డింగ్‌లు అన్నీ బయటపెడతా. ఇప్పటికైనా దోపిడీ ఆపి మైన్ ఓనర్లను ప్రశాంతంగా వ్యాపారం చేసుకోనివ్వండని ప్రభుత్వాన్ని కోరారు.

# అర్జీదారుల సమస్యలను వేగవంతంగా పరిష్కరించండి

- వృద్ధులు, దివ్యాంగుల సమస్యలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించండి
- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా

**నెల్లూరు, ఆగస్టు 31: జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

జిల్లాలోని సుదూర ప్రాంతాల నుంచి తమ సమస్యలు పరిష్కారమవుతాయనే ఆశతో వచ్చే అర్జీదారుల పట్ల అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. ప్రతి అర్జీని క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి అర్జీదారుడు సంతృప్తి చెందే విధంగా నిర్ణీత గడువులోపు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అన్ని శాఖల అధికారులను ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాతో పాటు డిఆర్వో విజయకుమార్, డిసిఓ గుర్రప్ప, మెప్మా, డిఆర్డీఏ, డ్వామా పీడిలు కిరణ్ కుమార్, నాగరాజ కుమారి, శ్రీనివాస ప్రసాద్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ డిప్యూటీ డైరెక్టర్ నాగశేఖర్ తదితరులు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా మాట్లాడుతూ, ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి, పారదర్శకంగా విచారణ నిర్వహించి అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు





తప్పనిసరిగా పరిష్కరించాలని ఆదేశించారు.

పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ, రీ-ఓపెనింగ్‌కు ఆస్కారం లేకుండా నాణ్యతతో సమస్యలను పరిష్కరించాలని సూచించారు.

వృద్ధులు, దివ్యాంగుల సమస్యలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించి మానవతాదృక్పథంతో పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని సూచించారు.

జిల్లాలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మరింతపారదర్శకంగా,సమర్థవంతంగానిర్వహించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సిటిజన్ ఫీడ్‌బ్యాక్ క్యూఆర్ కోడ్ ను అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజా ఫిర్యాదుల పరిష్కార కేంద్రాలు, పౌర సేవా కేంద్రాల్లో తప్పనిసరిగా ప్రదర్శించాలని సూచించారు. ఫిర్యాదుదారులు క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి తమ సమస్యల పరిష్కారంపై ఫీడ్‌బ్యాక్ అందించేలాఅవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ప్రజల నుంచి అందే ఫీడ్‌బ్యాక్‌ను ఎప్పటికప్పుడు పరిశీలించి సేవల నాణ్యతను మరింత మెరుగుపరిచే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన సేవలు అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని కలెక్టర్ తెలిపారు.

పీజీఆర్ఎస్‌కు వచ్చే అర్జీదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జిల్లా యంత్రాంగం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ప్రత్యేక క్యూ లైన్లు, తాగునీటి సదుపాయం, ఉచిత భోజన ఏర్పాట్లు కల్పించింది. రెవెన్యూ సంబంధిత సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయడంతో పాటు, అర్జీదారులకు అవసరమైన ప్రాథమిక వైద్య సేవలు అందుబాటులో ఉండేలా ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులుకు రోడ్డు భద్రత, మహిళల భద్రత, పోక్సో చట్టం, అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.







**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి.**
**సుబ్రహ్మణ్యం. ఆగస్టు.31.**

కృష్ణా జిల్లా ఎస్పీ శ్రీ వి. విద్యాసాగర్ నాయుడు, ఐపీఎస్ ఆదేశాల మేరకు ది. 31.08.2026 న, గుడివాడ డిఎస్పి పి. శ్రీనివాస్ పర్యవేక్షణలో, గుడివాడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ.కే. శ్రీనివాస్ , గుడివాడ విశ్వభారతి స్కూల్ లో "చైతన్యం" ఈ సందర్భంగా చైల్డ్ మారేజ్ యాక్ట్, రాగింగ్ యాక్ట్, గంజాయిమరియు ఇతరమాదకద్రవ్యాల దుష్పరిణామాలు, సైబర్ మోసాలు, డిజిటల్ అరెస్ట్ పేరుతో జరుగుతున్న మోసాలు, అత్యవసర పరిస్థితుల్లో డయల్-112, సైబర్ మోసాల ఫిర్యాదుల కోసం 1930, మాదకద్రవ్యాల సమాచారం కోసం 1972 సేవలపై అవగాహన కల్పించారు.

అలాగే విద్యార్థులుకు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, తమ కుటుంబ సభ్యులను కూడా సైబర్ నేరాల పట్ల చైతన్య పరచాలని, వ్యక్తిగత వివరాలు, ఓ.టి.పి.లు, పాస్‌వర్డ్‌లు ఇతరులతో పంచుకోరాదని, మహిళల భద్రతకు సంబంధించిన సమస్యలు ఎదురైనప్పుడు భయపడకుండా వెంటనే పోలీసులను సంప్రదించాలని సీఐ. కె. శ్రీనివాస్ సూచించారు.

## 'బెల్‌స్టార్ గోల్డ్ లోన్ బ్యాంక్'ను ప్రారంభించిన ఎమ్మెల్యే చిర్రి







**జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి**

ఏలూరు జిల్లా: జీలుగుమిల్లి ప్రధాన కూడలిలోని యాండ్ర కాంప్లెక్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన లి'బెల్‌స్టార్ గోల్డ్ లోన్ బ్యాంక్'లిను పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సోమవారం రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు.

బ్యాంకు ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజుకు బ్యాంకు సిబ్బంది, కూటమి నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన చేసి బ్యాంకు సేవలను ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, జీలుగుమిల్లి ప్రాంత ప్రజలకు ఆర్థిక సేవలు మరింత చేరువ కావడం అభినందనీయమన్నారు. స్థానిక ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని గోల్డ్ లోన్ సేవలను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా బ్యాంకు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.

ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన, నమ్మకమైన సేవలు అందిస్తూ బెల్‌స్టార్ గోల్డ్ లోన్ బ్యాంక్ మంచి పేరు తెచ్చుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. వ్యాపారులు, రైతులు, చిరు ఉద్యోగులు, మధ్యతరగతి కుటుంబాలకు అవసరమైన సమయంలో ఆర్థిక సహకారం అందించడంలో ఇటువంటి సంస్థలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.

జీలుగుమిల్లి ప్రాంతంలో మరిన్ని వ్యాపార, వాణిజ్య సంస్థలు ఏర్పడి స్థానికంగా ఉపాధి, ఆర్థిక అవకాశాలు పెరగాలని కోరుకుంటున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల సంక్షేమం, ప్రాంత అభివృద్ధికి తోడ్పడే ప్రతి కార్యక్రమానికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో బెల్‌స్టార్ గోల్డ్ లోన్ బ్యాంక్ రీజనల్ మేనేజర్ తాణికొండ రాము, సీబీఎం దొడ్డ సాయి కిరణ్, మేనేజర్ ముదిగొండ సుదర్శన్, సిబ్బంది అనూష, వంశీ, అజయ్, లక్ష్మణ్, భార్గవ్, కూటమి నాయకులు రూపా సత్యనారాయణ, చిర్రి నాగరాజు, కుంజా రమేష్, ధనుంజయ్, నాలి శ్రీనివాస్, యాండ్ర శేఖర్, మద్దాల రమేష్, గద్దే సుబ్రహ్మణ్యం, కక్కిరాల శ్రీనివాస్, కూరాకుల రవి తదితరులు పాల్గొన్నారు.

## తీరప్రాంతంలో నిరంతర నిఘా, క్రమం తప్పకుండా గస్తీ నిర్వహించాలని ఆదేశం

### జిల్లా స్థాయి తీర భద్రతా కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల





**నెల్లూరు, ఆగస్టు 31: జన సముద్రం జిల్లా ప్రతినిధి.**

నెల్లూరు జిల్లాలో తీరప్రాంత భద్రతను మరింత పటిష్టం చేసి అక్రమ కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అధికారులను ఆదేశించారు.

సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని తన ఛాంబర్ నందు జిల్లా స్థాయి తీర భద్రతా కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. జిల్లాలో అమలులో ఉన్న తీర భద్రతా ఏర్పాట్లు, తీరప్రాంత నిఘా, గస్తీ నిర్వహణ, మత్స్యకారుల పడవల గుర్తింపు, ధృవీకరణ తదితర అంశాలపై సమావేశంలో సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తీరప్రాంతంలో నిరంతర నిఘా, సమర్థవంతమైన పర్యవేక్షణ కొనసాగించాలని, క్రమం తప్పకుండా గస్తీ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అనుమానాస్పద కదలికలు లేదా కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం లభించిన వెంటనే సంబంధిత శాఖలు, భద్రతా సంస్థలతో పరస్పరం చర్చించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకోవాలన్నారు.

మత్స్యకారుల పడవల గుర్తింపు, ధృవీకరణ ప్రక్రియను పటిష్టంగా అమలు చేయడంతో పాటు, పొరుగు రాష్ట్రాల నుంచి పడవలు అక్రమంగా జిల్లాలోకి ప్రవేశించకుండా అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. తీరప్రాంతంలో ఎలాంటి అక్రమ కార్యకలాపాలకు అవకాశం లేకుండా అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు.

తీర భద్రతకు సంబంధించిన వివిధ శాఖలు, అమలు సంస్థల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయాలని, పరస్పరం సమాచారాన్ని వేగంగా పంచుకుంటూ సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సూచించారు. సమావేశంలో చర్చించిన అంశాలపై అవసరమైన తదుపరి చర్యలు చేపట్టి, తీసుకున్న నిర్ణయాలను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో పోలీస్ శాఖ, కోస్టల్ సెక్యూరిటీ పోలీస్, మత్స్యశాఖ, డీడబ్ల్యుఎంఏ, పంచాయతీరాజ్ శాఖ, కస్టమ్స్ శాఖ, కృష్ణపట్నం పోర్ట్, ఇంటెలిజెన్స్ బ్యూరో, స్టేట్ పోర్ట్స్ శాఖ, ఇండియన్ కోస్ట్ గార్డ్ తదితర శాఖలకు చెందిన అధికారులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

DIPRO, IKPR, NLR స్టేట్ పోర్ట్స్ శాఖ, ఇండియన్ కోస్ట్ గార్డ్ తదితర శాఖలకు చెందిన అధికారులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా మొక్కల నాటే కార్యక్రమం

**జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,ఆగస్టు 31**

ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొక్కల నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ఆవరణలో ఎర్రచందనం, కరివేపాకు, మామిడి తదితర వివిధ రకాల మొక్కలను నాటారు. పచ్చదనం పెంపొందించడం, పర్యావరణ పరిరక్షణపై విద్యార్థుల్లో అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా . న్.శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. కళాశాల పూర్వ విద్యార్థులసభ్యులసహకారంతోమొక్కలను సమకూర్చారు. ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ మరియు కళాశాల పూర్వ విద్యార్థి ఏనుగుల చైతన్య మురళి గారి సహకారంతో కూడా మొక్కలను పంపించడం జరిగింది.

ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా శ్రీనివాసరావు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ద్వారా పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని అన్నారు. కళాశాల ఆవరణను మరింత పచ్చదనంతో తీర్చిదిద్దేందుకు ఇలాంటి కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు.



ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కేవల్ కృష్ణ రావు , సీనియర్ సీనియర్ లెక్చరర్ వల్లినాథ్ , కళాశాల విద్యార్థులు, పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు వెంకటేశ్వర రెడ్డి, పి.వి. రమణ, ఎ. శ్రీనివాసరావు, గోంతిన రమేష్ నాయుడు, పి.డి. రామకృష్ణ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉత్సాహంగా మొక్కలు నాటి, వాటి సంరక్షణ బాధ్యతను తీసుకోవడానికి ముందుకు వచ్చారు. ఈ కార్యక్రమం కళాశాల ఆవరణలో పచ్చదనాన్ని పెంపొందించడంతో పాటు విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణ పట్ల బాధ్యతను పెంచింది.

## గుడివాడ అగ్నిమాపక శాఖకు రూ.75 లక్షల విలువైన అడ్వాన్స్ వాటర్ టెండర్ ఫైర్ వాహనం...నూతన వాహనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

**- అద్దేపల్లి కాంప్లెక్స్ ప్రమాద సమయంలో ఎదురైన ఇబ్బందులను గమనించి అదనపు వాహనం కోసం కృషి చేసిన ఎమ్మెల్యే రాము....**

**- ప్రాణాలను లెక్కచేయకుండా సేవలందిస్తున్న ఫైర్ సిబ్బంది సేవలను అభినందించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము**

**- అత్యవసర సమయాల్లో ప్రతి ఒక్కరూ 112కు సమాచారం ఇవ్వాలి....**

**- ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణలో అగ్నిమాపక శాఖ కీలక పాత్ర...**

**- పి-4 ద్వారా అగ్నిమాపక శాఖకు మరిన్ని వనరులు సమకూరేలా కృషి చేస్తా....**



**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. ఆగస్టు.31.**

గుడివాడ అగ్నిమాపక శాఖ కార్యాలయానికి నూతనంగా మంజూరైన రూ.75 లక్షల విలువైన అడ్వాన్స్ వాటర్ టెండర్ ఫైర్ వాహనం సోమవారం అందుబాటులోకి వచ్చింది. నూతన వాహనాన్ని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ప్రారంభించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక శాఖ సిబ్బంది ఎమ్మెల్యే రాముకు ఘన స్వాగతం పలికారు.

ముందుగా అడ్వాన్స్ ఫైర్ వాహనం పనితీరు, ప్రత్యేకతలను అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ జై ఆంజనేయులు ఎమ్మెల్యే రాముకు వివరించారు. అనంతరం అగ్ని ప్రమాదాలు, ప్రకృతి విపత్తులు, ఇతర అత్యవసర పరిస్థితుల్లో అగ్నిమాపక సిబ్బంది వినియోగించే వివిధ యంత్ర పరికరాల పనితీరును స్వయంగా ప్రదర్శించి చూపించారు.

వివిధ ప్రమాద ఘటనలు, ప్రకృతి విపత్తుల సమయంలో గుడివాడ అగ్నిమాపక శాఖ సిబ్బంది చేపట్టిన రెస్క్యూ ఆపరేషన్లకు సంబంధించిన ఫోటో ప్రదర్శనను ఎమ్మెల్యే రాము తిలకించారు.

ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రమాద సమయాల్లో ప్రజలను రక్షించేందుకు అగ్నిమాపక సిబ్బంది చేస్తున్న సేవలను కొనియాడుతూ ఎమ్మెల్యే రాము వారిని అభినందించారు.

అనంతరం అగ్నిమాపక శాఖ కార్యాలయ ప్రాంగణంలో ఎమ్మెల్యే రాము మొక్కలు నాటారు. ఏడీఎఫ్ఓ జై ఆంజనేయులుతో కలిసి ప్రభుత్వం అందించిన గమ్ బూట్స్, హెల్మెట్లను అగ్నిమాపక శాఖ సిబ్బందికి అందజేశారు. అనంతరం నూతన అడ్వాన్స్ ఫైర్ వాహనం డెమో ప్రదర్శనను ఎమ్మెల్యే రాముతో పాటు కూటమి నాయకులు తిలకించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ... ప్రజల ప్రాణాలు, ఆస్తులను రక్షించడంలో అగ్నిమాపక శాఖ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఏదైనా అత్యవసర పరిస్థితి ఎదురైనప్పుడు ముందుగా స్పందించే శాఖల్లో అగ్నిమాపక శాఖ ముందు వరుసలో ఉంటుందని, తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఫైర్ సిబ్బందిఅందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. అగ్ని ప్రమాదాలు, రోడ్డు ప్రమాదాలు, భవనాల ప్రమాదాలు, ప్రకృతి విపత్తులు వంటి అనేక సందర్భాల్లో అగ్నిమాపక సిబ్బంది తక్షణమే స్పందించి రెస్క్యూ ఆపరేషన్లు నిర్వహించి ప్రజలకు అందించే సహాయం ఎనలేనిదని కొనియాడారు.

ప్రమాదం జరిగిన సమయంలో ఒక్కో నిమిషం ఎంతో విలువైనదని, సమాచారం అందిన వెంటనే వేగంగా స్పందించడం వల్ల ప్రాణనష్టం, ఆస్తి నష్టాన్ని గణనీయంగా తగ్గించే అవకాశం ఉంటుందన్నారు.

అత్యవసర పరిస్థితుల్లో దేశవ్యాప్తంగా ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాల్సిన నెంబర్ 112 అని ఎమ్మెల్యే రాము సూచించారు. ఆపత్కర పరిస్థితుల్లో 112కు సమాచారం అందిస్తే పోలీస్, అగ్నిమాపక, వైద్య తదితర అత్యవసర సేవలను సమన్వయంతో అందించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రజలు అత్యవసర నంబర్లపై అవగాహన కలిగి ఉండాలని కోరారు.

గుడివాడ అగ్నిమాపక శాఖకు ఇప్పటికే మంచి యంత్ర సామాగ్రి అందుబాటులో ఉందని, అయితే పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా మరింత ఆధునిక పరికరాలు అవసరమని ఎమ్మెల్యే రాము అన్నారు. శాఖ నుంచి అవసరమైన అదనపు యంత్ర సామాగ్రి వివరాలతో కూడిన నివేదికలను పరిశీలించి, పి-4 ద్వారా అందుబాటులో ఉన్న వనరులతో సాధ్యమైనంత మేరకు వనరుల కొరతను తీర్చేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

గుడివాడలో అగ్నిమాపక శాఖకు మరో అధునాతన వాహనం అందుబాటులోకి రావడం వల్ల అత్యవసర పరిస్థితుల్లో స్పందించే సామర్థ్యం మరింత పెరుగుతుందని ఎమ్మెల్యే రాము తెలిపారు.

పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల్లో ప్రమాదాలు సంభవించినప్పుడు తక్కువ సమయంలో సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టేందుకు ఈ వాహనం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.

అనంతరం అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ జై ఆంజనేయులు మాట్లాడుతూ... ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సూచనలు, కృషి ఫలితంగానే గుడివాడకు ఈ అధునాతన ఫైర్ వాహనం అందుబాటులోకి వచ్చిందన్నారు. ఇటీవల అద్దేపల్లి కాంప్లెక్స్‌లో జరిగిన ప్రమాద సమయంలో గుడివాడలో ఒకే ఫైర్ వాహనం ఉండటంతో ఎదురైన ఇబ్బందులను ఎమ్మెల్యే రాము ప్రత్యక్షంగా గమనించారని తెలిపారు.

అదే సమయంలో గుడివాడకు అదనంగా మరో ఫైర్ వాహనం అవసరమని ఎమ్మెల్యే రాము సూచించారని, ఆయన చొరవతో ప్రభుత్వం నుంచి నూతన వాహనం మంజూరైందన్నారు. ఐదువేల లీటర్ల నీటి సామర్థ్యంతో పాటు అనేక ప్రత్యేకతలు కలిగిన ఈ అడ్వాన్స్ వాహనం అందుబాటులోకి రావడంతో గుడివాడ అగ్నిమాపక శాఖ సామర్థ్యం మరింత పెరిగిందని జై ఆంజనేయులు తెలిపారు.

కొత్త వాహనం అందుబాటులోకి రావడంతో గుడివాడలోనే కాకుండా పరిసర ప్రాంతాల్లో సంభవించే అగ్ని ప్రమాదాలు, అత్యవసర ఘటనల్లో కూడా మరింత వేగంగా, సమర్థవంతంగా సహాయక చర్యలు చేపట్టేందుకు అవకాశం ఏర్పడిందన్నారు. ఇప్పుడు ఉన్న వాహనం కంటే ఈ అడ్వాన్స్ వాహనం రెండింతల అదనపు శక్తితో పనిచేస్తుందని ఆంజనేయులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ లీడింగ్ ఫైర్ మ్యాన్ యోగానంద్, ఐఎఫ్ లు బివిడి ప్రసాద్, వై ఎల్ కుమార్ ,గోవర్ధన్ రెడ్డి, గుడివాడ జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, గుడివాడ టిడిపి అధ్యక్షుడు పంద్రాజు సాంబశివరావు, రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళి, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు,పోలాసి ఉమా, బొంబాయి శ్రీను, పొట్లూరి కృష్ణారావు, కంచనపల్లి సుబ్రమణ్యం, బ్రహ్మయ్య,కోడూరు ప్రభు, గడ్డం ప్రకాష్ దాస్, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

## గురువు అంటే పాఠం చెప్పేవారు మాత్రమే కాదు..

**- జీవితాన్ని నేర్పే తీర్చి దిద్దే మార్గదర్శి**
**- నిదర్శనం చల్లా వెంకట ఆదినారాయణ**
**- ఎంఈఓ శామ్యూల్ జాన్**

**మొగల్తూరు ఆగస్టు 31 జనసముద్రం ప్రతినిధి ధనంజయ్**

ఉదయం మొదలయ్యేది పాఠశాలతో.. రోజు ముగిసేది విద్యార్థుల భవిష్యత్తుపై ఆలోచనలతో.. ఉపాధ్యాయుడి జీవితం సాధారణ ఉద్యోగంలా కనిపించినా.. దాని వెనుక ఎంతో బాధ్యత దాగి ఉంటుంది. తరగతి గదిలో పాఠాలు చెప్పడం మాత్రమే కాకుండా, ప్రతి విద్యార్థిలోని ప్రతిభను గుర్తించి, వారి భవిష్యత్తుకు సరైన దిశ చూపించడం ఉపాధ్యాయుడి ప్రధాన బాధ్యత. విద్యార్థుల విజయాన్ని తన విజయంగా భావించే అరుదైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి. ఒక విద్యార్థి మంచి స్థాయికి ఎదిగినప్పుడు.. ఆ విజయానికి తన బోధన కూడా కొంత కారణమైందనే సంతృప్తి గురువుకు దక్కుతుంది.

సమయపాలన.. ఆరోగ్యకరమైన జీవనశైలి ఉపాధ్యాయుడికి సమయపాలన ఎంతో ముఖ్యం. ఉదయాన్నే పాఠశాలకు చేరుకోవడం, తరగతులకు సిద్ధం కావడం, విద్యార్థుల సందేహాలను నివృత్తి చేయడం, పాఠ్య ప్రణాళికను రూపొందించడం వంటి పనులతో రోజు బిజీగా సాగుతుంది. ఇంత బిజీ షెడ్యూల్‌లోనూ ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టడం అవసరం. తగిన నిద్ర, సమతుల ఆహారం, రోజువారీ వ్యాయామం, ఒత్తిడిని తగ్గించే అలవాట్లు ఉపాధ్యాయుడి జీవనశైలిలో భాగం కావాలి.

విద్యార్థులతో అనుబంధమే ప్రత్యేకం ఉపాధ్యాయుడి జీవనశైలిలో విద్యార్థులతో అనుబంధం ప్రత్యేకమైనది. కేవలం మార్కుల కోసం కాకుండా.. విద్యార్థి వ్యక్తిత్వ వికాసం కోసం పనిచేసే గురువు ఎప్పటికీ గుర్తుండిపోతారు.





ఈ జాబితాలో చల్లా వెంకట ఆదినారాయణ మాస్టర్ సరిగ్గా సరితూగుతారని మొగల్తూరు ఎంఈఓ 2 సామ్యూల్ జాన్ అన్నారు. నేను వద్ద విద్యాబుద్ధులు పొందిన ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలను అధిరోహించారని భవిష్యత్తులో మీరు కూడా ఉన్నత స్థాయిలో నిలవాలని ఎంఈఓ ఆకాంక్షించారు. ఆదినారాయణ మాస్టర్ కమిట్మెంట్ ఉన్న వ్యక్తిని ఏదైనా అనుకుంటే సాధించేవరకు వెనక్కి తగ్గరని అన్నారు. ఈయన సేవలు లైన్స్ క్లబ్ సేవలకు సమానంగా ఉన్నాయని గుంటపల్లవ పాలెం ప్రాథమిక పాఠశాల లో జరిగిన ఆదినారాయణ మాస్టర్ పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఒక మంచి మాట.ఒక చిన్న ప్రోత్సాహం.ఒక సరైన సలహా. విద్యార్థి జీవితాన్ని



మార్చగలవు. అందుకే ఉపాధ్యాయుడు పాఠాలు చెప్పేవారు మాత్రమే కాదు.. జీవిత పాఠాలు నేర్పే మార్గదర్శి. తరతరాల భవిష్యత్తును తీర్చిదిద్దే ఈ వృత్తి నిజంగా ఒక జీవనశైలి ఒక బాధ్యత ఒక సేవ. అని కార్యక్రమానికి హాజరైన ఉపాధ్యాయులు అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విచ్చేసిన ఉపాధ్యాయులకు ఆదినారాయణ మాస్టర్ రిటర్న్ గిఫ్ట్ బహుకరించడం ప్రాధాన్యత సంతరించుకుంది. అనంతరం ఆదినారాయణ మాట్లాడుతూ మాస్టర్ మాట్లాడుతూ నాకు సేవ చేసే అలవాటు ఉంది కానీ ఇతరులతో సేవ చేయించుకోవడం తనకు చిన్నప్పటి నుంచి ఇష్టం ఉండదని అందువల్ల ఈ కార్యక్రమానికి ఎవరిని పిలవలేదని పేర్కొన్నారు. అలాగే విద్యార్థులు బాగా చదివి భవిష్యత్తులో ఉన్నతమైన స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొల్లాటి ధనుంజయరావు, స్కూల్ ఎస్ఎంసి చైర్మన్, కొల్లాటి ఏడుకొండలు గ్రామ పెద్ద, స్కూల్ హెడ్ మాస్టర్ పెంకే త్రినాధరావు, గుడాల తాతారావు ప్రధాన కార్యదర్శి, ఆనంద్, లక్ష్మణ్ కుమార్, మదన్ మోహన్, బాల బాలాజీ, వినాయక, డీఈవో కాశీ విశ్వేశ్వర రావు, సూర్య ప్రకాష్, సీతారత్నం అంగన్వాడి టీచర్, దివ్యకృప విద్యార్థులు తల్లిదండ్రులు స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్టు వాకా రమేష్ హఠాన్మరణంపై ఎమ్మెల్యే సోమిరెడ్డి దిగ్భ్రాంతి..!!

**నెల్లూరు, ఆగస్టు 31, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

రోడ్డు ప్రమాదంలో మనుబోలు యాక్ట్ రిపోర్టర్ వాకా రమేష్ దుర్మరణం మనుబోలు నుంచి సొంతూరు గ్రామమై న రామదాసుకండ్రిగకు వెళు తుండగా రోడ్డు ప్రమాదానికి గురవడంపై తీవ్ర విచారం వ్యక్తం చేసిన సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి.ఎప్పుడూ నవ్వుతూ కనిపించే రమేష్ చిన్నవయస్సులో కానరాని లోకాలకు చేరడం బాధాకరం ఆయన అన్నారు.వార్తల సేకరణలో ఎంతో ఉత్సాహంగా పనిచేసే రమేష్ మనమధ్య లేకపోవడం జీర్ణించుకోలేని విషయమాని. అలాగే రమేష్ ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబసభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నానమన్నారు






## సమగ్ర గ్రామాభివృద్దే కూటమి ప్రభుత్వ ధ్యేయం..!
## -ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి





**జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,ఆగస్టు 31**

సమగ్ర గ్రామాభివృద్దే కూటమి ప్రభుత్వ ధ్యేయమని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి పునరుద్ఘాటించారు. సోమవారం మండల పరిధిలోని చిన పర్లపాయ తండా నందు రూ.32 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా అధికారులు సేవలు అందించాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో పల్లెలన్నీ గ్రామ స్వరాజ్యం వైపు అడుగులు పడుతున్నాయని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కళ్లం రామాంజిరెడ్డి, కుర్రిశివారెడ్డి,నర్రా గుర్వారెడ్డి, సంజీవరెడ్డి, ముప్పళ్ళ శ్రీనివాసరావు, కొర్ర రవింద్రనాయక్ , వడితె కొండా నాయక్, కొర్ర బాలు నాయక్, వడితె ధనుంజయ నాయక్,కొర్రమంగ్యా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు కానిస్టేబుళ్ల పై సస్పెన్షన్ వేటు

**జనసముద్రంన్యూస్, మాచర్ల టౌన్, ఆగష్టు 31;**

విదేశీయుడి పాస్పోర్ట్ పునరుద్ధరణకు రూ.5 లక్షలు డిమాండ్ చేసిన వ్యవహారంలో ఇద్దరు కానిస్టేబుళ్లను ఉన్న తాధికారులు సస్పెండ్ చేశారు. మాచర్లలో బంగ్లాదేశ్ దేశానికి చెందిన వ్యక్తి పాస్ ఫోర్ట్ గడువు ముగియడంతో పునరుద్ధరణకు దరఖాస్తు చేసుకున్నారు. కానిస్టేబుల్స్ డబ్బులు తీసుకున్నట్లు బాధితుడు ఉన్నతాధికారుల విచార ణలో తెలిపారు. దీంతో మాచర్లలో పనిచేస్తున్న ప్రత్యేక విభాగానికి చెందిన కానిస్టేబుల్ తో పాటు జిల్లా కార్యాలయంలో అతనికి సహకరించిన మరో కానిస్టేబుల్ను సస్పెండ్ చేస్తూ అధికారులు చర్యలు తీసుకున్నారు.

మాచర్ల కానిస్టేబుల్ పై ఇదివరకే ఉన్న అవినీతి ఆరోపణలతో పాటు వైకాపా నాయకులకు పోలీసు శాఖకు చెందిన సమాచారాన్ని చేరవేశారన్న దానిపై కూడా విచారిస్తున్నారు.

## ఇద్దరు కానిస్టేబుళ్ల పై సస్పెన్షన్ వేటు

**జనసముద్రంన్యూస్, మాచర్ల టౌన్, ఆగష్టు 31;**

విదేశీయుడి పాస్పోర్ట్ పునరుద్ధరణకు రూ.5 లక్షలు డిమాండ్ చేసిన వ్యవహారంలో ఇద్దరు కానిస్టేబుళ్లను ఉన్న తాధికారులు సస్పెండ్ చేశారు. మాచర్లలో బంగ్లాదేశ్ దేశానికి చెందిన వ్యక్తి పాస్ ఫోర్ట్ గడువు ముగియడంతో పునరుద్ధరణకు దరఖాస్తు చేసుకున్నారు. కానిస్టేబుల్స్ డబ్బులు తీసుకున్నట్లు బాధితుడు ఉన్నతాధికారుల విచార ణలో తెలిపారు. దీంతో మాచర్లలో పనిచేస్తున్న ప్రత్యేక విభాగానికి చెందిన కానిస్టేబుల్ తో పాటు జిల్లా కార్యాలయంలో అతనికి సహకరించిన మరో కానిస్టేబుల్ను సస్పెండ్ చేస్తూ అధికారులు చర్యలు తీసుకున్నారు. మాచర్ల కానిస్టేబుల్ పై ఇదివరకే ఉన్న అవినీతి ఆరోపణలతో పాటు వైకాపా నాయకులకు పోలీసు శాఖకు చెందిన సమాచారాన్ని చేరవేశారన్న దానిపై కూడా విచారిస్తున్నారు.

## సమగ్ర గ్రామాభివృద్దే కూటమి ప్రభుత్వ ధ్యేయం..!
## -ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, వెల్దుర్తి మండలం, ఆగష్టు 31:**

సమగ్ర గ్రామాభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయమని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి పునరుద్ఘాటించారు. సోమవారం వెల్దుర్తి మండల పరిధిలోని చినపర్లపాయి తండా నందు రూ.32 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా అధికారులు సేవలు అందించాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో పల్లెలన్నీ గ్రామ స్వరాజ్యం వైపు అడుగులు పడుతున్నాయని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కళ్ళం రామాంజిరెడ్డి, కుర్రి శివారెడ్డి, నర్రా గురవారెడ్డి, సంజీవరెడ్డి, ముప్పాళ్ళ శ్రీనివాసరావు, కొర్ర రవింద్రనాయక్ , వడితె కొండా నాయక్, కొర్ర బాలు నాయక్, వడితె ధనుంజయ నాయక్, కొర్ర మంగ్యా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## విద్య లేకపోతే మనిషికి మనుగడే లేదు :
## కార్డ్స్ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ తాళ్లూరి అమర్నాథ్

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, ఆగష్టు 31;**






విద్య ద్వారానే సమాజం స్థాపించ వచ్చునని, నేటి పోటీ ప్రపంచంలో విద్య లేకపోతే మనుగడ లేదని కార్డ్స్ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ తాళ్లూరి అమర్నాథ్ అన్నారు. కార్డ్స్ సంస్థ బాలబాట శాఖ ఆధ్వర్యంలో మాచర్ల వెలుగు ఆఫీసులో ఏర్పాటు చేసిన బాలబాట డివోల శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా వచ్చి మాట్లాడారు.

మరో అతిథి, జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ కుక్కమూడి ప్రసాద్ మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే నాయకత్వం లక్షణాలు అలవర్చుకొని భారతదేశానికి మంచి పౌరుడిగా ఎదగాలని ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయుట కార్డ్స్ సంస్థ అభినందనీయమని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమానికి బాపట్ల డిడి సువర్ణ రాజు, గుంటూరు కార్డ్స్ సంస్థ డిగ్రీ కాలేజీ ఎకనామిక్ లెక్చరర్ ఆదేయ్య తదితరులు హాజరై మాట్లాడారు. అనంతరం 10 రకాల కూరగాయల విత్తనాలు డిఓలకు పంపిణీ చేశారు.

బాలబాట డిఓ లతో డ్రిల్ చేయించి బాలబాట ప్రతిజ్ఞ చేసి ఈ కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో బాలబాట ఆర్ సి ఓ పేరుపోగు ప్రసాదరావు, మాచర్ల బాలబాట ఎస్ సి ఓ కుక్కమూడి యాకోబు,రెంటచింతల ఏ సి ఓ కటికల రవి మరియు డి వో లు (డెవలప్మెంట్ ఆర్గనైజర్స్) తదితరులు పాల్గొన్నారు అనంతరం. 36 మంది డిఓలకు ప్రొవిజన్స్ పంపిణీ చేశారు.

## చింతరాజు పల్లె పంచాయతీ కార్యదర్శి పై తీసుకోవాలని ఎంపీడీవోకు ఫిర్యాదు



**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఆగస్టు 31:**

ఒంటిమిట్ట మండలం చింతరాసుపల్లె పంచాయతీ కార్యదర్శి పై చర్య తీసుకోవాలని ఒంటిమిట్ట ఎంపీడీవో సుజాతమ్మకు జడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి టిడిపి నేత బొబ్బిలి రాయుడు సోమవారం ఫిర్యాదు చేశారు

. చింతరాజు పల్లె పంచాయతీ కార్యదర్శి సెలవు పెట్టకుండా విధులకు దుమ్మా కొడుతున్నారని తెలియజేశారు. అంతేగాక గతంలో కూడా అనేక పర్యాయాలు విధులకు డుమ్మా కొడుతున్నాడని ఆరోపించారు. చింతరాజు పల్లె పంచాయతీ కార్యదర్శి పై చర్య తీసుకోవాలని కోరారు. ఈ మేరకు ఎంపీడీవో సుజాతమ్మ జిల్లా పంచాయతీ అధికారి కి చింతరాజు పల్లె కార్యదర్శి పై చర్య తీసుకోవాలని సిపార్సు చేశారు.

## గుడివాడ శ్రీ వేణుగోపాల స్వామివారి ఆలయంలో కృష్ణాష్టమి వేడుకలు....
## ఉత్సవాల ఆహ్వాన పత్రికలు ఆవిష్కరించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. ఆగస్టు.31.**

ఉత్సవ ఏర్పాట్లను ఎమ్మెల్యే రాముకు వివరించిన...
ఆలయ ధర్మకర్తల కమిటీ
ప్రజలందరిపై కృష్ణ భగవాన్ కరుణ కటాక్షాలు ఉండాలి...
భక్తులందరికీ ముందస్తు కృష్ణాష్టమి శుభాకాంక్షలు...
ఆధ్యాత్మిక కార్యక్రమాలకు సంపూర్ణ సహకారం అందిస్తాం....

ప్రజలందరిపై కృష్ణ భగవానుని కరుణాకటాక్షాలు ఉండాలని, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆకాంక్షించారు. కృష్ణాష్టమి వేడుకలను ప్రతి ఒక్కరు సంతోషంగా జరుపుకోవాలని పేర్కొన్న ఎమ్మెల్యే రాము ముందస్తు కృష్ణాష్టమి శుభాకాంక్షలు చెప్పారు. గుడివాడ పట్టణంలోని అత్యంత ప్రాచీనమైన గీత భవన్ రోడ్డులోని శ్రీ వేణుగోపాల స్వామివారి దేవస్థానంలో సెప్టెంబర్ 4వ తేదీన నిర్వహించనున్న శ్రీ కృష్ణాష్టమి ఉత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆవిష్కరించారు.

రాజేంద్రనగర్‌లోని తన స్వగృహంలో సోమవారం ఉదయం జరిగిన కార్యక్రమంలో ఆలయ చైర్మన్ అంగడాల సతీష్, కమిటీ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే రాము ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించారు.



ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ అంగడాల సతీష్, కమిటీ సభ్యులు శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా నిర్వహించనున్న ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, ఉత్సవ ఏర్పాట్ల వివరాలను ఎమ్మెల్యే రాముకు వివరించారు.

**అనంతరంఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ..**

గుడులకు నిలయమైన గుడివాడలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు, దేవాలయ ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు తన సంపూర్ణ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు.

శ్రీకృష్ణుడి జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహించే శ్రీ కృష్ణాష్టమి వేడుకలు భక్తుల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు, మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో ఎంతో ప్రాధాన్యత కలిగి ఉన్నాయని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు.

పురాతన ఆలయాల పరిరక్షణతో పాటు దేవాలయాల్లో ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత పెంపొందించేందుకు అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీ వేణుగోపాలస్వామివారిఆశీస్సులుపొందాలని ఎమ్మెల్యే రాము ఆకాంక్షించారు.

ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ చైర్మన్ అంగడాల సతీష్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కందుల వేణుగోపాలరావు , శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థాన కమిటీ చైర్మన్ లింగం చిట్టిబాబు, ధర్మకర్తల కమిటీ సభ్యులు కాజ శ్రీనివాస్,కొల్లిపర ఆంజనేయులు,మరీదు సీతారామయ్య,పతకమూరి శాంతి,మునగ దుర్గాపద్మజ,మానేపల్లి నాగమణి, దిల్లాన్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు జనసేన శ్రేణులు సమాయత్తం
## అనంతగిరిలో జనసేన పార్టీ విస్తృత స్థాయి సమావేశం









**అనంతగిరి జనసముద్రం న్యూస్ ఆగస్టు 31**

స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని అనంతగిరి మండల జనసేన పార్టీ విస్తృత స్థాయి సమావేశం సోమవారం మండల కేంద్రంలో జరిగింది. జనసేన పార్టీ అనంతగిరి మండల అధ్యక్షుడు చిట్టం మురళి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి అరకు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి చెట్టి చిరంజీవి ముఖ్యఅతిథిగా హాజరై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన పార్టీ బలమైన ఫలితాలు సాధించే విధంగా ఇప్పటి నుంచే గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయాలని సమావేశంలో నాయకులు, కార్యకర్తలకు సూచించారు. ప్రతి పంచాయతీలో పార్టీ పరిస్థితిని సమీక్షిస్తూ, గ్రామస్థాయిలో ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషిచేయాలనిఇన్చార్జిచెట్టిచిరంజీవి పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా చెట్టి చిరంజీవి మాట్లాడుతూ.. జనసేన పార్టీ బలోపేతం అనేది కేవలం మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించడం ద్వారా కాకుండా ప్రతి గ్రామంలో పార్టీ కార్యకర్తలు ప్రజల మధ్య నిరంతరం ఉండటం ద్వారా సాధ్యమవుతుందని అన్నారు. ప్రతి పంచాయతీలో పార్టీకి బలమైన నాయకత్వాన్ని ఏర్పాటు చేసి, గ్రామస్థాయి సమస్యలను గుర్తించి వాటిపై ప్రజల తరఫున పోరాటం చేయాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ప్రతినాయకుడు, కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. పార్టీ కార్యక్రమాలను ప్రతి గ్రామానికి తీసుకెళ్లడంతో పాటు, జనసేన సిద్ధాంతాలను ప్రజలకు వివరించాలని చెప్పారు.

మండల అధ్యక్షుడు చిట్టం మురళి మాట్లాడుతూ.. అనంతగిరి మండలంలోని ప్రతి పంచాయతీలో జనసేన పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. పార్టీ కోసం కష్టపడుతున్న ప్రతి కార్యకర్తకు జనసేన పార్టీ ఎప్పటికీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. గ్రామస్థాయి నుంచి పార్టీ కోసం నిరంతరం పనిచేస్తున్న నాయకులు, కార్యకర్తల కృషిని గుర్తించి వారికి తగిన ప్రాధాన్యత కల్పించేందుకు కృషి చేస్తామని చెప్పారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి పంచాయతీ నుంచి జనసేన పార్టీ తరఫున సర్పంచ్, ఎంపీటీసీ స్థానాల్లో పోటీ చేసేందుకు ఆసక్తి ఉన్న నాయకులు ముందుకు రావాలని చిట్టం మురళి పిలుపునిచ్చారు. పార్టీ కోసం కష్టపడుతున్న నాయకులు ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధంగా ఉండాలని, గ్రామాల్లో పార్టీకి ఉన్న బలాన్ని మరింత పెంచేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని సూచించారు.

“ప్రతి గ్రామం మనదే.. ప్రతి పంచాయతీలో జనసేన జెండా బలంగా ఎగరాలి. పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుంది” అని మురళి పేర్కొన్నారు. నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయం పెంచుకుని రాబోయే ఎన్నికలకు పటిష్టమైన కార్యాచరణతో ముందుకు సాగాలని అన్నారు.

అలాగే ప్రతి పంచాయతీలో స్థానిక పరిస్థితులు, ప్రజల సమస్యలు, పార్టీ బలాబలాలను అంచనా వేసుకుని ఎన్నికల వ్యూహాన్ని రూపొందించాలని సమావేశంలో చర్చించారు. గ్రామస్థాయి నాయకత్వాన్ని బలోపేతం చేయడం, యువతను పార్టీ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయడం, మహిళా నాయకత్వాన్ని ప్రోత్సహించడం వంటి అంశాలపై కూడా నాయకులు చర్చించారు.

ఈ సమావేశానికి మండల ఉపాధ్యక్షులు కొర్ర ప్రవీణ్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి మంగళ, మండల కార్యదర్శి లక్ష్మణ్, వీర మహిళ రత్నప్రియ, కార్యదర్శి బుజ్జిబాబుతో పాటు వివిధ పంచాయతీలకు చెందిన జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని అనంతగిరి మండలంలోని ప్రతి పంచాయతీలో జనసేన పార్టీకి బలమైన పునాది ఏర్పాటు చేయాలని నాయకులు నిర్ణయించారు. గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు ప్రతి నాయకుడు, కార్యకర్త సమన్వయంతో పనిచేస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించవచ్చని నాయకులు పేర్కొన్నారు.

ఈ సమావేశంతో అనంతగిరి మండల జనసేన పార్టీ శ్రేణుల్లో ఎన్నికల ఉత్సాహం నెలకొంది. రాబోయే రోజుల్లో ప్రతి పంచాయతీలో సమావేశాలు నిర్వహించి పార్టీని ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లాలని నాయకులు నిర్ణయించారు.

## ప్రయాణికుల సమస్యలను పరిష్కరించాలి : మాచర్ల ఆర్టీసీ డిఎం కు డాక్టర్ కుక్కమూడి ప్రసాద్ విజ్ఞప్తి

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, ఆగష్టు 31:**

మాచర్ల డిపో పరిధిలో ప్రయాణికులకు, బస్సు సర్వీసులకు సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని పల్నాడు జిల్లా ఎస్సీ, ఎస్టీ, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ మరియు దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కుకుమూడి ప్రసాద్ మరియు ప్రజా సంఘాల నాయకులు మాచర్ల డిపో మేనేజర్ సుచరిత మార్గరైట్ విజ్ఞప్తి చేశారు. సోమవారం మాచర్ల పట్టణంలోని డిఎం కార్యాలయంలో ఆమెను ప్రసాద్ మరియు ప్రజా సంఘ నాయకులు కలిసి ప్రయాణికుల సమస్యలపై ఆమెకు వినతి పత్రాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ నిర్ణీత స్టాపింగ్ స్టేజీలలో బస్సు డ్రైవర్లు బస్సులను ఆపడం లేదని ,ఆపే విధంగా చూడాలని ,సమయపాలన పాటించకుండా ఆలస్యంగా బస్సులను నడపడం జరుగుతుందని,కండక్టర్స్ డ్రైవర్స్ ప్రయాణికులతో ముఖ్యంగా మహిళలు, వృద్ధులు మరియు విద్యార్థులతోదురుసుగాప్రవర్తించడంజరుగుతుందని , టికెట్ తీసుకున్న తర్వాత ఇవ్వవలసిన చిల్లర టిక్కెట్ మీద రాయడం లేదని, రాసే విధంగా చూడాలని, కొన్ని బస్సుల కండిషన్ సరిగా ఉండటం లేదని, కిటికీలు,సీట్లు విరిగిపోవడం, బస్





సీలింగ్ లీకేజీలు కావడం వల్ల వర్షాలు పడినప్పుడు ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని ,వారికి రక్షణ ఉండటం లేదని బస్సులోపల శుభ్రత ఉండటం లేదని ,అలాగే బస్టాండ్లలో ప్లాట్ ఫారంలు,మరుగుదొడ్లు,అపరిశుభ్రంగాఉంటున్నాయని ,బస్టాండ్ లోపల ఉండే క్యాంటీన్లు, దుకాణాలలో ఎమ్మార్పీ ధరలకంటే ఎక్కువ రేట్లకు వస్తువులను దుకాణదారులు అమ్మడం జరుగుతుందని, వీటివల్ల ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులకు పడుతున్నారని , కొన్ని సందర్భాలలో డ్రైవర్లు బస్టాపుల వద్ద బస్సులు ఆపకపోవడం వల్ల ప్రయాణికులు ప్రమాదాలు గురికావడం జరుగుతుందని సమస్యలు పరిష్కరించాలని ప్రసాద్ ఆమెను కోరారు.

అలాగే మాచర్ల నుండి నరసరావుపేటకు ఎక్స్ప్రెస్ బస్సులను నడపాలని ఆమె దృష్టికి తీసుకువెళ్లారు.

ఈ సమస్యలపై డిపో మేనేజర్ సుచరిత మార్గరైట్ సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆమె తెలియజేశారని ప్రసాద్ అన్నారు. అనంతరం ఇటీవల మాచర్ల ఆర్టీసీ డిఎంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సుచరిత మార్గరెట్ ను శాలవాలతో ఘనంగా సత్కరించి వారు అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు. వినతి పత్రం అందజేసి ఆమెకు అభినందనలు తెలియజేసిన వారిలో హ్యూమన్ రైట్స్ ప్రొటెక్ట్ వెల్ఫేర్ ఎవేర్నెస్ ఆర్గనేషన్ ఏపీ రాష్ట్ర అధ్యక్షులు గురజాల అప్పారావు,బీసీ సంఘం మాచర్ల నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు కొరదల జ్యోతి,సీనియర్ దళిత నాయకుడు ఆరుమళ్ళ ఇశ్రాయేలు తదితరులు ఉన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
మంగళవారం,సెప్టెంబర్,01,2026

# గురువు అంటే పాఠం చెప్పేవారు మాత్రమే కాదు..

**- జీవితాన్ని నేర్పే తీర్చి దిద్దే మార్గదర్శి**
**- నిదర్శనం చల్లా వెంకట ఆదినారాయణ**
**- మొగల్తూరు ఎంఈఓ శామ్యూల్ జాన్**







**మొగల్తూరు ఆగస్టు 31 జనసముద్రం ప్రతినిధి ధనంజయ్**
ఉదయం మొదలయ్యేది పాఠశాలతో.. రోజు ముగిసేది విద్యార్థుల భవిష్యత్తుపై ఆలోచనలతో.. ఉపాధ్యాయుడి జీవితం సాధారణ ఉద్యోగంలా కనిపించినా.. దాని వెనుక ఎంతో బాధ్యత దాగి ఉంటుంది. తరగతి గదిలో పాఠాలు చెప్పడం మాత్రమే కాకుండా, ప్రతి విద్యార్థిలోని ప్రతిభను గుర్తించి, వారి భవిష్యత్తుకు సరైన దిశ చూపించడం ఉపాధ్యాయుడి ప్రధాన బాధ్యత. విద్యార్థుల విజయాన్ని తన విజయంగా భావించే అరుదైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి. ఒక విద్యార్థి మంచి స్థాయికి ఎదిగినప్పుడు.. ఆ విజయానికి తన బోధన కూడా కొంత కారణమైందనే సంతృప్తి గురువుకు దక్కుతుంది. సమయపాలన.. ఆరోగ్యకరమైన జీవనశైలి

ఉపాధ్యాయుడికి సమయపాలన ఎంతో ముఖ్యం. ఉదయాన్నే పాఠశాలకు చేరుకోవడం, తరగతులకు సిద్ధం కావడం, విద్యార్థుల సందేహాలను నివృత్తి చేయడం, పాఠ్య ప్రణాళికను రూపొందించడం వంటి పనులతో రోజు బిజీగా సాగుతుంది. ఇంత బిజీ షెడ్యూల్‌లోనూ ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టడం అవసరం. తగిన నిద్ర, సమతుల ఆహారం, రోజువారీ వ్యాయామం, ఒత్తిడిని తగ్గించే అలవాట్లు ఉపాధ్యాయుడి జీవనశైలిలో భాగం కావాలి.

విద్యార్థులతో అనుబంధమే ప్రత్యేకం ఉపాధ్యాయుడి జీవనశైలిలో విద్యార్థులతో అనుబంధం ప్రత్యేకమైనది. కేవలం మార్కుల కోసం కాకుండా.. విద్యార్థి వ్యక్తిత్వ వికాసం కోసం పనిచేసే గురువు ఎప్పటికీ గుర్తుండిపోతారు. ఈ జాబితాలో చల్లా వెంకట ఆదినారాయణ మాస్టర్ సరిగ్గా సరితూగుతారని మొగల్తూరు ఎంఈఓ 2 సామ్యూల్ జాన్ అన్నారు. మాస్టర్ వద్ద విద్యాబుద్ధులు పొందిన ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలను అధిరోహించారని భవిష్యత్తులో మీరు కూడా ఉన్నత స్థాయిలో నిలవాలని ఎంఈఓ ఆకాంక్షించారు. ఆదినారాయణ మాస్టర్ కమిట్మెంట్ ఉన్న వ్యక్తిని ఏదైనా అనుకుంటే సాధించేవరకు వెనక్కి తగ్గరని అన్నారు. ఈయన సేవలు లైన్స్ క్లబ్ సేవలకు సమానంగా ఉన్నాయని గుంటపల్లవ పాలెం ప్రాథమిక పాఠశాల లో జరిగిన ఆదినారాయణ మాస్టర్ పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఒక మంచి మాట. ఒక చిన్న ప్రోత్సాహం.ఒక సరైన సలహా. విద్యార్థి జీవితాన్ని మార్చగలవు. అందుకే ఉపాధ్యాయుడు పాఠాలు చెప్పేవారు మాత్రమే కాదు.. జీవిత పాఠాలు నేర్పే మార్గదర్శి. తరతరాల భవిష్యత్తును తీర్చిదిద్దే ఈ వృత్తి నిజంగా ఒక జీవనశైలి ఒక బాధ్యత ఒక సేవ. అని కార్యక్రమానికి హాజరైన ఉపాధ్యాయులు అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విచ్చేసిన ఉపాధ్యాయులకు ఆదినారాయణ మాస్టర్ రిటర్న్ గిఫ్ట్ బహుకరించడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ రిటర్న్ గిఫ్ట్ లో హాజరైన ఉపాధ్యాయులకు సాలువా కప్పి సన్మానించారు.

అనంతరం ఆదినారాయణ మాట్లాడుతూ మాస్టర్ మాట్లాడుతూ నాకు సేవ చేసే అలవాటు ఉంది కానీ ఇతరులతో సేవ చేయించుకోవడం తనకు చిన్నప్పటి నుంచి ఇష్టం ఉండదని అందువల్ల ఈ కార్యక్రమానికి ఎవరిని పిలవలేదని పేర్కొన్నారు. అలాగే విద్యార్థులు బాగా చదివి భవిష్యత్తులో ఉన్నతమైన స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొల్లాటి ధనుంజయరావు, స్కూల్ ఎస్ఎంసి చైర్మన్, కొల్లాటి ఏడుకొండలు గ్రామ పెద్ద, స్కూల్ హెడ్ మాస్టర్ పెంకె త్రినాధరావు, గుడాల తాతారావు ప్రధాన కార్యదర్శి, ఆనంద్, లక్ష్మణ్ కుమార్, మదన్ మోహన్, బాల బాలాజీ, వినాయక, డీఈవో కాశీ విశ్వేశ్వర రావు, సూర్య ప్రకాష్, సీతారత్నం అంగన్వాడి టీచర్, దివ్యకృప విద్యార్థులు తల్లిదండ్రులు స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

# జనసేనాని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించాలి: ఎమ్మెల్యే చిర్రి బాలరాజు




**జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి**
సెప్టెంబర్ 2న జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిశ్రీకొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని నియోజకవర్గ వ్యాప్తంగా సేవా కార్యక్రమాలు, జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించాలని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు జనసేనపార్టీనాయకులు, జనసైనికులకు పిలుపునిచ్చారు. సోమవారం బర్రింకాలపాడు క్యాంపు కార్యాలయంలో పోలవరం నియోజకవర్గంలోని 7 మండలాలకు చెందిన జనసేన పార్టీ ముఖ్య నాయకులతో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ గారి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు చేపట్టాల్సిన సేవా కార్యక్రమాలు, వేడుకలు, ర్యాలీలపై నాయకులతో విస్తృతంగా చర్చించారు.

ప్రతి గ్రామంలో జనసేనాని పవన్ కళ్యాణ్ గారి జన్మదిన వేడుకలను ప్రజల భాగస్వామ్యంతో ఘనంగా నిర్వహించాలని ఎమ్మెల్యే సూచించారు. టి. నరసాపురం మండలంలో ప్రత్యేకంగా భారీ స్థాయిలో జన్మదిన వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

నియోజకవర్గంలోని 7 మండలాల నుంచి జనసేన నాయకులు, జనసైనికులు, పవన్ కళ్యాణ్ అభిమానులు భారీ ర్యాలీలతో కార్యక్రమాలను ప్రారంభించనున్నారని ఎమ్మెల్యే తెలిపారు. సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తూ, పేదలు, నిరుపేదలకు ఉపయోగపడే కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు.

ఈ వేడుకల్లో జనసైనికులు, పవన్ కళ్యాణ్ అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు కోరారు.

ఈ సమావేశంలో జనసేన నాయకులు బండారు అనిల్ కుమార్, రూపా సత్యనారాయణ, పద్దం వెంకటకృష్ణ, వామిశెట్టి మధు, కొప్పుల రాజేష్, చిరంజీవి, మేచినేని సంజయ్, మంత్రి గోపాలకృష్ణ, కంపసాటి రమేష్, తొమ్మిదేళ్ల శ్రీను, జట్ల సత్యనారాయణ, నవీన్, పూనెం రాజా, సంకుల రామకృష్ణ, మారిశెట్టి సాయి మణికంఠ, శొంఠి రామకృష్ణ, సింగూలూరి ఏసుబాబు, గోలిశెట్టి శ్రీనివాస్, కరాటం సతీష్, తొమ్మిదేళ్ల దుర్గా ప్రసాద్, గాడిద వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటనకు సర్వం సిద్ధం

**- మొగల్తూరులో మోహరించిన రాష్ట్రస్థాయి అధికారులు**
**- పోలీసులు, డాగ్ స్క్వాడ్ తో తనికిలు**
**- రాష్ట్ర స్థాయి అధికారులు అండర్ లో మొగల్తూరు గ్రామం**






**మొగల్తూరు ఆగస్టు 31 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన నేపథ్యంలో మొగల్తూరులో అధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. సీఎం పర్యటన విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగంతో పాటు రాష్ట్రస్థాయి అధికారులు మొగల్తూరులో మోహరించారు.

హెలిప్యాడ్, సభా ప్రాంగణం, పార్కింగ్, రహదారులు, పారిశుద్ధ్యం, ట్రాఫిక్ నియంత్రణ తదితర ఏర్పాట్లను అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారు.

ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పోలీసు శాఖ భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తోంది. సీఎం పర్యటన నేపథ్యంలో పట్టణంలోని ప్రధాన రహదారులు, పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పూర్తి చేశారు. మునిపెన్నడు ఈ తరహా పారిశుద్ధ్యం పోలీస్ భద్రత చూడలేదని మొగల్తూరు ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపడుతున్నారు. సీఎం పర్యటన కోసం మొగల్తూరుసర్వాంగ సుందరంగా ముస్తాబవుతోంది.

# తహశీల్దార్ తీరుపై చల్లవారిపల్లె గ్రామస్తుల ఫిర్యాదు



**జనసముద్రం న్యూస్, మదనపల్లి, నిమ్మనపల్లె, 31 ఆగష్టు :**
నిమ్మనపల్లి తహశీల్దార్ తపస్విని తీరుపై చల్లవారిపల్లె గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలోని స్థానిక వివాదంపై వినతిపత్రం ఇచ్చేందుకు వెళ్లిన తమతో తహశీల్దార్ అనుచితంగా మాట్లాడి, మనోభావాలను దెబ్బతీశారని ఆరోపిస్తూ సోమవారం అన్నమయ్య జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. విలేజ్ నడిబొడ్డున ఉన్న పురాతన చావిడి వద్ద మదరసా, ఇతర నిర్మాణాలు చేపట్టేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని గ్రామస్తులు ఆరోపించారు. చావిడి పక్కనే బేతాళుడి గుడి ఉన్నందున అక్కడ ఎలాంటి కొత్త నిర్మాణాలు చేపట్టకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. సమస్యపై తహశీల్దార్‌ను కలిసిన సమయంలో తమ పట్ల పక్షపాత వైఖరి ప్రదర్శించారని గ్రామస్తులు ఆరోపించారు. ఒక వర్గానికి చెందిన సుమారు 10 మందిని లోపలికి అనుమతించి మాట్లాడారని, తమ తరఫున కేవలం ఐదుగురినే అనుమతించారని తెలిపారు.అదేవిధంగా గ్రామ సమస్యను వివరిస్తున్న సమయంలో వినాయక చవితి పూజలు, ఉత్సవాలను ఉద్దేశించి తహశీల్దార్ తపస్వినిహేళనగామాట్లాడారనిగ్రామస్తులుఆరోపించారు. ఈ వ్యాఖ్యలతో తమ మనోభావాలు దెబ్బతీశాయని ఆవేదన వ్యక్తం చేశారు.

తహశీల్దార్ వ్యవహారశైలిపై ఉన్నతాధికారులు విచారణ జరిపి, చల్లవారిపల్లెలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా నిష్పక్షపాతంగా సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు జిల్లా కలెక్టర్‌ను కోరారు.

# పరిశ్రమలకు సకాలంలో అనుమతులు, రాయితీలు అందించాలి

## జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల



**నెల్లూరు, ఆగస్టు 31: జనసముద్రం జిల్లా ప్రతినిధి.**
జిల్లాలో పరిశ్రమల స్థాపనను ప్రోత్సహించేందుకు పారిశ్రామికవేత్తలకు అవసరమైన అనుమతులు, రాయితీలను సకాలంలో అందజేయాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అధ్యక్షతన వెబెక్స్ ద్వారా జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక మరియు ఎగుమతుల కమిటీ సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో జిల్లాలో పరిశ్రమల అభివృద్ధి, పెట్టుబడులు, ఉపాధి కల్పన, సింగిల్ డెస్క్ ద్వారా అనుమతులు, పరిశ్రమలకు అందిస్తున్న రాయితీలపై సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీధర్ బాబు జిల్లాలో పరిశ్రమలకు సంబంధించిన వివరాలను కలెక్టర్‌కు వివరించారు.

జిల్లాలో ఇప్పటికే 11 మెగా పరిశ్రమలు రూ.43,650 కోట్ల పెట్టుబడితో 16,380 మందికి ఉపాధి కల్పిస్తున్నాయని తెలిపారు. అలాగే 45 భారీ పరిశ్రమలు రూ.5,478 కోట్ల పెట్టుబడితో 9,429 మందికి ఉపాధి కల్పిస్తున్నాయని వెల్లడించారు. అదేవిధంగా 36,599 సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈలు) రూ.7,164 కోట్ల పెట్టుబడితో 3.22 లక్షల మందికి ఉపాధి కల్పిస్తున్నాయని వివరించారు.

ఇంకా 35 భారీ పరిశ్రమలు రూ.69,302 కోట్ల పెట్టుబడితో 97,836 మందికి ఉపాధి కల్పించే లక్ష్యంతో వివిధ దశల్లో అమలులో ఉన్నాయని జనరల్ మేనేజర్ శ్రీధర్ బాబు తెలిపారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా మొత్తం 386 దరఖాస్తులు అందగా, వాటిలో 365 దరఖాస్తులకు అనుమతులు మంజూరు చేసినట్లు తెలిపారు. మరో 19 దరఖాస్తులు వివిధ శాఖల పరిశీలనలో ఉన్నాయని, వాటికి వీలైనంత త్వరగా అనుమతులు మంజూరు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

పరిశ్రమల రాయితీలకు సంబంధించి 14 క్లెయిమ్‌లకు రూ.1,56,42,062 రాయితీలు మంజూరు చేసినట్లు జనరల్ మేనేజర్ వివరించారు. ఇందులో షెడ్యూల్డు కులాలకు చెందిన 6 దరఖాస్తులకు రూ.1,45,65,418, వెనుకబడిన వర్గాలకు చెందిన 5 దరఖాస్తులకు రూ.4,27,282, జనరల్ వర్గాలకు చెందిన 3 పరిశ్రమలకు రూ.6,49,362 రాయితీలు మంజూరు చేసినట్లు తెలిపారు.

సమావేశంలో ఆర్డీఓలు, ఏపీఐఐసీ జెడ్ఎం, ఎల్‌డీఎం, సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు, వివిధ పరిశ్రమల ప్రతినిధులు, పారిశ్రామిక సంఘాల ప్రతినిధులు వెబెక్స్ ద్వారా పాల్గొన్నారు.

# నరసాపురం నియోజకవర్గానికి విచ్చేయుచున్న సీఎం చంద్రబాబుకు ఘన స్వాగతం

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, నర్సాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్

**నరసాపురం ఆగస్టు 31 జనసముద్రం ప్రతినిధి ధనంజయ్**
నరసాపురం నియోజకవర్గంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనకు సర్వం సిద్ధమైంది. నరసాపురం, మొగల్తూరు ప్రాంతాల్లో సీఎం పర్యటించనున్న నేపథ్యంలో అధికారులు విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసేందుకు ప్రభుత్వ యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు సమన్వయంతో ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. సీఎం పర్యటన సందర్భంగా భారీగా ప్రజలు తరలివచ్చే అవకాశం ఉండటంతో ట్రాఫిక్, భద్రత, పారిశుద్ధ్యం తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు ఘన స్వాగతం పలికేందుకు నరసాపురం ప్రభుత్వ విప్, శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు. సీఎం పర్యటనతో నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలకు మరింత ఊపునిస్తుందన్న ఆశాభావం ప్రజల్లో వ్యక్తమవుతోంది.




అనంతరంఎమ్మెల్యే నాయకర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన మరియు సభను విజయవంతం చేయాలని కూటమి నాయకులకు పిలుపునిచ్చారు.

# చెవిటివాని ముందు శంఖం ఊదినట్లు ఉంది కూటమి ప్రభుత్వ తీరు

**- మదనపల్లె తాగు నీటి సమస్య పట్ల చిత్తశుద్ధి లేని పాలకులు...**
**- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కూటమి ప్రభుత్వంపై అన్నమయ్య జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన మదనపల్లె వైసిపి ఇన్ ఛార్జ్ నిస్సార్ అహ్మద్....**



**జనసముద్రం న్యూస్, మదనపల్లి, 31 ఆగష్టు :-**
మదనపల్లె పట్టణ ప్రజల తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని చిప్పిలి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌ను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావడంతో పాటు, యుద్ధ ప్రాతిపదికన శాండ్ రింగ్ బండ్ ఏర్పాటు చేయాలని కోరుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మదనపల్లె నియోజకవర్గ సమన్వయకర్త ఎస్. నిసార్ అహమ్మద్ ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నిసార్ అహమ్మద్ మాట్లాడుతూ మదనపల్లె పట్టణంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా తాగునీటి అవసరాలు కూడా రోజురోజుకూ పెరుగుతున్నాయని అన్నారు. 2011 జనగణన ప్రకారం మదనపల్లె పట్టణ జనాభా సుమారు 1.36 లక్షలు కాగా, ప్రస్తుతం పట్టణ జనాభా సుమారు రెండు లక్షలకు చేరువలో ఉన్నట్లు అంచనాలు ఉన్నాయని తెలిపారు.

పట్టణ నీటి సరఫరా ప్రణాళికల్లో సాధారణంగా ఉపయోగించే 135 లీటర్లు/వ్యక్తి/రోజు ప్రమాణాన్ని తీసుకుంటే, 2011 జనాభాకే రోజుకు సుమారు 1.83 కోట్ల లీటర్లు (18.3 MLD) నీరు అవసరమవుతుందని, ప్రస్తుత జనాభాను సుమారు రెండు లక్షలుగా పరిగణిస్తే రోజుకు దాదాపు 2.7 కోట్ల లీటర్ల (27 MLD) నీటి అవసరం ఏర్పడుతుందని వివరించారు.

నీరు వచ్చే సమయంలో నిల్వ చేసుకునే సామర్థ్యం ఉండాలని అందుబాటులోకి వచ్చే నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని మదనపల్లె వైయస్సార్ సిపి ఎస్. నిసార్ అహమ్మద్ అన్నారు. పుంగనూరు బ్రాంచ్ కెనాల్‌కు నీరు వచ్చినా, ఆ నీటిని చిప్పిలి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌లో సురక్షితంగా నిల్వ చేసుకునే పరిస్థితులు పూర్తిస్థాయిలో లేకపోతే ప్రజలకు ఆ నీటిని ఎలా అందిస్తారని ప్రశ్నించారు.చిప్పిలి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌ను పుంగనూరు బ్రాంచ్ కెనాల్‌కు అనుసంధానం చేసి మదనపల్లెకు తాగునీరు అందించే లక్ష్యంతో ప్రాజెక్టు చేపట్టిన నేపథ్యంలో, నీరు వచ్చే సమయానికి అన్ని రక్షణ చర్యలు పూర్తి చేసి సిద్ధంగా ఉంచడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. ట్యాంక్‌లో నీటిని నిల్వ చేసే ముందు బండ్ బలహీనంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి, అవసరమైన చోట శాండ్ రింగ్ బండ్/ఇసుక బస్తాల రక్షణ బండ్‌ను అత్యవసరంగా ఏర్పాటు చేయాలని, నీరు వచ్చిన తర్వాత బండ్‌కు నష్టం జరిగి నిల్వ నీరు వృథా అయితే, అది మదనపల్లె ప్రజలకు తీవ్ర నష్టం కలిగించడంతో పాటు ప్రభుత్వానికి కూడా ఆర్థిక నష్టం కలిగించే అవకాశం ఉందని, కదిరి నియోజకవర్గంలోని చెర్లోపల్లి రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేసే పరిస్థితి ఏర్పడితే, ఆ నీటిని సమర్థవంతంగా చిప్పిలి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌లో నిల్వ చేసుకునేందుకు అధికారులు ముందస్తు కార్యాచరణ సిద్ధం చేయాలని అధికారులను కోరారు.

“నీరు వచ్చిన తర్వాత ఏర్పాట్లు చేయడం కాదుడ నీరు వచ్చేలోపే అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి. మదనపల్లె ప్రజలకు ఉపయోగపడాల్సిన ఒక్క చుక్క నీరు కూడా వృథా కాకుండా చూడాలి” అని వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. జిల్లా కలెక్టర్ గారు సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాజీ మునిసిపల్ వైస్ చైర్మన్ జింకా చలపతి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి వి.ఎస్. రెడ్డి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి సి పి రాఘవ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు శ్రీనివాసులు, గుండ్లూరు రఫీక్,ఈశ్వర్ నాయక్, ప్రసాద్ బాబు, పాల్ చంద్రశేఖర్, సుధాకర్, మాజీ సర్పంచ్ లు నాగరాజ రెడ్డి, శరత్ రెడ్డి, తట్టి నాగరాజ రెడ్డి, నాయకులు జన్నే రాజేంద్ర నాయుడు, యూనస్, కొత్తపల్లి మహేష్, ఎన్. నవాజ్ అలీ ఖాన్, తాజ్ భాషా, సాదిక్, యాసీన్, నూర్ మొహమ్మద్ ఖాన్ , చిప్పిలి మల్లికార్జున రెడ్డి, బొమ్మిశెట్టి మధు, రాజేశ్, ఆవుల విశ్వనాథ్, వడిగల శ్రీకాంత్, తాళే సుబ్రహ్మణ్యం, చరణ్, జాఫర్, రియాజ్, జైనుల్లా, వినుత బాయి, నాగమణి, షేక్ షమ, మహేశ్, షేక్ జబి, ముజీబ్ , ఫిరోజ్, తదితరులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL / 2021 / 16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb / janasamudram

## సయ్యద్ తన్వీర్ నిఖా వేడుకలకు హాజరైన యనమల మదన్మోహన్





**లక్కీరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఆగష్టు 31**

లక్కిరెడ్డిపల్లి మండలం టౌన్ కు చెందిన టిడిపి మైనారిటీ నాయకులు సయ్యద్ అన్వర్ సాదత్ (డీలర్) ఆహ్వానం మేరకు..తిరుపతిఎస్ర్ ఫంక్షన్హాల్ నందు నిర్వహించిన, అన్వర్ సాదత్ అక్క కుమారుడు అయిన సయ్యద్ తన్వీర్ నిఖా వేడుకలకు హాజరై ఆశీర్వదించి,హృదయపూర్వకశుభాకాంక్షలుతెలియజేసిన లక్కిరెడ్డిపల్లె టిడిపి మండల అధ్యక్షుడు యనమల మదన్మోహన్ ఈ కార్యక్రమం లో లక్కిరెడ్డిపల్లి మాజీ ఎంపీపీ ఉమాపతి రెడ్డి దిన్నెపాడు చెరువు ఛైర్మన్ మోహన్ రెడ్డి , జయరామరాజు రవిశంకర్ హాజరై ,తన్వీర్ గారిని ఆశీర్వదించి, హృదయపూర్వక శభాకాంక్షలు తెలియజేశారు

## శ్రీశైలానికి పూర్తిగా నిలిచిన ఇన్ ఫ్లో
## నాగార్జునసాగర్‌లోకి అవుట్ ఫ్లో 10,941 క్యూసెక్కుల నీరు

**జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,ఆగస్టు 31**

శ్రీశైలం జలాశయానికి ఇన్‌ఫ్లో పూర్తిగా నిలిచిపోయింది. ఆదివారం జూరాల ప్రాజెక్టు నుంచి విద్యుదుత్పత్తి అనంతరం 5,075 క్యూసెక్కులు విడుదలైనప్పటికీ సాయంత్రానికి రిజర్వాయర్‌కు చుక్కనీరు చేరలేదు. కుడిగట్టు విద్యుదుత్పత్తి కేంద్రంలో ఉత్పత్తి నిలిపివేయగా, తెలంగాణలోని ఎడమగట్టు జల విద్యుదుత్పత్తి కేంద్రంలో 17,320 క్యూసెక్కుల నీటిని వినియోగించి దిగువకు విడుదల చేశారు. హంద్రీ-నీవా నుంచి 2,372, కల్వకుర్తి నుంచి 2,400, పోతిరెడ్డిపాడు నుంచి 8,000, ఆవిరి రూపంలో మరో 167 క్యూసెక్కులు.. మొత్తంగా 30,259 క్యూసెక్కుల అవుట్‌ఫ్లో నమోదైంది. శ్రీశైలం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 872.10 అడుగులకు చేరింది. పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 215.80 టీఎంసీలు కాగా 150.80 టీఎంసీల నీరు మాత్రమే నిల్వ ఉంది. శ్రీశైలం నుంచి 10,941 క్యూసెక్కుల నీరు నాగార్జునసాగర్ ప్రాజెక్టులోకి వచ్చి చేరుతోంది. సాగర్‌లో నీటిమట్టం 537.50 అడుగులు ఉంది. ఇది 183.15 టీఎంసీలకు సమానం. కుడికాలువ ద్వారా 6660, ఎడమ కాలువ ద్వారా 7029, ఎస్ఎల్‌బీసీ ద్వారా 2000 .. మొత్తం ఔట్‌ఫ్లో 15,689 క్యూసెక్కులు దిగువకు విడుదల చేస్తున్నారు. ఇక పులిచింతల ప్రాజెక్టులో 28.07 టీఎంసీల నీరు నిల్వ ఉండగా లీకుల ద్వారా 400 క్యూసెక్కుల నీరు దిగువ కృష్ణకు విడుదలవుతోంది.

## రాహుల్‌గాంధీపై ఎఫ్ఐఆర్‌ను వెంటనే ఎత్తివేయాలి
## డాక్టర్ షేక్ మహబూబ్ వలి డిమాండ్



**మార్కాపురం, ఆగస్టు 31 (జన సముద్రం న్యూస్)**

రాహుల్‌గాంధీపై ఉత్తరాఖండ్ పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను వెంటనే ఎత్తివేయాలని ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ డిపార్ట్‌మెంట్ ఛైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి డిమాండ్ చేశారు.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వై.ఎస్. షర్మిలారెడ్డి ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షుడు షేక్ సైదా పిలుపుతో సోమవారం మార్కాపురం పట్టణంలోని గడియార స్తంభం వద్ద డాక్టర్ షేక్ మహబూబ్ వలి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు శాంతియుత నిరసన చేపట్టారు.

ఈ సందర్భంగా వలి మాట్లాడుతూ.. ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీలో రాహుల్‌గాంధీ ర్యాలీ జరిగిన ప్రదేశంలో బీజేపీ కార్యకర్తలు నిర్వహించినట్లు ఆరోపణలు వచ్చిన కుల వివక్షతో కూడిన శుద్ధీకరణ కార్యక్రమాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని డిమాండ్ చేసిన రాహుల్‌గాంధీపైనే పోలీసులు కేసు నమోదు చేయడం అన్యాయమన్నారు.

అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పాల్గొన్న సభా ప్రాంగణాన్ని శుద్ధి పేరుతో అవమానించడం కాంగ్రెస్ నాయకులను మాత్రమే కాకుండా భారత రాజ్యాంగ విలువలను కూడా అవమానించడమేనని అన్నారు. ఇలాంటి ఘటనలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోకుండా, న్యాయం కోసం ప్రశ్నించిన రాహుల్‌గాంధీపై కేసు నమోదు చేయడం విడ్డూరంగా ఉందని విమర్శించారు.

బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరిస్తోందని వలి ఆరోపించారు. రాహుల్‌గాంధీపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ నిరసన కార్యక్రమంలో మైనారిటీ డిపార్ట్‌మెంట్ జనరల్ సెక్రటరీ షేక్ అబ్దుల్లా, తర్లుపాడు మండల మైనారిటీ డిపార్ట్‌మెంట్ ఛైర్మన్ సయ్యద్ రహమతుల్లా, కాంగ్రెస్ నాయకులు పాతర్ల ఇసాక్, పఠాన్ రసూల్ ఖాన్, షేక్ బాజీ బాబు, షేక్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## :శ్రీ వెంకటేశ్వరునికి దర్శనానికి భక్తుల రద్దీ..







**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. ఆగస్టు.31.**

డోకిపర్రు భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో భక్తుల తాకిడి అధికమైంది. దూరప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు భారీ అన్నసమారాధనను నిర్వహించారు. మెయిల్ మేనేజింగ్ డైరెక్టర్ పురిటిపాటి వెంకట కృష్ణారెడ్డి, సుధారెడ్డి ఆర్థిక సాయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. వేలాది మంది భక్తులు అన్నప్రసాదాల్ని స్వీకరించారన్నారు. స్వామివారికి విశేషాభిషాకాలతో పాటు ప్రత్యేక పూజల్ని వేద పండితులు చేపట్టారు. స్వామివారి దర్శనానికి వేలాది మంది భక్తులు బారులు తీరారు. స్వామివారు సర్వ పుష్పాలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారి తీర్థప్రసాదాల్ని భక్తులు స్వీకరించారు. స్వామివారి పూజా కార్యక్రమాల్లో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఐదుగురుపై కేసు నమోదు, ఒకరికి రిమాండ్

**తూర్పుగోదావరి/ సీతానగరం/ ఆగస్టు 31/ జనసముద్రం న్యూస్:**

జిల్లా ఎస్పీ డి.నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు సీతానగరం ఎస్సై ఎల్.శ్రీను నాయక్ ఆధ్వర్యంలో మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ఈ డ్రైవ్‌లో ఐదుగురిపై కేసులు నమోదు చేసి, కోర్టు నందు హాజరు పరిచారు. విచారణ అనంతరం కోర్టు మద్యం సేవించి వాహనాలు నడిపిన నలుగురికి ఒక్కొక్కరికి రూ.10వేల చొప్పున జరిమానా విధించారు. అధిక మోతాదులో మద్యం సేవించి లారీ నడిపిన ధర్మపురి నాగేశ్వరరావు (50)కి 15 రోజుల జైలు శిక్ష విధించినట్లు ఎస్ఐ శ్రీను నాయక్ ఓ ప్రకటనలో తెలిపారు.

## నేడు వేకువజాము నుంచే ప్రభుత్వ పింఛన్ల పంపిణీ.



**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. ఆగస్టు.31.**

మండలంలో ప్రభుత్వ పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఊరూరా మంగళవారం వేకువసాము నుంచే పంపిణీ చేయనున్నామని ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్ సోమవారం తెలిపారు.

మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో మొత్తం6,819మందిపింఛన్‌దారులకురూ.2,99,58,000 పింఛన్ మొత్తాన్ని పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా గ్రామ సచివాలయ ఉద్యోగుల ద్వారా పింఛనుదారుల ఇంటి వద్దకే వెళ్లి పింఛన్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. పింఛన్‌దారులకు ఎటువంటి ఇబ్బందులు, జాప్యం కలగకుండా నిర్ణీత సమయంలో పింఛన్ అందేలా చర్యలు చేపట్టినట్లు వివరించారు.

ఈ పంపిణీ ప్రక్రియను సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శులు పర్యవేక్షిస్తూ, సచివాలయ ఉద్యోగులు ఇంటింటికీ వెళ్లి అర్హులైన ప్రతి పింఛన్‌దారునికి పింఛన్ అందించేలా సమన్వయం చేస్తున్నారని చెప్పారు.

పింఛన్ల పంపిణీ పూర్తయ్యే వరకు కార్యదర్శులు నిరంతరంపర్యవేక్షిస్తూ,ఎటువంటిసమస్యలుతలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## తుది పోలింగ్ స్టేషన్ల జాబితా ప్రదర్శన..



**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. ఆగస్టు.31.**

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలకు సంబంధించిన తుది పోలింగ్ స్టేషన్స్ ప్రచురణ కార్యక్రమం నిర్వహించారు. ఆ జాబితాలను సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయ నోటీస్ బోర్డులో ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్, డిప్యూటీ ఎంపీడీఓ జీవీఎస్ అంజనాదేవి ప్రదర్శించారు. పోలింగ్ స్టేషన్స్ తుది జాబితాను ప్రజల పరిశీలనార్థం ప్రచురించినట్లు తెలిపారు. అన్ని గ్రామ పంచాయతీలలో పోలింగ్ స్టేషన్లకు సంబంధించిన వివరాలను ప్రచురించటం జరిగిందన్నారు.

మండల ప్రజలు పరిశీలించుకోవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ఏజేఎల్ నరసింహారావు, రఘు, పామర్తి దుర్గా నాగ మల్లేశ్వరరావు, భాగ్యరాజు, జగదీష్, సిబ్బంది పాల్గొన్నారు.

## సర్వతోముఖాభివృద్ధే కూటమి ప్రభుత్వ దృఢ సంకల్పం..!

**-రూ.146 కోట్లతో అమృత్ స్కీమ్ 2.0 శంకుస్థాపన**
**-రూ.7.43 లక్షల నూతన భవనాలకు ప్రారంభోత్సవం**
**-నేడు మంత్రి గొట్టిపాటి, ఎంపీ లావు సుడిగాలి పర్యటన**



**జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,ఆగస్టు 31**

సర్వతోముఖాభివృద్ధే కూటమి ప్రభుత్వ దృఢ సంకల్పమని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు.

నియోజకవర్గంలో మంగళవారం పల్నాడు జిల్లా ఇంచార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయల సుడిగాలి పర్యటనలు ఉంటాయని పేర్కొన్నారు. ముఖ్య అతిథులు చేతుల మీదిగా రూ.146 కోట్లతో మాచర్ల మున్సిపాలిటీ పరిధిలో అమృత్ స్కీం 2.0 ద్వారా శాశ్వత మంచి నీటి పథకానికి స్థానిక శ్రీనివాస మహల్ సెంటర్ నందు ముందుగా శంకుస్థాపన చేస్తారని చెప్పారు. తరువాత మాచర్ల మండల పరిధిలోని చెంచు కాలనీ నందు రూ.55 లక్షలతో నూతనంగా నిర్మించిన ఐటీడీఏ హెల్త్ సెంటర్, కొప్పునూరు గ్రామంలో రూ.43.6 లక్షలతో నూతనంగా నిర్మించిన స్వర్ణ గ్రామ కార్యాలయాన్ని ప్రారంభిస్తారన్నారు. ఆ తరువాత వెల్దుర్తి మండలంలో వెల్దుర్తి మండలం, ఉప్పలపాడు గ్రామంలో రూ. 50 లక్షలతో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కస్తూర్బగాంధీ బాలికల పాఠశాల నందు రూ. 2.55 కోట్లతో వసతి గృహం, రూ.60 లక్షలతో కంప్యూటర్ ల్యాబ్ కు సంబంధించిన నూతన భవనాలు, రూ. 55 లక్షలతో నూతనంగా నిర్మించిన ఐటీడీఏ హెల్త్ సెంటర్ ను ప్రారంభిస్తారని చెప్పారు. అంతేకాక, జిల్లా పరిషత్ పాఠశాల నందు నూతనంగా ఏర్పాటు చేస్తున్న మహాత్మా జ్యోతిబాపూలే బీసీ బాలికల గురుకుల పాఠశాలను ప్రారంభిస్తారని పేర్కొన్నారు. భోజనం విరామం అనంతరం రెంటచింతల మండలంలో పర్యటించి.., జెట్టిపాలెం గ్రామంలో ఏపీ మోడల్ స్కూల్ నందు రూ.2.25 కోట్లతో నూతనంగా నిర్మించిన వసతి గృహ భవనాలను ప్రారంభోత్సవం, గోలి గ్రామంలో రూ.1.93 కోట్లతో నూతనంగా నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి జరిగేశంకుస్థాపనకార్యక్రమాలకు హాజరౌతారన్నారు. చివరగా రెంటాల గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు నూతన విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొటారని వెల్లడించారు. ఈ పర్యటనలో కూటమి పార్టీ శ్రేణులు పెద్దఎత్తున పాల్గొని, జయప్రదం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## కెరీర్‌పై స్పష్టమైన అవగాహనతో నైపుణ్యాలు పెంపొందించుకోవాలి
## - సీఐ బి. శ్రీనివాసరావు



**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ తేది ఆగస్టు 31**

అల్లూరి జిల్లా, కొయ్యూరు మండలం మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థినులకు కెరీర్ గైడెన్స్, మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సుధ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కొయ్యూరు మండల సీఐ బి. శ్రీనివాసరావు ముఖ్యంగా విద్యార్థినులకు పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా సీఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థినులు తమ భవిష్యత్ కెరీర్‌పై స్పష్టమైన లక్ష్యాన్ని ఏర్పరచుకుని, దానిని సాధించేందుకు కష్టపడి చదవాలని, ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యతో పాటు వివిధ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం ఎంతో అవసరమన్నారు.

అందుబాటులో ఉన్న విద్యా, ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.అలాగే గంజాయి, ఇతర మాదకద్రవ్యాలకు విద్యార్థినులు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. చెడు స్నేహాలు, చెడు అలవాట్లకు లోనుకాకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రేమ పేరుతో జరిగే మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, ఎవరినీ గుడ్డిగా నమ్మకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సలహాలు తీసుకోవాలని సూచించారు.

విద్యార్థినులు క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తూ వ్యక్తిత్వ వికాసంతో పాటు మంచి నైపుణ్యాలను పెంపొందించుకోవాలని అన్నారు. తమ ప్రతిభతో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సుధ, అధ్యాపకులు డాక్టర్ డి.సి.హెచ్. రాజుబాబు, బోండ్ల శేఖర్, ఎల్. రమణమ్మతో పాటు విద్యార్థినులు పాల్గొన్నారు.

## మా రిక వలసలోజరిగిన అన్యాయం వలన విద్యార్థుల తల్లీ తండ్రులఆవేదన బట్టి
## మాజీ మంత్రి పసుపు లేటి బాల రాజుప్రభుత్వమునకు సూటిప్రశ్నలు






**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ తేది ఆగస్టు 31**

అల్లూరి జిల్లా పాడేరు మారికవలస కళాశాలను అర్ధాంతరంగా కబ్జా చేయాలని చూస్తుంది ఈ ప్రభుత్వం గత నెల 23 న ఈ ప్రభుత్వం ఒక జీవో ను రిలీజ్ చేసింది అప్పటి నుంచి కూడా ఈ తల్లితండ్రులు రోడ్లమీదకు వచ్చారు

ప్రస్తుతం పిల్లలను అనాథలు చేసి ఆడుకుంటుంది ఈ ప్రభుత్వం ఈ ఆస్తి మాది మా పిల్లలు ఇక్కడే చదువుకుంటారు అంటూ తల్లితండ్రులు డిమాండ్ కార్పొరేట్ విద్యా కన్నా తీర్చిదిద్దుతాం అని అంటున్నారు మరి ఇదేంటి అర్ధరాత్రి పిల్లలను తరించడం సరైంది కాదు మీకు చిత్తశుద్ధి ఉంటే అర్ధరాత్రి తరలించడం ఏంటి ప్రభుత్వం నుంచి పాఠశాలను కొనసాగిస్తాం అంటూ జీఓ ను ప్రభుత్వం ఇవ్వాలి లోకేష్ కు అన్ని శాఖలకు సంబంధించి హోదా ఇవ్వాలని మేము అనుకోవడం లేదు నిర్బంధాలు పెట్టి ఎన్నాళ్లు ప్రభుత్వాన్ని నడిపిస్తారు లోకేష్ వెంటనే ఇక్కడికి వచ్చి పరిశీలించాలి... అలోచించి ఈ విషయం పరిష్కారం చేయండి లేదంటే ఉద్యమం ఆగదు అని మీడియా ముందు తెలియ జేయటం జరిగింది.

## 2వ తేదీన భీమవరంలో బైక్ ర్యాలీ

**- జనసేన పార్టీ అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు అద్భుతంగా జరుపుకుందాం ఎమ్మెల్యే అంజిబాబు**

**భీమవరం ఆగస్టు 31 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**

ఈనెల 2వ తేదీన భీమవరం నియోజక వర్గంలో జనసేన పార్టీ అదినేత డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పుట్టినరోజు వేడుకలను అద్భుతంగా వేడుకగా జరుపుకుందామని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ఛైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. ఈనెల 2వ తేదీన విస్సాకోడేరు వంతెన దగ్గర జియో పెట్రోల్ బంక్ దగ్గర నుంచి మల్టిపెక్స్ వరకు బైక్ ర్యాలీ జరుగుతుందని, అనంతరం అల్లూరి శ్రీరామరాజు కళ్యాణ మండపంలో (మల్టీప్లెక్స్) పవన్ కళ్యాణ్ వర్చువల్ లో జనసేన యువజన విభాగం ప్రకటించి, విధివిధానాలను తెలియజేస్తారని, తదుపరి జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులు వీరమహిళలసమక్షంలోకేక్‌కటింగ్‌కార్యక్రమంజరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.



# అయికా సోదరులకు ఉప్పాల రాము పరామర్శ...

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. ఆగస్టు.31.**





గుడ్లవల్లేరుకు చెందిన అయికా వెంకటేశ్వరరావుకు మాతృ వియోగం ఏర్పడింది. వెంకటేశ్వరరావు తల్లి రమణమ్మ మృతి చెందారు. అయికా సోదరులను వైఎస్ఆర్సిపి పెడన నియోజకవర్గ ఇన్చార్జి ఉప్పాల రాము పరామర్శించారు. అలాగే ప్రముఖ పారిశ్రామికవేత్త అబ్దుల్ వహీద్ నివాళులర్పించారు. కార్యక్రమంలో గుడ్లవల్లేరు ఏఎంసీ చైర్మన్ పొట్లూరి రవికుమార్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి కొడాలి రామరాజు, శ్రీ కొండలమ్మ ఆలయ చైర్మన్ ఈడే వెంకట విష్ణు మోహనరావు, ఆ ఆలయ తొలి చైర్మన్ తాళ్లూరు మాధవ్, గుడ్లవల్లేరు టిడిపి అధ్యక్షుడు వల్లభనేని రంగబాబు, కేడీసీసీ మాజీ డైరెక్టర్ పడమటి సుజాత, నాంచారయ్య దంపతులు, ఏఎంసి డైరెక్టర్ మెరుగుమాల బాలు, వడ్లమన్నాడు ఎంపీటీసీ మండ దిలీప్ కుమార్, ఆ గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకుడు సాయి, వైఎస్ఆర్సిపి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ నాగు, వైయస్సార్సీపి గుడ్లల్లేరు యువజన మండల అధ్యక్షుడు గుదే రవి, ఆ పార్టీ జిల్లా యువజన సంఘంకార్యదర్శి మిరియాల బాబు రాజేంద్రప్రసాద్, అంగలూరు గ్రామ మాజీ సర్పంచ్ మేడేపల్లి రవికుమార్, మాజీ ఉప సర్పంచ్ త్రిపురనేని సురేష్ బాబు తదితరులు నివాళులర్పించారు.

# బాపిరాజు కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే అంజిబాబు

**భీమవరం ఆగస్టు 31 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**





భీమవరం నియోజక వర్గ టీడీపీ నాయకులు బొంబే స్వీట్స్ అధినేత పొత్తూరి బాపిరాజు తల్లి సరస్వతమ్మ (92) మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు), రాజ్యసభ మాజీ సభ్యురాలు తోట సీతారామలక్ష్మి పరామర్శించారు.

సరస్వతమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాపిరాజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు

# మంప సచివాలయంలో పీజీఆర్ఎస్ కార్యక్రమం-30 ఫిర్యాదులు స్వీకరణ



**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్.తేది ఆగస్టు 31**

అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం మంప సచివాలయంలో పీజీఆర్ఎస్ (ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ) కార్యక్రమాన్ని ఎంపీడీఓ జీడీవీ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి వివిధ సమస్యలపై ప్రజలు హాజరై తమ ఫిర్యాదులను అధికారులకు అందజేశారు.

ఈ సందర్భంగా మొత్తం 30 ఫిర్యాదులు అందాయి. ఇందులో రెవెన్యూ శాఖకు సంబంధించి 19, ఇరిగేషన్ శాఖకు 4, హౌసింగ్ శాఖకు 4, వీవీబీజీ రామ్‌జీ పథకానికి సంబంధించి 3 ఫిర్యాదులు ఉన్నట్లు అధికారులు తెలిపారు.

ప్రజలు అందజేసిన ఫిర్యాదులను పరిశీలించి, ఆయా శాఖల అధికారులు సమస్యలను నిబంధనల ప్రకారం పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ ప్రసాద్ సూచించారు. ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన అన్నారు.

# వర్షాభావంతో వరి సాగుకు ఇబ్బందులు

## 891 హెక్టార్లలో ప్రత్యామ్నాయ పంటల సాగుకు వ్యవసాయ శాఖ ప్రణాళిక

**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ తేది ఆగస్టు 31**



కొయ్యూరు మండలంలో వర్షాభావ పరిస్థితుల కారణంగా వరి సాగుకు తీవ్ర ఆటంకం ఏర్పడింది. మండలంలో వరి సాధారణ సాగు విస్తీర్ణం 2,091 హెక్టార్లు కాగా, ఇప్పటివరకు కేవలం 1,200 హెక్టార్లలో మాత్రమే వరి నాట్లు పూర్తయ్యాయి. మిగిలిన 891 హెక్టార్లలో వర్షాలు లేకపోవడంతో వరి నాట్లు వేసే పరిస్థితి లేదని రైతులు పేర్కొంటున్నారు.కొయ్యూరు మండలంలో జూన్ నెలలో సాధారణ వర్షపాతం 145 మిల్లీమీటర్లు కాగా, కేవలం 99 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. దీంతో 32 శాతం లోటు ఏర్పడింది. జూలైలో సాధారణ వర్షపాతం 264 మిల్లీమీటర్లకు గాను 143 మిల్లీమీటర్లు మాత్రమే నమోదై 46 శాతం లోటు నెలకొంది. ఆగస్టు నెలలో పరిస్థితి మరింత తీవ్రంగా మారింది. సాధారణ వర్షపాతం 219 మిల్లీమీటర్లు కాగా, ఇప్పటివరకు కేవలం 59 మిల్లీమీటర్ల వర్షపాతం మాత్రమే నమోదై 73 శాతం లోటు ఏర్పడింది.వర్షాభావం కారణంగా మిగిలిన విస్తీర్ణంలో ఉన్న వరి నారుమడుల వయసు ఇప్పటికే 45 నుంచి 60 రోజులకు చేరింది. ప్రస్తుత పరిస్థితుల్లో నాట్లు వేయడం సాధ్యం కాదని రైతులు వ్యవసాయ శాఖ అధికారులకు తెలియజేశారు.

దీంతో ప్రత్యామ్నాయ పంటల సాగుపై అధికారులు దృష్టి సారించారు.మిగిలిన 891 హెక్టార్లలో సుమారు 800 హెక్టార్ల విస్తీర్ణంలో మినుము, పెసర వంటి అపరాల పంటలు సాగు చేసేందుకు రైతులు ఆసక్తి చూపుతున్నట్లు అధికారులు తెలిపారు. దీనికి అనుగుణంగా రైతు సేవా కేంద్రాల వారీగా కంటింజెన్సీ ప్రణాళిక కింద విత్తనాలను అందుబాటులో ఉంచే చర్యలు చేపట్టారు. మిగిలిన వరి విస్తీర్ణంలో కూడా అపరాల సాగు చేపట్టేందుకు రైతు సేవా కేంద్రాల వారీగా ప్రణాళిక రూపొందించారు.

అదేవిధంగా సుమారు 400 హెక్టార్ల విస్తీర్ణంలో రాజ్మా సాగు చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందులో భాగంగా యు.చీడిపాలెం, బుదరాళ్ల, ఎం.భీమవరం రైతు సేవా కేంద్రాల పరిధిలో రాజ్మా విత్తనాలను అందుబాటులో ఉంచేలా చర్యలు చేపట్టారు.

వర్షాభావ పరిస్థితుల్లో రైతులు నష్టపోకుండా ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించేందుకు వ్యవసాయ శాఖ అధికారులు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతున్నారు.

రైతులు తమకు అనుకూలమైన ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకుని, రైతు సేవా కేంద్రాల ద్వారా అందుబాటులోఉన్నవిత్తనాలనువినియోగించుకోవాలని సూచిస్తున్నారు.

# జర్నలిస్టులకు హెల్త్ ఇన్సూరెన్స్‌కు ప్రభుత్వ ఆమోదం

- ప్రమాదంలో మృతి చెందితే రూ.10 లక్షల పరిహారం
- రాష్ట్ర సమాచార శాఖ మంత్రి పార్థసారథి వెల్లడి

**జనసముద్రంన్యూస్, మార్కాపురం, ఆగస్టు 31;**



రాష్ట్రవ్యాప్తంగా అక్రిడిటేషన్ కలిగిన జర్నలిస్టులకు హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీ అమలుకు ప్రభుత్వం ఆమోదం తెలిపిందని రాష్ట్ర సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. ఆర్థిక శాఖ నుంచి కూడా అనుమతి లభించిందని, పాలసీని త్వరలోనే అమల్లోకి తీసుకురానున్నట్లు వెల్లడించారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని సుమారు 20 వేల మంది అక్రిడిటెడ్ జర్నలిస్టులకు ప్రయోజనం కలగనుందని తెలిపారు. ఆదివారం సాయంత్రం మార్కాపురం చేరుకున్న మంత్రి పార్థసారథిని ఏపీ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపియూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షుడు ఐవీ సుబ్బారావు కలిసి జర్నలిస్టుల హెల్త్ ఇన్సూరెన్స్, నివాస స్థలాల అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రెండు రోజుల క్రితమే హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీకి ప్రభుత్వం ఆమోదం తెలిపిందన్నారు. పాలసీ పరిధిలో ఉన్న జర్నలిస్టు ప్రమాదవశాత్తు మృతి చెందితే వారి కుటుంబానికి రూ.10 లక్షల వరకు పరిహారం అందుతుందని తెలిపారు. జర్నలిస్టులు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నూతన జిల్లాల్లో సమాచార శాఖ సిబ్బంది కొరత ఉన్న విషయం ప్రభుత్వం దృష్టిలో ఉందని, త్వరలో ఖాళీలను భర్తీ చేస్తామని మంత్రి తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో 201924 మధ్య జర్నలిస్టుల హెల్త్ ఇన్సూరెన్స్ అంశాన్ని పట్టించుకోకపోవడంతో వారు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు.

అర్హులైన జర్నలిస్టులకు నివాస స్థలాలు మంజూరు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. మంత్రికి ఐవీ కృతజ్ఞతలు యూనియన్ విజ్ఞప్తి మేరకు జర్నలిస్టులకు హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీకి ప్రభుత్వం ఆమోదం తెలిపినందుకు ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు ఐవీ సుబ్బారావు మంత్రి పార్థసారథికి కృతజ్ఞతలు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు ఎన్.వి. రమణ, జిల్లా సహాయ కార్యదర్శి బంకా శ్రీనివాసరావు, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.కె. బాజీవలి, కోశాధికారి దారివేముల బాబీ తదితరులుఉన్నారు.

# మహాక్షేత్రంలో మాస కళ్యాణం







**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. ఆగస్టు.31.**

డోకిపర్రు మహాక్షేత్రంలోని శ్రీ భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో మాస కళ్యాణం కన్నుల పండువగా జరిగింది. ఈ కళ్యాణానికి పెద్ద సంఖ్యలో దంపతులు, భక్తులు హాజరై స్వామివారి దివ్య కళ్యాణ మహోత్సవం లో పాల్గొని, వీక్షించి భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా ఉత్సవమూర్తులను కళ్యాణమండపానికి తోడ్కొని వచ్చి స్వామివారి కళ్యాణాన్ని నిర్వహించారు. కార్యక్రమం మొత్తం భక్తి పారవశ్యంతో కోన సాగి, భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని కలిగించింది.

స్వామివారికి ప్రత్యేక అలంకరణలు చేసి, పుష్పాలతో అలంకరించిన మండపంలో కళ్యాణం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఆలయ నిర్వాహకులు కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయభాస్కరమ్మ పర్యవేక్షణలో కళ్యాణం జరిగింది.

కళ్యాణం లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక ఆశీర్వచనం తో పాటు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# ఎస్ సి హాస్టల్ ఆకస్మిక తనిఖీ చేసిన టాస్క్ ఫోర్స్ బృందం





**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఆగస్టు 31:**

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ యుగంధర్ ఆదేశాల మేరకు ఒంటిమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ భావన ఆధ్వర్యంలో ప్రభుత్వం నియమించిన టాస్క్ ఫోర్స్ బృందం సోమవారం ఎస్ సి ప్రభుత్వ బాలుర వసతి గృహాన్ని తనిఖీ చేయడం జరిగింది.ఇందులో కొన్ని లోపాలను గుర్తించి సరిచేసుకోవలసిందిగా వసతి గృహ సంరక్షకుడికి కమిటి సూచించడం జరిగినది.దోమల నివారణ కోసం కిటికీలకు మెస్సులు ఏర్పాటు చేసుకోవాలని,నీరు సరఫరా అయ్యే పైపులు లీకేజీ లేకుండా చూసుకోవాలని,పిల్లలు ఆహారం తీసుకునేముందు చేతులు పరిశుభ్రంగా ఉంచుకొనేట్లు చూడాలని,వంట చేసేవారిని,వడ్డించే వారిని తలకు క్యాప్ ధరించాలని, చేతులకు గ్లౌసులు ధరించాలని, గోర్లు తరచుగా కత్తిరించుకోవాలని సూచించడం జరిగినది.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి వల్లూరు బ్రహ్మయ్య,గ్రామీణ నీటి సరఫరా శాఖాధికారి బి.దివ్యభారతి,మండల పశు వైద్యధికారి ఉమాదేవి, ఆరోగ్య విస్తరణాధికారి డి.రాధాకృష్ణారెడ్డి,సూపర్ వైజర్ భాస్కర్ రెడ్డి,స్త్రీ ఆరోగ్య కార్యకర్త నాగమణి,ఆశా కార్యకర్త వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

# భీమేశ్వర స్వామి ఆలయ కల్యాణ మండలానికి శంకుస్థాపన





**భీమవరం ఆగస్టు 31 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**



చరిత్ర కలిగిన భీమవరం శ్రీభీమేశ్వర స్వామి దేవస్థానంలో కళ్యాణ మండపానికి విశ్రాంత మండప నిర్మాణానికి ఆదివారం రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు), రాజ్యసభ సభ్యులు పాక సత్యనారాయణ, రాజ్యసభ మాజీ సభ్యురాలు తోట సీతారామలక్ష్మి, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు కోటికలపూడి గోవిందరావు శంకుస్థాపన చేశారు. దాతలు భక్తులు దేవదాయ ధర్మాదాయ శాఖ సహకారంతో నిర్మాణ పనులను చేపట్టడం శుభపరిణమని అన్నారు. కార్యక్రమంలో ఆలయ ఈవో, చైర్మన్ పాలకవర్గ సభ్యులు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి:

## రాష్ట్ర టీడీపీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు దారునాయక్





**జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,ఆగస్టు 31**

విజయపురిసౌత్: విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలని రాష్ట్ర టీడీపీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు దారునాయక్ అన్నారు.విజయపురిసౌత్ లోని పిటీజీ పాఠశాలను సోమవారం ఆయన సందర్శించారు.విద్యార్థినులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందించే పథకాలను విద్యార్థినులు సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలన్నారు.కూటమి ప్రభుత్వం లో ప్రభుత్వ పాఠశాలలను అత్యున్నతంగా తీర్చి దిద్ది విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలను కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్యామ్యూల్ జోబ్,విజయపురిసౌత్ టీడీపీ అధ్యక్షుడు బొల్లా వెంకటేశ్వర్లు,హనుమంతరావు, నాగేశ్వరరావు నాయక్ తదితరులు పాల్గొన్నారు

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL / 2021 / 16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb / janasamudram